
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



9-11-84
రు. 2/-


నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి. కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే.


మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది-చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి




కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్ని, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది




క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను


భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి.
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి.



GK&E B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్
రుచి మీకెంతో నచ్చుతుంది!


BRIEFS
VESTS
CASUALS
KIDSWEAR
new YOU PANTIES
అమరిక, సుఖం, ఆకర్షణలలో సాటిలేనిది...
టాన్‌టెక్స్®



కథలు

'గ్రామోద్యోగుల రద్దు' ఆర్డినెన్స్ ఛితిలో ఎందరో గ్రామోద్యోగులు దహించుకు పోతున్నారన్నది పచ్చి నిజం అందులోని ఒకరు మాత్రమే 'విధి ఒక విషవలయం' కథలో కర్ణంగారు తే 28-9-84 సంచికలో ప్రచురింపబడిన ఈ కథ, ఆదూరి సావిత్రి గారి కలం వెళ్ల గ్రక్కిన పచ్చి నిజాలు అనుటలో ఎంత మాత్రం సందేహం లేదు

ఇది చదివిన తరువాతనైనా మన అన్నగారు తన నిర్ణయం మార్చుకొని వారి బ్రతుక్కొక మార్గం కల్పిస్తారని, మండ గాల ఏర్పాటు తల. పెట్టినా గ్రామోద్యోగులను మం విధంగా ఉపయోగించు-కొని రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేయ వచ్చున్న నిజం త్వరలో గుర్తిస్తారని ఆశించాలి

ఎల్ రమణాజీ, విశాఖపట్నం

వ్యక్తిగతం

"వ్యక్తిగతం" శీర్షికలో ప్రసిద్ధ ప్రపంచ రికార్డు నెలకోల్పె కొన్నిన ఆటగాడు సునిల్ గవాస్కర్ గూర్చి తెలిపినందున నా ప్రత్యేక అభినందనలు!

మహమద్ ఎజాస్, ఖమ్మం

◆ ◆ ◆

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో వ్యక్తి గతం అను శీర్షికలో మహా వ్యక్తులకు మాత్రమే స్థానము కలదు అని బావించు చుండే వాడిని కాని ఈ మధ్య కాలంలో ఈ శీర్షికలో డేవినియల్ అను వ్యక్తి వేగముగా తన కారు ప్రజలలో తీసుకొని పోయి ప్రమాదానికి కారకుడైన వ్యక్తికి కూడ ఈ శీర్షికలో స్థానం కలిపించడం ఈ శీర్షికకే నామోషి అని నా అభిప్రాయం

యం డి ఎజాస్ ఖమ్మం

ప్రతినిధి?

12 10 84 సంచికలోని ఉత్తరాల శీర్షికలో గంటి రామలింగం (మద్రాసు) గారు ఎన్ టి ఆర్ 90 లక్షల ప్రతినిధి అని, మరి 6 కోట్ల ఆంధ్ర ప్రజల ప్రతినిధి ఎవరు? అని వ్రాసారు

అటువంటి ప్రశ్నే నాకును కల్గింది 1980 ఎన్నికలలో ఇందిరా గాంధికి భారత దేశంలో 30 శాతం ప్రజలు మాత్రమే ఓట్లు వేసారు అనగా ఎక్కువ శాతం ప్రజలు ఆమెను తిరస్కరించారు అటువంటి సమయంలో ఆమెకు అధికారం ఎక్కడిది?

మరి అయితే 68 కోట్ల భారత ప్రజల ప్రతినిధి ఎవరు?

ఎమ్ మోహనరావు, శ్రీకాకుళం

దొంగలు

దుబాషీ గారు స్మగ్లర్ల రాజ్యమా?' అనే ప్రశ్నలో గుండె జల్ మనే నిజాన్ని చెప్పారు సంఘ సేవ, రాజకీయ సేవ ముసుగుల్లో దేశాన్ని పీల్చి పిప్పి చేస్తున్నది ఒక్క స్మగ్లర్లు మాత్రమే కాదు ఘరానా దొంగలు చాల మంది వున్నారు విషాదకరమైన విడ్డూరం ఏమిటంటే ఈ ఘరానా దొంగలు దొంగల్లా కనబడరు సరికదా, వారు చాల గౌరవనీయులుగా చలామణీ అవుతున్నారు ఎక్కువగా యిల్లాంటి వారే మన నాయకులుగా ఎన్నుకోబడుతున్నారు స్మగ్లర్లు సాలుకి 7000 కోట్ల రూపాయలు స్వాహా చేస్తుంటే, ఈ మిగతా ఘరానా దొంగలు – లక్షల్లో టాక్సు ఎగనామం పెట్టే తళ తళల సినీ నటులు, నల్ల బజారు వ్యాపారస్తులు, వారితో కమ్మక్కు అవుతున్న లంచగొండి ఉద్యోగులు – యింకా ఎన్నో కోట్ల రూపాయలు దేశ ఆర్థిక వ్యవస్థకు దక్కకుండా చేస్తున్నారు కార్మిక హక్కు అనే ముసుగులో సోమరి తనాన్ని రెచ్చగొట్టి దేశ సంపద పెరగకుండా చేస్తున్న స్వార్థ కార్మిక నాయకులు మరో తరహా ఘరానా దొంగలు వీరివల్ల లెఖ్ఖ లేనంత పారి-శ్రామిక సంపద నాశనం అవుతోంది ఇక, దుబాషీ-గారు అన్నట్లు రాజకీయవాదుల పిండుడు, పీల్చుడు సరే సరి, వీరి దోపిడిని వర్ణించాలంటే 'కోట్లు చాలవేమో! ఎందరో ఘరానా దొంగలు! వక్రించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ ఈ దోపిడి వర్గాలకి చాల అనువుగా వుంది కాబోలు, మొన్నీ మధ్య ఆంధ్రాలో జరిగిన రాజకీయ గొడవల్లో 'ప్రజా-స్వామ్యం 'ప్రజాస్వామ్యం' అని గుండెలు బాదు-కొని అరిచిన వారిలో ఈ దోపిడి వర్గాలకి చెందినవారే ఎక్కువ! దుబాషీగారు ఈ విషయాన్ని కూడ చర్చించి వుంటే బాగుండేది

టి యస్ రావు, విశాఖపట్నం

పాలించే హక్కు!

ఎక్కడ? ఎవరు? అంటూ రామలింగం గారు రాసిన ఉత్తరం చదివాను ఎన్నికైన ప్రతినిధులు ఓట్లు వేసిన వారికే ప్రతినిధులు గాని మిగతా వారికి కాదు–అన్నట్లుంది ఆయన భావం రాజ్యాంగ రచయితలకు పాపం! ఆపాటి తెలివి తేటలు లేకపోవడం వల్ల–ఎన్నికైన ప్రతినిధులు ఓట్లు వేసిన వాళ్ళకే కాక వేయని వారి క్కూడా ప్రాతినిధ్యం వహించాలని భావించారు ఏం చేస్తాం మరి!


రామలింగంగారు కింది ప్రశ్నల క్కూడా సమా-ధానం చెబితే బాగుంటుంది ఒక ప్రాంతంలో ఓడిపోయిన వ్యక్తి మరో ప్రాంతంలో గెలిస్తే ఆ వ్యక్తి ఎవరికి ప్రాతినిధ్యం వహించాలి? భారత దేశంలో మెదక్ ఎన్నో భాగం? అక్కడి ఓటర్లు ఎందరు? వారిలో ఎంతమంది శ్రీమతి గాంధీకి ఓటు చేశారు?ఆమె తనకు ఓట్లు వేసిన వారికే సేవ చేయాలి గాని 60 కోట్ల భారతీయులకు ఆమె ఎందుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు? దేశం మొత్తంమీద పోలైన ఓట్లలో సగం కూడా రాని కాంగ్రెస్ పార్టీకి దేశాన్ని పాలించే హక్కు ఉందా?

ఉదయ, కాకినాడ

కవిత

14-9-84 సంచిక ముఖ చిత్రం చాలా బావుంది అదే సంచికలో శ్రీ. కోలపల్లి ఈశ్వరరావుగారు 'ఐకమత్యం' కవిత నాకు చాలా బాగా నచ్చింది చిన్న వాక్యాలతో ఎంతో చక్కగా చెప్పారు

పాలకూర దుర్గావళి, హైదరాబాదు □



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు

(1938-1972)

శుక్రవారం 9-11-'84

శ్రీరక్తాక్షినామ సం కార్తీక బ పాడ్యమి

సంపుటము 77 : సంచిక 10

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు 2-00
ఆరు మాసాల చందా	రు. 55-90
పోస్టులో ఏడాది చందా	రు 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

మనలో మాట

గతవారం దీపావళి సంచికలో ప్రచురించిన ★ ఒంటిద్దు ★ గురుస్సాక్షాత్... ★ తెల్లకాకి; ఈ వారం వేసిన ★'నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా?' ★ నేనేం చెయ్యనే చెప్పవే అమ్మా!' ★ మ్రోగని మువ్వ కథలతో దీపావళి కథల పోటీలో రు. 650/- బహుమతి పొందిన ఆరు కథల ప్రచురణ పూర్తయింది.

ఎప్పటి వలెనే ఈ ఏడాది కూడా పాఠకుల కోసం దీపావళి కథలపై బాలట్, వ్యాస రచనపోటీలని నిర్వహిస్తున్నాము

సంపాదకుని ఎన్నికలో రు 650/- బహుమతి పొందిన ఈ ఆరు కథలలో అత్యుత్తమమైన కథ పేరుని పాఠకులు ఈ కింద ఇచ్చిన బాలట్ పత్రంలో పేర్కొనవలసిందిగా కోరుతున్నాము వ్యాస రచన పోటీకి, బహుమతి పొందిన ఈ ఆరు కథలనీ సమీక్షిస్తూ, ఒక సమీక్షా వ్యాసాన్ని వెయ్యి అక్షరాలకి మించకుండా రాసి, దానితోపాటు పూర్తి చేసిన బాలట్ పత్రాన్ని జత పరచి పంపగోరుతున్నాము వ్యాసం రాసినా, రాయకపోయినా పాఠకులందరూ బాలట్ పత్రాన్ని పూర్తి చేసి పంపవచ్చు ముగింపు తేదీ 24-11-84
పోటీకి పంపిన వ్యాసాలని ఎట్టి పరిస్థితులలోనూ తిప్పి పంపడం సాధ్యం కాదు
వ్యాసం వ్రాత ప్రతిపైనా, బాలట్ పత్రంలో రాసిన వారి పూర్తి పేరు, చిరునామా స్పష్టంగా ఉండాలి
వ్యాసాలు కాగితానికి ఒక వైపే సిరాతో రాసి పంపాలి కవరు మీద పై భాగంలో 'దీపావళి కథలపై వ్యాస రచన పోటీకి' అని రాసి దానిని సంపాదకుడు, ఆంధ్రసచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి బాలట్ పత్రాన్ని మాత్రమే పంపే వారు కవరు మీద 'దీపావళి కథలపై బాలట్‌కి' అని రాసి పై చిరునామాకి పంపాలి

వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాసానికి రు. 250/-, రెండవ బహుమతి పొందిన వ్యాసానికి రు. 150/-, మూడవ బహుమతి పొందిన వ్యాసానికి రు. 100/-లు లభిస్తాయి.

పాఠకుల తీర్పుని అనుసరించి బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో ఎన్నికైన కథలకి వరుసగా రు 700/-, రు 600/-, రు 500/- అదనపు బహుమతులుగా లభిస్తాయి
మిగతా మూడు కథలకి కన్సొలేషన్ బహుమతిగా ఒక్కొక్కదానికి రు 300/-లు లభిస్తుంది
బాలట్, వ్యాస రచన పోటీ ఫలితాలని, బహుమతులు పొందిన వ్యాసాలని, దీపావళి కథల పోటీలో బహుమతులందుకున్న ఆరుగురు కథా రచయిత(త్రు)ల పరిచయాలని సంక్రాంతి సంచికలో ప్రచురిస్తాము
పాఠకులందరూ ఈ బాలట్, వ్యాస రచన పోటీలలో ఉత్సాహంగా పాల్గొని వాటిని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము

ఆంధ్రసచిత్రవారపత్రిక

బాలట్ పత్రం

ముగింపు తేదీ : 24-11-84

కథ పేరు : ....

పంపిన వారి పేరు : ....

చిరునామా : ....

....

....



వీర వనిత ఇందిరా ప్రియదర్శిని గాంధీ

శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గాంధీని సిక్కు దౌర్జన్యవాదులు తుపాకులతో కాల్చి చంపివేశారు. పంజాబులో అత్యాచారాలు జరిపిన వాళ్ళు అకాలీ తీవ్రవాదులే వాళ్ళు అన్ని దారుణాలు చేస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం ఊరికే ఉందని బాధపడిన వారు ఎందరో ఉండే వాళ్ళు సిక్కు దౌర్జన్యవాదులు అమాయకులయిన చిన్నపిల్లలనీ, ఆడవారినీ, వయసు మళ్ళినవాళ్ళనీ హత్య చేస్తూ ఉంటే, అమృత్‌సర్ బంగారు గుడి ఆవరణలో దౌర్జన్యవాదులు దాక్కుని అక్కడ ఆయుధాలని పేరుస్తూ ఉంటే ఖండించికపోగా సిక్కులకి అన్యాయం జరుగుతోందని వాపోయే వాళ్ళు కొందరూ, కీ శే భింద్రన్‌వాలేని రాజకీయ రంగంలోకి దింపింది శ్రీమతి గాంధీయేనని ఆరోపించే వాళ్ళు కొందరూ, అమృత్‌సర్ హరిమందిర్‌లో తమకి ఆయుధాలు ఎక్కువగా కనపడలేదని కొందరూ అనేవాళ్ళు చివరికి కేంద్ర ప్రభుత్వం వారు ఒక సిక్కు సేనాధిపతినే పంపి అమృత్‌సర్ స్వర్ణాలయాన్ని దౌర్జన్యవాదుల బారి నుంచి విడిపించారు దేనినయినా సమర్థించవచ్చు దేనినయినా ఖండించవచ్చు- కాని పంజాబుకి సంబంధించినంత వరకూ శ్రీమతి గాంధీ చేసిన పొరపాట్లు క్షమించరానివిగా తోచవు ఆమె ధైర్యం చేసి తీసుకున్న చర్యని తప్పు పట్టలేని వాళ్ళు సిక్కుల మనస్సులకి తగిలిన గాయాలని గురించీ, భింద్రన్‌వాలేని గురించీ నసిగే వాళ్ళు చివరికి ఎవరూ ఊహించని ఘోరం జరిగిపోయింది ప్రధానమంత్రి అంగ రక్షకులుగా ఉంటున్న ముగ్గురు సిక్కులు అరవయి ఏడు ఏళ్ళు నిండబోతున్న శ్రీమతి ఇందిరా గాంధీని స్టెన్ గన్‌తో, రివాల్వర్‌తో కాల్చి చంపారు ఒక వృద్ధ వనితని హత్య చెయ్యటానికి ఇంత ఆయుధ బలం కావలసి వచ్చింది ఈ సిక్కు వీరులకి

శ్రీమతి గాంధీ రాజకీయ జీవితం ఎప్పుడూ వివాదాస్పదంగానే ఉండేది .పండిత జవహర్‌లాల్ నెహ్రూ బతికి ఉన్నప్పుడు ఆమె కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని పడగొట్టించారు తండ్రి మరణం అనంతరం రాజకీయాలలో అంత ప్రముఖంగా లేకుండా ఉన్నప్పటికీ కామరాజ్ నాడార్, ద్వారకా ప్రసాద్ మిశ్రా వంటి వాళ్ళు ఆమెని ప్రధానమంత్రి పదవిలోకి రావటానికి తోడ్పడ్డారు వీరి తోడ్పాటుతో భారత దేశం ప్రధాని అయిన శ్రీమతి గాంధీ అచిర కాలంలోనే రాజకీయాలలో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకున్నారు ఇటు ప్రచారంలోనూ, అటు రాజకీయపుటెత్తులలోనూ కూడా ఈ దేశంలో అద్వితీయులమనిపించుకోగలిగారు ఆమె పండిత నెహ్రూ మీద బ్రిటిష (ఫేబియన్) సోషలిస్టుల ప్రభావం ఎక్కువగానే ఉండేది ఆయన తమ పలుకుబడిని పెంచుకోవటానికి వామ పక్షవాదులుగా చెలామణీ అయే కొందరిని చేరదీసి కాంగ్రెసు పార్టీలో కొన్ని స్పర్ధలనతగినవి ఏర్పడటానికి కారకులయ్యారు అంతే కాదు, ఆయన అభివృద్ధి పేర ప్రభుత్వం పాత్రని బాగా పెంచారు శ్రీమతి గాంధీ కూడా ఇవే విధానాలని అనుసరించారు తమ తోటి కాంగ్రెసు వారికి వ్యతిరేకంగా ప్రచారం చెయ్యటానికి వామపక్షవాదులుగా పిలువబడే వాళ్ళని వాడుకున్నారు, బాంకులని జాతీయం చేశారు, చివరికి తమ ఎన్నికల కేసు పోగానే దేశంలో అత్యవసర పరిస్థితినే విధించారు ఆశ్చర్యం ఏమిటంటే, ఈ అత్యవసర పరిస్థితిని ఆవిడే స్వయంగా తొలగించారు (ఇటీవల శ్రీ రామారావుని ముఖ్యమంత్రి పదవి నుంచి తీసి వేసిన తరువాత ఎవరూ ఎదురు చూడని విధంగా శ్రీమతి గాంధీయే ఆయనని మళ్ళీ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారు) ఇదంతా జరిగినప్పుడు వచ్చిన సంచలనం ఇంతా అంతా కాదు శ్రీమతి గాంధీ వివాదానికి దూరంగా ఉండే మనిషి కాదని ఎప్పటి కప్పుడు తెలిసిపోతూనే ఉండేది

భారత జాతీయోద్యమానికి జీవం పోసినవి అనతగిన అభిమానాలు కొన్ని ఉంటాయి ఈ రకం అభిమానాలకి దూరంగా ఉన్న రాజకీయ పక్షాలు కొన్ని ఈ దేశంలో లేకపోలేదు అటువంటి వాటితో సయితం పొత్తు కుదుర్చుకుని తమ స్వంత పార్టీ అయిన కాంగ్రెసుని చీల్చటానికి శ్రీమతి గాంధీ వెనుకాడలేదు ఆమె ప్రవర్తన జాతీయోద్యమం మీద అభిమానం కల కొందరికి బాధ కలిగించేది ఇటువంటి వాళ్ళకి క్రమంగా ఆమె మీద అభిమానం సన్నగిల్లటం మొదలు పెట్టింది వీళ్ళ వంటి వాళ్ళ అభిమానాలు తగ్గి ఉండవచ్చుగాని ఆమె విజయాలు మాత్రం పెరుగుతూ వచ్చాయి

★ 1980లో పంజాబులో అకాలీలు కాదు గెలిచింది కాంగ్రెసు (ఇందిర) పార్టీయే

★ తమిళనాడు 1967లోనే కాంగ్రెసు పాలనని వదిలించుకుంది- దీనికి ముందు దోహదం కల్పించిన ఆయన చక్రవర్తి రాజగోపాలాచారి, ఆ తరువాత శ్రీమతి గాంధీ చలన చిత్ర నటుడు శ్రీ రామచంద్రన్ రంగ ప్రవేశం చేసిన తరువాత ఇంకెవరికీ అవకాశం లేకుండా పోయింది రాజకీయవాదులు సినిమా హీరోలతో పోటీ పడలేకపోతున్నారు- తెలుగు, తమిళ రాష్ట్రాలలో

★ తమిళనాడులోలాగే ఆంధ్రప్రదేశ్‌లోనూ (1983లో) సినిమా మీద వ్యామోహం రాజకీయాభిమానాలని ఓడించింది ఇది ఇక్కడి యదార్థాలలో ఒకటి

★ కర్ణాటకలో విచిత్రంగా జనతా ముఖ్యమంత్రి ఒకరు పరిపాలిస్తున్నారు ఇక్కడ కాంగ్రెసు (ఇందిర) పార్టీ బాగానే శాసన సభ స్థానాలు గెలుచుకుంది కాని శ్రీ హెగ్డే అక్కడ భా జ పా సహాయంతో పదవిలో ఉండగలుగుతున్నారు అసలు జనతా పార్టీ కూడా ఒక చీలిక కాంగ్రెసు పార్టీయే

శ్రీమతి ఇందిరా గాంధీ తమని గురించి చెప్పుకుంటూ తమ తండ్రి రాజకీయాలలో పెద్ద మనిషి కొని తాము అంత మెతక కామనే వారు ఇంత విషాదకరంగా ప్రాణాలు పోగొట్టుకున్న ఆమెని గురించి ఈ తరుణంలో ఆలోచిస్తూ ఉంటే ఆమె ఎన్నో విధాలుగా భారతీయులకి తగిన రాజకీయ నాయకురాలే అనిపిస్తుంది ఆమెలో లోపాలతో-బాటు గొప్ప గుణాలు కూడా ఉండేవి శ్రీమతి ఇందిరా గాంధీ జీవించి ఉన్నంత కాలం ఆమె రాజకీయాల నుంచి తొలగిపోవాలన్న వివాదం తరచు వినపడుతూ ఉండేది భారత రాజకీయ వాస్తవాలు ఆమె అసలే లేని లోటు ఎటువంటిదో త్వరలో తెలియ చెయ్యగలవని అనుకునే వాళ్ళకి కొదువ ఉండదు, శ్రీమతి గాంధీ కాంగ్రెసులో తమకి ఏ మాత్రం వ్యతిరేకంగా ఉన్నవాళ్ళనీ లేకుండా చేసి వేశారు ఇలాగ చెయ్యటం చేత 'నాయకత్వపు శూన్యం గా పిలువబడేది ఏర్పడింది కురు వృద్ధుల వంటి కొందరు రాజకీయ నాయకులు ఇప్పుడు రంగంలోకి దిగి చెయ్యగలిగింది అంతగా ఏమీ ఉండదు

భారత దేశం ఎంతో వైవిధ్యం గల దేశం అన్ని భాషలవారికీ, అన్ని మతాల వారికీ, అన్ని వర్గాల వారికీ, అన్ని ప్రాంతాల వారికీ నచ్చిన వ్యక్తి ప్రధాన మంత్రి కావాలి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గాంధీ మొత్తంమీద అటువంటి వారు, అనే పేరు తెచ్చుకోగలిగారు

శ్రీమతి గాంధీ ఒక కాశ్మీర్ పండిత వంశంలో పుట్టిన వారు ఆమె భర్త హైందవుడు కూడా కాదు ఆమె మేనత్తలలో ఒకామె బ్రాహ్మణ కులానికి చెందని వారిని వివాహం చేసుకున్నారు ఆమె కొడుకులలో ఒకరు ఇటలీ దేశపు అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే, మరొక కొడుకు ఒక పంజాబీ సిక్కు యువతిని వివాహం చేసుకున్నారు పండిత జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తెకి ఎప్పుడూ వ్యక్తిగత జీవితం అంటూ లేదు ఆమె శైశవం నుంచి రాజకీయాలలో మునిగి ఉన్నవారే చివరికి ఆమెని భారత దేశం సమగ్రతని వ్యతిరేకించే దౌర్జన్యవాదులు హత్య చేశారు శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గాంధీ ఒక వీరవనిత ఆమెది వీర మరణం □

1984 దీపావళి కథలపోటీలో రు.650/- బహుమతిపొందిన కథ

నాకూ ఓ ముహూర్తం పెట్టవే నాన్నా?

"రేపు ఆదివారం ఉదయం తొమ్మిదీ పది నిముషాలకు చాలా దివ్యంగా వుంది ముహూర్తం. సంబంధం ఖచ్చితంగా నిశ్చయ మౌతుంది. గ్యారంటీగా చెబుతున్నాను!" అర గంట సేపు పంచాంగం గుణించాక అన్నారు రామశాస్త్రి గారు.

ఆ మాటలు వింటూ ఆయన కెదురుగా కూర్చున్న పొరుగూరి మనిషి మొహం ఆనందంతో వికసించింది.

తప్పకుండా సంబంధం రైటవుతుందంటారా?" ఆ వ్యక్తి ఆత్రంగా అడిగాడు

"భలే వాడివేనయ్యా రాములూ శాస్త్రి గారు ముహూర్తం పెట్టడం ఏమిటీ పని కాక పోవటం ఏమిటీ? ఆయన తథాస్తు అంటే సాక్షాత్తు ఆ బ్రహ్మదేవుడు తలూపేసినట్లే" అన్నాడు ప్రక్కనే కూర్చున్న వూరి పెద్ద నాయుడు

ఆ మాటలకు చిన్నగా నవ్వి "అదంతా మీకున్న గురి!" అన్నారు శాస్త్రిగారు

"సంబంధం రైటయితే మీకు పంచె చాపు నూట పదహార్లూ ఇచ్చుకుంటాను " అంటూ ఓ అయిదు రూపాయలు తీసి శాస్త్రిగారి ముందు పెడ్తూ - "ప్రస్తుతానికి ఇది ఉంచండి శాస్త్రిగారూ!" అని లేచి సెలవు తీసుకున్నాడా మనిషి

ఆ తర్వాత నాయుడు కూడా కాసేపు కూర్చుని నిష్క్రమించాడు శాస్త్రిగారు మరి కాసేపు ఎవరైనా వస్తారేమోనని ఎదురు చూసి ఇంక ఎవరు రారని నిర్ధారించుకున్నాక లోనికి నడిచారు లోనికి అడుగు పెడుతూండగానే లోపలి గుమ్మంలో నిలబడిన భార్య కనపడిం దాయనకు

"సంబంధం ఖాయమైతే కొత్త బట్ట పెట్టి నూట పదహార్లు ఇస్తామన్నారు!" - పైనున్న ఉత్తరీయం తీసి దండెంమీద వేస్తూ అన్నా రాయన

ఆవిడ బదులు పలకలేదు

వీర్నాయుడు తాలుకు వాళ్ళే నమ్మచ్చు! అన్నా రాయన మళ్ళీ.

పాతికేళ్ళుగా ఆ చుట్టు ప్రక్కల అయిదారు గ్రామాల ప్రజలకు ముహూర్తాలు పెట్టడం మంచీ - చెడూ చెప్పటం చేస్తూ వుంటారు శాస్త్రిగారు

వచ్చిన ప్రతీ వాళ్ళూ పనయితే అంత చేస్తాం ఇంత చేస్తాం అంటూ ఆ బీద బ్రాహ్మడికి ఇంతకంటే ఎక్కువ ఇవ్వటం దేనికి అన్నట్లు అయిదు - పదీ చేతులో పెట్టి వెళ్తూండటం మామూలే

అయితే అలా అని వెళ్ళిన వాళ్ళెవరూ మళ్ళీ వచ్చి ఏమీ విదల్చటం అంటూ జరగలేదు

శాస్త్రిగారు ముహూర్తం పెడితే ఆ ఇంట పంది రేసినట్లే అన్న ప్రతీతి మాత్రం బాగా ఏర్పడి పోయిందా చుట్టు ప్రక్కల

పూర్వీకుల నాటి చిన్న పెంకుటిల్లూ - ముహూర్తాలు పెట్టి సంపాదించే కొద్దిపాటి సంపాదనతో ఆయన సంసారాన్ని ఈదుకొస్తున్నారు

ఇద్దరు కూతుళ్ళూ - ఒక కొడుకూ ఆయన కున్న సంతానం

ఇంతవరకూ జీవితం గుట్టుగానే సాగిపోతోంది పెద్ద కూతురు కామాక్షి పెళ్ళి కెదిగి రావటంతో ఆయనకు సమస్య మొదలైంది

కూతురి పెళ్ళి గురించి అనుక్షణం పోరు పెడుతూనే ఉంటుంది ఆయన భార్య అయితే బాధ్యతలు నెరవేర్చాలని ఎవరికుండదూ? అక్కడకి శాస్త్రిగారు సంబంధాల గురించి వాకబు చేయటమే కాదు ఎక్కడ పెళ్ళి కొడుకులు ఉన్నారన్నా తీసుకొచ్చి కూతురుకి చూపిస్తూనే ఉన్నారు

అయితే అన్నింటితో బాటే వరుల ధరలు కూడా ఆకాశాన్ని అంటుతూండటంతో కూతురికి పెళ్ళి చేయటానికి ఆయనకున్న తాహతు చాలటం లేదు

దాంతో ఆయనకు భార్య ముందు నిలబడటం అంటేనే భయంగా ఉంటొంచి మష్య

కామాక్షికి మొదట్లో తల్లి తండ్రులు తన పెళ్ళి ప్రస్తావన తెచ్చి మాట్లాడుకుంటున్నప్పుడు సహజంగానే

బోలెడు సిగ్గు ముంచుకొచ్చేది బుగ్గలు ఎర్రగా కందిపోయేవి

మధురమైన ఊహలు మనసుని ముంచేత్తు-తూంటే ఆమె అందమైన కలల ప్రపంచంలో కలసిపోయేది పెళ్ళి వారు వచ్చి వెళ్ళేటంత వరకు తమ్ముడూ, చెల్లెలూ – మా అక్కయ్య పెళ్ళి కూతు రాయెనే అంటూ పాడుతూ ఆట పట్టిస్తూంటే చిరుకోపాన్ని అభినయిస్తూ వాళ్ళని తరిమి కొట్టేది

పెళ్ళి చూపులు ఏర్పాటు చేసిన ప్రతీ మాటు ఓర కంట పెళ్ళి కొడుకుని చూస్తూ ఇతడేనేమో తనకి కాబోయే వాడు అనుకునేది

తీరా ఆ సంబంధం తప్పిపోతే 'ఆ స్కూలు మేష్టరు సంబంధం కంటే ఇంకా మంచి సంబంధం వస్తుందేమో' అని సరిపెట్టుకునేది మొదట్లో

మరోసారి మరో పెళ్ళివారు కాదంటే – 'పోన్లెద్దు గవర్నమెంటు హాస్పిటల్లో కాంపౌండ-రట అతగోడు మందులు దొంగతనంగా అమ్ము-కోవటం పేషెంట్ల దగ్గర పీడించి డబ్బులు వసూలు చేయటం బాబోయ్ ఆ పాపాన్ని తనూ భరించాలి అతన్ని చేసుకుంటే!' అనుకునేది లోపల మాత్రం వచ్చిన సంబందం అల్లా తప్పి పోతూండటం వలన బాదపడుతూ

కామాక్షికి రాను రాను పెళ్ళి కూతురి ముస్తాబు యాంత్రికమైపోయింది

కామాక్షి తమ్ముడూ – చెల్లెలూ 'అక్కయ్య పెళ్ళి కూతు రాయెనే అని ఆట పట్టించటం మానేశారు

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్లు ఉంటుంది కామాక్షి ఆమెకి తన పెళ్ళి తాలుకు కలలు రావటం మానేశాయి

స్కూలు మాష్టారయినా – లంచాలు తీసుకునే గవర్నమెంటు హాస్పిటలు కాంపౌండరూ మరెవరయినా తన మెడలో పసుపు తాడు కట్టే దయామయుడు వస్తే బాగుండననుకుంటోందామె ఇప్పుడు

శాస్త్రిగారు సావిట్లో స్థంబానికి ఆనుకుని కూర్చు-న్నారు

'పెద్దపూడి వెళ్తా నన్నారు' – భార్య అంది మెల్లగా

భోజనం చేసి బయలు దేరుతా' – చెప్పా రాయన భార్య వైపు చూడకుండానే

ఆదివారం నాడు రమ్మన మనండి ఆలస్యం మంచిది కాదు' అలాగే పుల్లేరుకుర్రు కూడా వెళ్ళి రండి అందావిడ మళ్ళా

అలాగే నన్నట్లు తలూపా రాయన



రెండ్రోజులంకితం ఎవరో చెప్పారు పెద్దపూడిలో సంబంధం ఉన్నట్లు అంతే ఆక్షణం నుంచి ఆవిడ శాస్త్రిగారికి ఊపిరి సలుపనీయటంలేదు

ఆ అబ్బాయికి చిన్నప్పుడు పోలియో వచ్చి అవిటితనం వచ్చిందట సరిగ్గా నడవ లేడని చెప్పారు అయితే తల్లి – తండ్రులకు ఒకడే సంతానం అవ్వటం వలన ఉన్న ఇల్లు – రెండెకరాల పొలం అతనికే చెందుతాయని దానివలన పిల్లకి తిండికి బట్టకూ లోటుండదని సంబంధం తెచ్చిన వాళ్ళు చెప్పారు

ఆరోజు కామాక్షి తన దురదృష్టానికి భోరుమని ఏడ్చింది వంటరిగా కూర్చుని

తనే జన్మలో ఎవరికి ఏం అపకారం చేసిందని తన తలవ్రాత ఇంత వక్రంగా వ్రాయబడింది?

చివరికి ఒక అవిటి మనిషి ద్వారా తన కన్నె చెర తొలిగేలా నిర్ణయించాడా దేవుడు?

ఆమె హృదయం మౌనంగా రోదించింది

పెద్దపూడి వెళ్ళి సాయంకాలానికి తిరిగొచ్చారు శాస్త్రిగారు మొదట కాళ్ళు కడుక్కునేటందుకు నీళ్ళిచ్చి త్రాగటానికి గ్లాసుతో నీళ్ళు అందించిందాయన భార్య

పదిమైళ్ళు నడిచి వచ్చిన అలుపుతో కాసేపు మాట్లాడకుండా కూర్చున్నారు శాస్త్రిగారు

ఆ మౌనాన్ని కాసేపు భరించి – 'ఏమైందీ?" – అందాయన భార్య

కామాక్షి ప్రక్కగదిలోంచి చెవులప్పగించింది తండ్రి మాటలు వినటానికి

"ఆదివారంనాడు చూస్కోటానికి వస్తానన్నారు! – చెప్పారాయన

కామాక్షి నెమ్మదిగా ఊపిరి పీల్చుకుంది

"పుల్లేటికుర్రు వెళ్ళలేదా? – అడిగిందావిడ 'ఆఁ, వాళ్ళు వూళ్ళో లేరు మళ్ళీ వెళ్ళాలి' చెప్పారు ఆ రాత్రి భోజనాల దగ్గర కూర్చుండగా శాస్త్రిగారు – "వాళ్ళు పెద్ద ఆశలోనే ఉన్నారు పదివేలు కావలట!" అన్నారు ఆ మాట వింటూ "పది వేలే!" అందాయన భార్య గుండెలమీద చేయి వేసుకుని

ప్రేమించు!

పడమటి గాలులు నిన్నెప్పుడూ
ప్రమత్తుణ్ణి చేస్తుంటాయి
తూర్పును ప్రేమించు!
అది నీకు వివేకాన్ని ప్రసాదిస్తుంది
శీత కాలం నీ యెదలో
కోరికను రగిలిస్తుంది
అగ్నిహోత్రాన్ని ప్రేమించు!
అది నీ అజ్ఞానాన్ని దహిస్తుంది.
వేసవి మండు టెండలు
నీ జ్ఞాన భూమిని శుష్కింపచేస్తాయి
వర్షపు జల్లును ప్రేమించు!
అది నీ హృదయాన్ని క్షాళనం
చేస్తుంది.

చుట్టూ చిమ్మే చీకటి
పాపాన్ని పురిగొల్పుతుంది
వెలుగును ప్రేమించు!
అది నీ అంధత్వాన్ని పారద్రోలుతుంది.

— దొడ్డంకి వెంకట్రావ్

నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా

కామాక్షి మనసు నీరు కారిపోయింది అది వింటూ

అస్థి ఉంది కదా అందుకనీ " శాస్త్రిగారు అన్నారు

కామాక్షి తల్లి మాట్లాడలేదు

పది వేల కట్నం అంటే తమ తాహతుకి అందనిదని ఆవిడకు తెలుసు ఇంక ఎలా ఆ సంబంధం గురించి ఆశ పడటం? చివరకు అవిటి వ్యక్తిని భర్తగా పొందలేని దౌర్భాగ్యమా తనది?

కామాక్షి మనసు బాధ పడింది

'నన్నెందుకు ఆడదానిగా పుట్టించావ్ భగవంతుడా? ఇలా అడవిలో పువ్వులా రాలి పోవటానికేనా? అనుకుంది కళ్లల్లో నీళ్ళు నిండుతూంటే

కాసేపు నిశ్శబ్దం తరువాత – ఇల్లు అమ్మేస్తే? అన్నారు శాస్త్రిగారు

నడి నెత్తిన పిడుగు పడినట్లు ఉలిక్కి పడింది కామాక్షి

ఇల్లు అమ్మేస్తారా? . తనకోసం ఉన్న నీడ పోగొట్టుకుంటారా? ఛీ ఛీ నుదురు కొట్టుకుంది కామాక్షి

అధైనా జీవితంలో సుఖపడాలి అనుకుంటే అమ్మక తప్పదు ఇంక ఏమైనా మిగిలితే చిన్నదాని పేరున బ్యాంకులో వేసి ఉంచటం కాస్త వయసు వచ్చాక ఏదో ఒకటి చూసి చేసెయ్యటం శాస్త్రిగారు అన్నారు

"ఇల్లు అమ్మక తప్పదా?" అడిగిం దావిడ

దానికి సమాధానం చెప్పలేదు ఆయన

'నాన్నా ఇల్లు అమ్మేస్తే జామచెట్టు కూడా వాళ్ళకే ఇచ్చేయ్యాలా" కామాక్షి తమ్ముడు తండ్రిని అమాయకంగా అడిగాడు

వెర్రి వెదవ జామచెట్టు మాత్రం ఏమిటీ 'అందులో ప్రతీ అణువూ తమకి దూరం అయి పోతుందని తెలియదు ఈ అక్కయ్య కారణంగా!" అనుకుంది చెంపల మీదుగా కనీళ్ళు జారుతూంటే కామాక్షి


ఆదివారం వచ్చింది

కామాక్షి తల్లి నానా హడావిడీ చేయసాగింది కూతుర్ని తయారవ్వమంటూ అవిటివాడి ముందు కూర్చునేటందుకు కూడా అలంకరణ తప్పదా?



రావణునికి పది తలలూ, ఇరవై చేతులూ ఉన్నట్లు మన పురాణాది వాఙ్మయంలో కానవస్తున్నది సీతాదేవిని అపహరించుటకు వచ్చినప్పుడు, మరి కొన్ని చోట్ల ఒక్క తల, రెండు చేతులు మాత్రమే ఉన్నట్లు తెలుస్తున్నది పుట్టి-నప్పుడు అతనికి పది తలలు, ఇరవై చేతులు లేనట్లు తెలుస్తున్నది జనన సమయంలో అతడు, పదిమంది అరచి-నట్లు గట్టిగా ఏడ్చాడనీ, అందు వల్లనే రావణుడని పేరు వచ్చిందనీ గాథ పది మంది కంఠ ధ్వనులు కలిగినందున దశ కంఠుడు అనే పేరు వచ్చిందనీ, కంఠాలను బట్టి, పది తలలూ, వానికి తగినట్లు ఇరవై చేతలూ కల్పించబడినవనీ ఆధు-నికులలో చాలమంది అభిప్రాయం, అయితే రావణునికి పది తలలు ఉండ-డానికీ, ఒక్క తల మాత్రం ఉండడానికీ ఆధారంగా ఒక గాథ ఉన్నది

అందరికంటె తాను అన్ని విధాలా అధికుడుగా ఉండగోరి, తన సంకల్ప సిద్ధికై రావణుడు బ్రహ్మను గురించి ఘోరమైన తపస్సు చేశాడు అప్పుడితనికి అందరి వలెనే ఒక తల, రెండు చేతులు మాత్రమే ఉండినవి రావణుని తపస్సు-



నకు మెచ్చి బ్రహ్మ వరమడుగవలెనని కోరి-నప్పుడు, ఇతడు "దేవా! నీకు నాలుగు ముఖాలు ఉన్నవి ఆ నాలుగు ముఖముల మూలంగా నీవు నాలుగు వేదాలను, అనేక విషయాలను బోధిస్తూ ఉన్నావు వానిని వినుటకు నాకును నాలుగు ముఖములను ఇమ్ము" అనెను బ్రహ్మ "అట్లే యిచ్చితి"-

ననెను. రావణుడు "అంతే కాదు నేను నాలుగు దిక్కులందును ప్రచారము చెయ్యడానికి మరి నాలుగు ముఖాలూ, ఊర్ధ్వ లోకానికీ అధోలోకానికీ తెలియ జేయడానికి రెండు ముఖాలు, అన్నీ చేరి పది ముఖాలు ఉండేటట్లు అను-గ్రహించు. ఆ ముఖాలకు తగినట్లుగా ఇరవై చేతులు ఉండేటట్లు చేయి ఈ ముఖాలూ, కరములూ నేను కోరేటప్పుడు ఉండేటట్లు, ఇతర సమయాలలో నేను మామూలుగా ఒక శిరస్సూ, రెండు-చేతులు కలిగి ఉండేటట్లు చెయ్యి" అన్నాడు బ్రహ్మ దానికిన్నీ అంగీకరించి, అతడు కోరినట్లు నరవానరుల చేత కాకుండా, యితరులైన దేవదానవాదుల వల్ల మృత్యువు లేకుండా ఉండేటట్లు రావణునికి వరం ఇచ్చాడు అందువల్ల రావణుడు ఇచ్ఛవచ్చినపుడు మాత్రం పది శిరస్సులూ, ఇరవై చేతులు ధరించేవాడు ముఖ్యంగా యుద్ధ సమయాలలో వీనిని ధరించేవాడు ఇది జైమిని రామా-యణంలో ఉన్నట్టు తెలుస్తున్నది. దీని సత్యా సత్యాల సంగతి ఎలా ఉన్నా రావణుని పది తలలకూ కారణం సమర్థించబడినట్లు గ్రహించవచ్చును □

నీరసంగా నవ్వుకుంటూ అద్దం ముందు కూర్చుంది కామాక్షి ఎప్పటిలాగ చక్కగా అలంక-రించుకుందామె చెప్పిన టైముకి అర గంట ముందే వచ్చారు పెళ్ళివారు

గుర్రపు బండి దిగుతూంటే కామాక్షి వీధి కిటికీ-లోంచి చూసింది పెళ్ళికొడుకుని

పట్టు తప్పిపోయిన కాళ్ళు వంకర టింకరగా ఊగిపోతున్నాయి నడుస్తుంటే మనిషి తెల్లగా ఉన్నాడు మొహం బాగానే ఉంది

పర్వాలేదు . తన అదృష్టం అంతమటుక్కో కాబోలు!' అనుకుంది కామాక్షి

ఆపాటి అదృష్టానికి కూడా తను నోచుకోలేదని రెండ్రోజుల తర్వాత తెలిసింది కామాక్షికి ఆ పెళ్ళి కొడుక్కి కామాక్షి నచ్చలేదంటూ కబురొచ్చింది పెద్ద-పూడినుంచి

కామాక్షికి ఏడుపు రాలేదు కదా తన దౌర్భాగ్యానికి తనే జాలి పడిపోయింది

ఆమెకి బాధతోనూ – బెంగతోనూ హృదయం బరువెక్కిపోయింది

దేవుడు ఈ లోకంలోకి ఎవర్ని వంటరిగా పంపడనీ ఒక జంటని ఏర్పాటు చేసే ఉంచు-తాడనీ అంటారు అటువంటిది తన బ్రతుకు ఏ తోడుని సాధించలేక పోతోందేమిటీ?

ముమ్మిడివరం నుంచి కామాక్షికి సంబంధం వచ్చింది ఆ కబురు చెబుతూ – "వరుడు రెండో పెళ్ళి వాడు అయితేనేం కుర్రాడిలాగే కనపడతాడు కట్నం గిట్నం అక్కర్లేదట అన్నారు శాస్త్రిగారు

'మొదటి భార్య సంతానం ఉన్నారా?" కామాక్షి తల్లి అడిగింది భర్తని

ఆయన అయిదు నిముషాలు మౌనంగా ఉండి –

"ఆఁ నలుగురు పిల్లలుట!" అన్నారు

కామాక్షికి తన బ్రతుకంటే తనకే రోత పుట్టింది ఆడదానిగా పుట్టడమే శాపం అనుకుంటే మరీ ఇంత దౌర్భాగ్యురాలైన ఆడ పిల్లగా పుట్టడమా? దేవుణ్ణి ఎంతగానో తిట్టుకుందామె

అయితే ఆ బాధ కొన్ని క్షణాలు మాత్రమే ఉందామెలో ఎలాగైయితేనే తను ఇల్లాలు అవుతుంది కడుపు పండకుండానే పిల్లల తల్లి అవుతుంది అదీ ఒకలా అదృష్టమే అనుకుంది మనసులో

ఆలోచించగా ఇంకా కొన్ని లాభాలు కూడా కనిపించాయి ఆమెకు ఒక చిన్న పసుపుతాడు కోసం తల్లి తండ్రుల్ని నీడలేని వాళ్ళుగా చేయక్కర్లేదు

తన తర్వాత పెళ్ళికెదిగి కూర్చునే చెల్లెలి సమస్యకి చేయూత నివ్వచ్చు

తన పెళ్ళి కారణంగా ఇల్లు అమ్మవల్సి వస్తే జామ చెట్టు పోయిందనే బాధ తమ్ముడికి లేకుండా చేయొచ్చు

తనకీ సంబంధం నిశ్చయమ్మైతే ఎంత బాగుండునూ? ఓ ముహూర్తంలో వాళ్ళు తనని చూసి అవునంటే ఎంత బావుండునూ?

కామాక్షి మనసులో తండ్రిని ఉద్దేశిస్తూ – 'నాకో మంచి ముహూర్తం పెట్టు నాన్నా! ఆ ముహూర్తం నన్ను ఇల్లాలిని చేసేదిగా ఉండాలి నాన్నా నన్ను ముత్తయిదువుగా కడతేర్చాలి అవును నాన్నా! నేను పెళ్ళికాని కన్నెగా రాలి-పోకూడదు మెడలో ఓ పురుషుడిచేత తాళి కట్టించుకుని తనువు చాలించాలి . నాన్నా! అందుకే అందుకోసమయినా నాకీ ముహూర్తం పెట్టవ్?" అనుకుంది

అలా అనుకుంటూంటే. ఆమెకి కళ్ళ నీళ్ళు తిరిగాయి □

సీరియల్

కాగితప్పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

ఒకనాడు ఆ గ్రామ కరణం కాంతయ్య వాళ్ళింటికి వచ్చేడు. జనార్ధనయ్య ఆ సరికి వాలు కుర్చీలో కూర్చుని పాత వార పత్రిక తిరగేస్తున్నాడు. కాంతయ్యను చూడగానే గౌరవంగ లేచి ప్రక్కనున్న బెంచిమీద కూర్చుని కరణంను ఆ వాలు కుర్చీలో కూర్చోమన్నాడు.

"జనార్ధనయ్యగారు! ఓ చిక్కొచ్చిపడింది. మీరు సహాయం చేస్తారని ఇలా వచ్చేను," అని నవ్వుతూ అన్నాడు.

జనార్ధనయ్య చాల ఆశ్చర్యపోయేడు. కరణం కాంతయ్యేమిటి తనను సహాయం చెయ్యమని అర్థించడమేమిటి!

"కాంతయ్యగారు! మీరేదో హాస్యమాడుతున్నట్లుంది."

"కాదండి – మన గ్రామంకు ఓ ఎగ్రికల్చరల్ సూపర్‌వైజర్ వచ్చేడు. అతనితో బాటు ఓ అసిస్టెంటు వచ్చేడు. ఆ సూపర్‌వైజర్ మన గ్రామంలో ఓ. మూడు వారాలుంటాడు. అతడు బ్రాహ్మణుడు. అతడికి ఈ మూడు వారాలు మీ ఇంట్లో భోజనం పెట్టాలి. అతడి అసిస్టెంటు నాన్ బ్రాహ్మిన్. అతడు మా ఇంట్లో భోజనం చేస్తాడు. మీరు ఎలాగైన ఈ సహాయం చేయాలి. మీరు మరోలాగనుకోకపోతే నేను బియ్యం, పప్పులు, కూరలు మీ ఇంటికి పంపుతాను. మన పంచాయితీ ప్రెసిడెంటుగారు మీకా విషయం చెప్పమన్నారు."

ఆ సరికే ద్వారంవద్దకు వచ్చి నిల్చున్న జనార్ధనయ్య భార్య ఆ మాటల్ని విని "కరణంగారు! ఈపాటిదానికే బియ్యం, పప్పులు పంపడందేనికి. అతను మాతో పాటే తింటాడు. ఫరవాలేదు రమ్మనండి."

జనార్దనయ్య చిరునవ్వుతో – "కాంతయ్యగారు! సహాయం యేమిటో

జరిగిన కథ-1 : ఎల్.ఐ.సి.లో పని చేస్తున్న జయలక్ష్మి, టెలిఫోన్ ఆఫీసులో పని చేస్తున్న రామారావు ట్రెయిన్‌లో ఒకరికొకరు పరిచయం అవుతారు.

అని గాభరా పడ్డాను ఈ చిన్న విషయానికే మీరేమి ఆదుర్దాపడకండి అతడ్ని పంపండి "

కాంతయ్య హాయిగా నిట్టూర్చి – "నాకు తెల్సు మీరు పార్వతీ పరమేశ్వరులులాంటివారు అన్నదానం కాదనరు సరే మరి నేను వస్తా – నమస్కారం," అని వెళ్ళిపోయేడు

సరిగ్గా పన్నెండున్నరకు కాంతయ్య, ఓ ముప్ఫైయేళ్ల యువకుడిని వెంట బెట్టుకుని వచ్చాడు

భోజనాల దగ్గర జనార్దనయ్య ఆ అబ్బాయి నడిగేడు వాళ్ళింటి పేరు, వాళ్ల స్వగ్రామం

"మా ఇంటిపేరు శ్రీపాదవారు నా స్వగ్రామం పెద్దాపురమండి ఈ గవర్నమెంటు ఉద్యోగంవల్ల ఇలా గ్రామ గ్రామం తిరుగుతున్నా మీకు నావల్ల ఇబ్బంది కల్గిందనుకుంటా "

"ఫరవాలేదు నాయనా– నా పిల్లల్లో ఒకడిలాంటివాడివి మాది పెద్ద కుటుంబమే – అందుకే మరో మనిషి మాకేమి బరువు కాదు "

మోహనరావు ఆ అబ్బాయి పేరు తెల్లగ పొడవుగ అందంగా ఉంటాడు అతడ్ని ఆనాడు రామారావు తప్ప అందరూ చూసేరు తల్లి దండ్రులు ఎదురుగ, ఇంట్లోని ఆడపిల్లలు చాటుగ కిటికీలనుండి అందరి మనస్సులలో అలలు చెలరేగేయి

జనార్ధనయ్య భార్య కామేశ్వరమ్మ భర్తతో అంది – "అబ్బాయి బాగున్నాడు కదండి మన పెద్దమ్మాయికి ఈడూ జోడూ సరిపోతుంది తరువాత మెల్లగ అబ్బాయిని కదిపి చూడండి ఏమంటాడో!"

"బాగుంది నీ వరస కులం, గోత్రం సరిపోతే అయిందా ఆ అబ్బాయి తల్లి దండ్రుల కోరిక లేమిటో! ఆ అబ్బాయి బి ఎస్ సి అగ్రికల్చర్ చదువుకున్నాడు ఏడు వందులు జీతం తెచ్చుకుంటున్నాడు రూపసి కనీసం పదివేలేనా కట్నం పుచ్చుకుంటారు పైగ కట్నంతోనే సరిపోదు వాళ్ళకు పెద్దింటి వాళ్ళతో సంబంధం చేసుకోవాలనుంటుంది – కాని మనలాంటి బడి పంతుళ్ళతో కాదు అట్లాంటి ఫలించని ఆశలేమీ పెట్టుకోకు, అని తన మనస్సులో పేర్కొన్న నిరాశను వెల్లడించేడు.

"అదేం మాటండి ఎవరి అదృష్టం యెలా గుందో ఎవరు చెపొచ్చేరు", అని ఇంట్లోకి పోయింది ఆమె మనస్సులో ఆశ జీవం పోసుకుంది ఆమె ఉద్దేశంలో ఆ దేముడే ఆ వరుడ్ని తమింటికి పంపించేడని

పెద్దమ్మాయి సుభద్ర మనస్సు ఉల్లాసంగ ఉంది చిన్న ఆశాజ్యోతి మనస్సులో వెలిగింది కొన్ని సినిమాలలో చూసింది – ఇట్లాంటి సందర్భాలలో అనుకోకుండ పెండ్లి సంబంధాలు కుదిరిపోవడం, కట్న కానుకలు కోరక పోవడం చూసింది ఏమో నిజ జీవితంలో కూడ ఇట్లాంటివి జరగవచ్చునేమో ఆమె తలంపులు ఆవిధంగ నున్నాయి

రెండవ అమ్మాయి పార్వతికి ఆ యువకుడు నచ్చేడు ఫక్తు నవలల్లోని హీరోలా గున్నాడు మాట కూడ ఎంతో సౌమ్యంగా ఉంది ముఖ్యంగ అతడి నవ్వు చాలా మధురంగ ఉంది రూపానికి తగ్గ పేరే మరి అక్క నలుపుకదా – అక్కను నచ్చుతాడా? తను తెల్లనైంది ఒకవేళ తననే యెన్నుకుంటే? అక్కకి పెండ్లి కాకుండ తనకి పెండ్లేమిటి! తను ఒప్పుకోకూడదు సినిమా హీరోయిన్ల మాదిరి తను తన ప్రేమను త్యాగం చెయ్యాలి ఇంతకీ అతను తనని పెండ్లి చేసుకుంటాననంటే! మరి తను అక్క కన్న పొట్టి కదా – అతను పొడుగుగానే ఉన్నాడే సరే కాలమే నిర్ణయిస్తుంది అన్ని విషయాల్ని అని నవల్లో మాదిరి అనుకుంది నవలా పాఠకురాలు పార్వతి

రెండవ కొడుకు వెంకట రమణ అనుకున్నాడు – "అమ్మ, నాన్న మళ్ళీ వల వేసి ఎవడ్నో పట్టుకున్నారు పాపం మోహనరావు! స్వాతంత్ర్యాన్ని కోల్పోయి ఈ సంసార కూపంలో దిగేడా వాడి పని అంతే! పోనీ అక్కలిద్దరిలో ఎవర్తినో కట్టుకుని పోనీ లేకపోతే ఇద్దర్నీ పెండ్లాడిన సరే, నాకేం అభ్యంతరం లేదు కనీసం ఇంట్లో అక్కల గొడవ పోతుంది ఇల్లు కాస్త ప్రశాంతంగ ఉంటుంది

*　　　　*　　　　*　　　　*　　　　*

"జయా! జయా!" గట్టిగా పిలచేడు కుటుంబరావు

జవాబు రాలేదు – దాంతో కుటుంబరావుకి కోపం వచ్చేసింది

"ఎక్కడ తగలేడుస్తున్నారురా అందరు', ఇంకా గట్టిగ అరిచేడు వంట గదిలో నుండి కమలమ్మ నింపాదిగ వచ్చింది

ఏం నాన్నా – ఏం కావాలి?

"డాక్టరు నిన్ననగా మందు చీటీ రాసిచ్చేడు ఇంతవరకు మందు తేవాలన్న జ్ఞానం యెవరికీ లేకపోయింది, కుటుంబరావు చాల చికాకు పడ్డాడు కమలమ్మ ఏమి బెదరలేదు

"నాన్నా! నువ్వు వస్తున్నప్పుడు కొనుక్కుని రావచ్చుగా

"ఆపాటి జ్ఞానం నాకు ఉందమ్మా నిన్నను చవితి చవితిపూట మందు కొనడమేమిటని మానేశాను ఇంతకీ జయ యేదీ?

కూరలు తేవడానికి బజారుకి మురళిని తీసుకుని వెళ్ళింది ఆ చీటీ నాకివ్వండి ఇప్పుడే తమ్ముడు కృష్ణ వస్తాడు వాడిచేత తెప్పిస్తాను

"త్వరగా తెప్పించమ్మా – ఈ దగ్గు నా ప్రాణం తీస్తోంది '

కోపగించకు గాని – దగ్గు దగ్గంటావు మళ్ళీ ఘాటైన ఆ పాడు చుట్టలు కాలుస్తావు "


అవునే మీ అందరి పాడు దృష్టి నా చుట్టలుపైనేనే అదీ నేను మానేస్తే ఆ డబ్బులు పెట్టి మీరు ఎంచక్కగా సినిమాలు చూడొచ్చు, కోపంగా కేకలు వేసేడు

కమలమ్మ నిట్టూర్చి ఆ చీటీ తీసుకుని వంట గదిలోకి పోయింది కుటుంబరావు ముందు గదిలో ఈజీ చైరులో కూర్చుని చుట్ట పొగని మరీ జోరుగా వదులుతున్నాడు

పావు గంట తరువాత వీధిలోంచి ఏవో రెండు పుస్తకాలను పట్టుకుని కృష్ణుడు ఇంటికి వచ్చేడు ముందు గదంతా చుట్ట పొగతో నిండి ఉంది

"ఏమిటి నాన్నా ఈ ఘాటు పొగ ఆఖరికి మమ్మల్ని ఈ పొగలో ముంచి చంపేట్టున్నావు అని దగ్గుకుంటూ లోనికి పోయేడు

"వెధవలందరికి నా చుట్టమీదే దృష్టి అని కుటుంబరావు గొణుక్కున్నాడు



కాగితపు పడవలు

ఒరే కృష్ణా, బజారుకి వెళ్ళి నాన్నకు ఈ దగ్గు మందు కొనుక్కుని రా ఈ పది రూపాయలు తీసుకుని వెళ్ళు వచ్చేటప్పుడు శకుంతలగారింట్లో మన సుమ ఉంటుంది పిల్చుకునిరా ఏదో పుస్తకం తెచ్చుకొంటానని వాళ్ళింటికి పోయింది ఎప్పటికీ రాదు జయలక్ష్మి వచ్చిందా దానిమీద విరుచుకు పడుతుంది మీ అక్క వచ్చే ముందరే సుమను వచ్చేయమను

కృష్ణుడు వీధిలోకి వెళ్తుంటే కుటుంబరావు పిలిచేడు

"కృష్ణా! అక్కయ్య ఎంత ఇచ్చిం దేమిటి?"

"పది రూపాయలు "

"అలా వస్తున్నప్పుడు ఓ అర డజను అరటి పండ్లు కొనుక్కుని రారా"

"అరటి పండ్లు తింటే దగ్గు ఎక్కువవుతుంది నాన్నా"

"ఇది వేడిమీద వచ్చిన దగ్గురా – అరటి పండ్లు తింటే చలవ చేసి తగ్గిపోతుందిరా "

'అయితే ఇంత డబ్బు ఖర్చు చేసి మరి ఈ దగ్గు మందు ఎందుకు?" దాంతో కుటుంబరావు మరింత కోపగించుకున్నాడు

"వెధవలు! తండ్రి చచ్చిపోయినా ఫరవాలేదు గాని ఓ అయిదు రూపాయలు పెట్టి మందు కొనడానికి ఏడుస్తారు "

మారు మాటాడక కృష్ణ బజారుకు పోయేడు పది నిముషాలకు కూతురు సుమతి చేతిలో ఓ పత్రిక పట్టుకుని ఇంటికి చేరింది

"ఏమే సుమా! అలా అక్క బజారుకు వెళ్ళింది, ఇలా నువ్వు ఊరుమీద పడ్డావు ఏమే క్లాసు పుస్తకాలు చదువుకోరాదు ఎప్పుడు ఈ మాగజైన్సేనా?"

"ఇవాళ ఆదివారం కదు నాన్నా – అందుకని "

"ఏడ్చినట్టువుంది ప్రతి రోజు చదువుతునే ఉంటావు. ఆదివారంట, ఆదివారం "

తండ్రి గొణుక్కుంటుంటే సుమతి మెల్లగా తన గదిలోకి జారుకుంది

కొంత సేపటికి జయలక్ష్మి కూర గాయల సంచితో ఇంట్లోకి వచ్చింది మరో చిన్న సంచితో ఏవో సామాన్లు తీసుకుని వెంట జయలక్ష్మి అక్క కొడుకు మురళి వచ్చేడు

ఆ సంచిని చూడగానే కుటుంబరావు కండ్లు మెరసేయి "ఏమిటేమిటి తెచ్చేవు?" అని అడుగుతూ ఇంట్లోకిపోయి సంచి పెట్టిన చోట నట్టింట్లో కూర్చున్నాడు, మెల్లగ సంచిలోని కూరల్ని తీస్తూ

జయలక్ష్మి తల్లి ఎనిమిది సంవత్సరాలకి క్రితం చనిపోయింది తరువాత మూడు సవత్సరాలకి జయలక్ష్మి అక్క కమలమ్మ భర్త విజయవాడలో ఓ యాక్సిడెంటులో చనిపోయేడు అయిదేళ్ల కొడుకుని తీసుకుని పుట్టింటికి కమలమ్మ చేరింది భర్త ఏదో చిన్న ఉద్యోగం చేసేవాడు ఆస్తి కూడ ఏమీ



లేదు ఏదో లారీల ఆఫీసులో ఉద్యోగం గనుక పెన్షన్, గ్రాట్యుయిటి డబ్బు లేమీ రాలేదు ఏవో ఇన్సూరెన్సు తాలుకు మూడు వేల రూపాయలు మాత్రం ముట్టే, ఆ డబ్బును తీసుకుని తండ్రి పంచకు చేరింది కమలమ్మ అందులో రెండు వేల రూపాయలను ఒక వర్తకుడికి నెలకి నూటికి రెండు రూపాయల వడ్డీకి తండ్రి ఇప్పించేడు మిగతా వెయ్యి రూపాయలు రెండు సంవత్సరాలలో ఆ ఖర్చుకు, ఈ ఖర్చుకి ఇంటికి అయిపోయింది ఆఖరికి కమలకు మిగిలిన రాబడి నెల నెలా వచ్చే ఆ వడ్డీ రూపాయలే వాటితో నే పిల్లాడికి తనకి బట్టల్ని, చిరు ఖర్చుల్ని పెట్టుకుంటుంది

కమలమ్మ తల్లి లేని ఆ ఇంటికి తల్లి అయింది ఒక్క సంవత్సరం మొదలు బయటకు, తరువాత మనస్సులోన భర్తని తలచుకుని దుఃఖించింది తరువాత మనస్సును దిటవు చేసుకుని ఆ ఇంటికి తల్లిలా సేవలు చేయడం మొదలెట్టింది రెండు పూటల వంట కమలమ్మే చేస్తుంది ఆ ఇంటికి కావల్సిన సరకులు తెప్పించడం అన్నీ తనే చేస్తుంది చెల్లెలు జయలక్ష్మి, నెల నెలా జీతం తెచ్చి తండ్రి చేతిలోపెడ్తే అతడు ఆ ఇంటి అద్దె కరెంటు బిల్లు చెల్లించి మిగతాదంత కమలమ్మకే ఇచ్చేస్తాడు ఆ ఇంటిని నడపడం కమలమ్మ బాధ్యత ఒక్క మనిషి గుమస్తా జీతంతో ఇంతమందిని పోషించడం, ముగ్గురు పిల్లల చదువులు జరిపించడం చాల కష్టతరమైనది – కత్తిమీద సాము లాంటిది కమలమ్మ అతి జాగ్రత్తగ సర్దుకు వస్తుంది

ఇక ఆ తండ్రి కుటుంబరావు ఓ చిత్రమైన మనిషి అతడు కొత్తవలసలోని ఓ ఆయిల్ మిల్లులో గుమాస్తాగా పని చేసినాడు కుటుంబరావుకి ఏభై అయిదు సంవత్సరాలు వచ్చేసరికి ఆ యాజమాన్యం ఇతడికి శరీర ధారుఢ్యం తగ్గిపోయిందన్న నెపంతో రిటైరు చేసేసేరు అతడు రిటైరయి మూడేళ్ళు కావస్తుంది ఏదో ప్రొవిడెంటు ఫండు, కొంత గ్రాట్యుయటీ అంతా కలిపి ఓ పది వేలు వచ్చింది. దాన్ని బాంకులో వేసుకున్నాడు ఈ మూడు సంవత్సరాలలో మందులకైతేనేమి, బట్టల కైతే నేమి ఓ పదహారు వందల వరకు తీసేసేడు ఉన్న ఇద్దరు ఆడ పిల్లలకు కొంత కట్నం యిచ్చి పెండ్లి చేద్దామన్న తలంపుతో ఆ డబ్బును అలా బాంకులో దాచేడు కూతురు జయలక్ష్మి తెచ్చే జీతం ఆరు వందల యాభై రూపాయలతో ఆ సంసారమంతా సాగుతుంది జయలక్ష్మికి అందులోదే ఆమె రైలు ఖర్చులకు, బస్సు ఖర్చుకు, కాఫీ ఖర్చుకు తండ్రి యాభై రూపాయలు ఇస్తాడు కుటుంబరావుకి చికాకు యెక్కువ. ముఖ్యంగా అతడి భార్య పోయిం దగ్గర్నుంచి అతడి మనస్సు అంత స్థిమితంగా లేదు పిల్లల్ని మాటికి చీటికీ కేకలు వేస్తుంటాడు ఇంటి పని ఏమీ తను చేయడు

కుటుంబరావు ఓ చిన్న వ్యసనముంది కాస్త జలుబు చేసిందంటే డాక్టరు దగ్గరకు పరుగెడ్తాడు డాక్టరుకి ముడుపు అయిదు రూపాయలు చెల్లించుకుని కోల్డరిన్ టాబ్లెట్సు ఓ నాలుగు, విక్స్ ఓ సీసా మందు చీటీ రాయించుకుని వచ్చి పిల్లలచేత ఆ మందులు కొనిపించుకుని తినేస్తాడు అంతేగాని ఇంత పసుపు పొగ వేయించుకుని, ఆనాటికి తల మీద స్నానం చేయక ఒక రోజు గడపలేడు రోగాలతో ఎక్కడ చనిపోవలసి వస్తుందనో తెగ భయం కుటుంబరావుకి చుట్టలు ఘాటైనవి తెగ కా లుస్తాడు ఆరోగ్యం పాడవుతున్నా సాయంత్రం అలా షికారుకి వెళ్ళినప్పుడు హోటలుకి పోయి ముప్ఫై పైసలు తగలేసి కషాయంలాంటి ఓ కప్పు కాఫీ త్రాగుతే గాని అతడికి తృప్తి ఉండదు డబ్బు లేక ఆఖరి వారం నెలాంతంలో ఇబ్బంది పడుతున్నా కూరలేందే భోజనం చేయడు

కమలమ్మకు తెల్సు తండ్రి కాస్త పొదుపుగా ఉంటే ఇంట్లో ఇబ్బందులు తగ్గుతాయని కాని తండ్రి వినడు పోనీ ఇంటికి కావలసిన సరకులను బజారునుండి తెచ్చి కాస్త ఇంటికి సహాయం చేస్తాడంటే అదీ లేదు తనో, పిల్లలో ఆఖరికి జయలక్ష్మో బజారుకి పోవల్సిందే ఏమైనా అంటే తన ఒంట్లో బాగులేదని ఈజీచైరులో కూర్చుని తెగ చుట్టలు కాలుస్తాడు

కుటుంబరావుకి ఎదిగిన ఆడ పిల్లలు జయలక్ష్మి, సుమతి ఇంట్లో పెండ్లి


"అమ్మాయిది ఆరేళ్ళ ప్రాయం చేసేది భరత నాట్యం, రేపిక లోకమే నర్తనశాల హర్షిస్తుందిక లోకం!"
బోర్న్‌విటాతో పెరిగే ప్రాయం యిది యిక
వాళ్ళు మిమ్మల్ని మెచ్చుకునే రోజొకటి వస్తుందిక!
1 కి.గ్రా. ప్యాక్‌లో కూడా దొరుకుతుంది దీని లోపల ఉంది ఉచితంగా లభించే మగ్.
పెరిగే వయస్సులోని పిల్లలు మరే మాల్టెడ్ ఆహార పానీయమూ కాకుండా బోర్న్‌విటాయే ఎందుకు కావాలంటారు? రెండు తరాల్లోని తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలకి యిక మరేదీ కుదరదని ఎందుకు పట్టుబడతారు?
కేవలం ఘుమ్ అనిపించే రుచి మాత్రమే కాదు. మరి కేవలం బోర్న్‌విటా పేరు చూసి కాదు ఉంది అందులో మరేదో ఉంది యింకా మరెంతో. అదే మరి బోర్న్‌విటా, పెరిగేందుకు
క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
పిల్లలు సరిగ్గా పెరగడం,
Bournvita
Bournvita
SAVE Rs.1.50
The Tastier Food Drink
OBM/3793 TEL

కార్టూనిస్టులకు సూచనలు!

- కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితం మీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి
- ప్రతి కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి!
- వ్యాఖ్య చిన్నదిగా, క్లుప్తంగా వుండాలి అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి
- సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.
- ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీ గాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.
- పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సంచిక సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం
- రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్ల కాగితం మీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారుకూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జత చేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

సం॥

లేక పడి ఉన్నారని చింతే గాని, వాళ్ళకి తగిన వరుణ్ని తెద్దామన్న ధ్యాసే లేదు ఇల్లు కదలి నలుగురి బంధువుల్ని కనుక్కునే ఓపికా అతడికి లేదు పైగా ఒకనాడు పెద్ద కూతురు కమలమ్మతో అన్నాడు –

చూడు కమలా! అది పెండ్లి చేసుకుని అత్త వారింటికి పోతే మనమంతా అడుక్కు తినవల్సిందే అందుకే మన కృష్ణుడికి ఉద్యోగమయే వరకు దాని పెళ్ళికి ప్రయత్నం చేయడం అవివేకం మన కృష్ణుడికి ఉద్యోగం అయిన మరునాటికి దానికి చక్కటి సంబంధం తెచ్చి పెండ్లి చేసే బాధ్యత నాది – సరేనా "

కమలమ్మ నిట్టూర్చి ఊరుకుంది. అంతకుమించి చేసే దేమీ లేక కృష్ణారావు వయసు ఇరవై సంవత్సరాలు విశాఖపట్నంలో పోలి టెక్నిక్ కాలేజిలో ఎల్ ఎమ్ ఇ మూడవ సంవత్సరం చదువు తున్నాడు బుద్ధిమంతుడు ఒకరి జోలికి పోడు తన గొడవేదో తను చూసుకుంటాడు ఇతరుల్ని అనవసరంగా కష్ట పెట్టడు జయలక్ష్మి అక్క అంటే అమితమైన గౌరవం, ప్రేమ అక్క ఆ ఇంటికోసం ఎంత కష్టపడుతుందో అతడికి తెల్సు అక్క ఎక్కువగ చీరలు కొనుక్కోదు హొటల్సులో టిఫిను చేయదు ఆఖరికి నెలకు ఒక్క సినిమా తప్ప ఎక్కువగా చూడదు అక్క ఇతర్ల సౌఖ్యం కోసం ఖర్చు చేసినంత తన స్వంతంకి ఖర్చు చేసుకోదు ఇంట్లో మనష్యులందరిమీద జయలక్ష్మి అక్కకు ఎంతో మమకారం, ప్రేమ అట్లాంటి అక్క ఋణం యెలా తీర్చుకోడమా అని కృష్ణ ఆలోచిస్తుంటాడు కృష్ణరావు జీవిత ధ్యేయమంతా తను ఉద్యోగం సంపాదించి ఆ ఇంటి భారాన్ని వహించి జయలక్ష్మి అక్కకు మంచి సంబంధం తెచ్చి పెండ్లి చేసి అత్త వారింటికి పంపించడమే అప్పుడు అక్క కండ్లలోని కాంతిని, ఆనందాన్ని మనసుతీర చూడాలని అతడి కాంక్ష కమలక్కను తల్లిలా గౌరవిస్తాడు తల్లి లేని లోటును కమలక్కే తీరుస్తుంది పాపం! భగవంతుడు కమలక్కకు అన్యాయం చేసాడు ఏవిధంగ కూడ కమలక్క మనస్సుకు బాధ కల్గించకూడదు ఎలాగైనా ఆ సంవత్సరం ఫస్టు క్లాసులో పాసవుదామని యత్నిస్తున్నాడు కృష్ణారావు

కుటుంబరావు రెండవ కూతురు సుమతి ఆమెకు పద్ధెనిమిది సంవత్సరాల వయస్సుంది ఆమె పదవ తరగతి పాసయింది పై చదువు చదివించడానికిష్టంలేక కుటుంబరావు ఆమెను చదువు మాన్పించేడు జయలక్ష్మికి మాత్రం ఆమెను బి ఏ వరకు చదివించాలనే ఉండేది కాని ఒకటి మాత్రం నిజం సుమతి చదువుమీద శ్రద్ధ చూపక ఆ పదవ తరగతి రెండు సార్లు తప్పి మూడవసారి పాసయింది, అదిన్ని సరిగ్గా పాసు మార్కులు మాత్రం తెచ్చుకుని

సుమతి స్వభావం కాస్త చంచలమైంది ఆరోగ్యంగ, బొద్దుగా నిండుగ ఆడదానిలా ఉంటుంది ఆమెను ఎవరైనా చూస్తే ఇరవై రెండేళ్ళది అనుకుంటారు ఎప్పుడు ఏవో తెలుగు నవలలో, సినీమా పత్రికలో చదువుతూ కూర్చుంటుంది సినిమాలు డబ్బు చేతిలో పడ్డప్పుడల్లా చూస్తుంది ఇరుగు పొరుగిళ్ళకు తెగ తిరుగుతుంది ఆమె మొగ కుర్రాళ్ళను తేరి పార చూస్తుంది తండ్రి అప్పు డప్పుడు కేకలు వేస్తుంటాడు గాని సుమతి పట్టించుకోదు కమలమ్మకు మాత్రం దాని బాధ్యత కాస్త ఇబ్బందిగానే ఉంది అప్పు డప్పుడు సుమతిని హెచ్చరిస్తుంటుంది ఆడది ఏమైన జీవితంలో పొరబాటు చేస్తే జీవితాంతం దుఃఖించవలసి ఉంటుంది జాగ్రత్త అని

"నన్నే అనుమానిస్తున్నావా!" అని సుమతి యేడుస్తు కూర్చుంటుంది

పోనీ అలా మొగవాడిలా ఆ ఇంటికి ఈ ఇంటికి తిరిగే బదులు, ఇంట్లో ఉండి శ్రద్ధగా చదువుకుని ఇంటర్మీడియేటుకు కట్టకూడదటే "

"బాగుంది ఆ పదవ తరగతే పాసవడానికి తల ముక్కలయిందికదా ఇంకా ఇంటర్ ఒకటి నాకు చదువబ్బదే అక్కా "

"పోనీ అల్లికలు, కుట్లు నేర్చుకోకూడదే

"అందుకేకదా శకుంతలత్త ఇంటికి వెళ్తుంటాను ఆవిడ బాగా కుట్తుందే "

"అవును గాని ఆమె కొడుకు ఆ జగ్గారావు అంత మంచి వాడు కాదని అందరూ అంటారు వాడు వట్టి రౌడీ వెధవ "

"పాపం అతడు మంచి వాడేనే నన్నేమీ అనడు తెల్సా "

"నాకు ఇంట్లో పనుల్లో సహాయం చెయ్యమ్మా "

"రోజల్లా పనులేమి ఉంటాయి చెప్పు నాకు ఊసుపోవాలా? కొనమంటే మనింటికి పత్రికలు, నవల్సు కొనరు అందుకే నేను మనకు తెల్సిన వాళ్ళింటికి వెళ్ళి తెచ్చుకుని చదివి ఇచ్చేస్తుంటాను అదీ తప్పేనా?"

చేసేదేమీలేక కమలమ్మ నిట్టూర్చి ఊరుకుంటుంది

*　　*　　*　　*　　*

ఆనాడు జయలక్ష్మి ఆఫీసు వదిలేక పావు గంటకు పైగ స్టాండులో నిల్చుంది, గాని స్టేషనుకు వెళ్ళే బస్సు దొరకలేదు ఆఖరికి విసిగి ట్రెయినుకు టైమయిపోతుందని త్వరగ నడచి పోదామన్న ఉద్దేశంతో స్టాండు వదలి నాలుగు అడుగులు ముందుకు వేసింది రోడ్డుకు ఆవల నించుని, తన కారు ప్రక్కగ ఉండి జయలక్ష్మిని ఓ యువకుడు కనిపెడుతున్నాడు ఎప్పుడయితే స్టాండు వదలి నడచి పోదామని ముందుకు పోయిందో అతడు కారును స్టార్టు చేసి ఆమె ప్రక్కగ తెచ్చేడు

"మిస్ మరోలా అనుకోకండి మీకు లిఫ్ట్ ఇస్తాను వస్తారా," అని కారు తలుపును తెరిచేడు

"ఒద్దండి రైల్వే స్టేషను వరకే నేను పోయేది నడచి పోతానులెండి "

"అదేమిటండి – అయిదు నిముషాలలో నేను దిగబెట్టే దానికి మీరు అరగంట నడచి వెళ్తారా – ప్లీజ్ "

జయలక్ష్మి తన చేతి గడియారం చూసుకుంది ట్రెయినుకు టైమయి పోతూంది నడచివెళ్తే అందకపోవచ్చు కనీసం రిక్షాలోనైన ఒక రూపాయి వెచ్చించి పోవాలి మనస్సు తటపటాయిస్తుంటే అతడు వత్తిడి చేసేడు అయిదు నిముషాలు ప్రయాణమేకదా ఈలోగా ఏం కొంప మునిగి పోతుందని ఆ కారు ఎక్కింది ఈలోగా రామారావు వెనుక వస్తున్న బస్సులోనుండి జయలక్ష్మి ఎవడి కారులోనో ఎక్కడం చూచేడు అతడి మనస్సు కాస్త చివుక్కుమంది

ఆ కారు పెద్ద మనిషి ప్రక్కన కూర్చున్న జయలక్ష్మిని చూసి పళ్ళికిలించేడు అతడు అందంగానే ఉన్నాడుగాని అతని చేష్టలు ఆమెకు కాస్త భయాన్ని కల్గించేయి కాస్త అసహ్యము కల్గింది

"ఆ తలుపులు సరిగ్గా వేసారా?" అని ఆమె మీంచి వంగి ఆమె తొడను కాస్త తాకుతు ఆ తలుపు హేండిల్‌ని లాక్ చేసేడు

"మీరు మరోలా అనుక్కోకపోతే మీ పేరు?"

"అన్నపూర్ణ "

"మీ రెక్కడ పని చేస్తున్నారు?"

"పోర్టులోనండి " .

"మరిక్కడ బస్సెక్కుతున్నారు "

"మా దగ్గర బంధు ఒకామె ద్వారకానగర్‌లో ఉంటుంది ఆవిడని చూడడానికి అప్పుడప్పుడు వస్తుంటాను, అప్పుడీ స్టాండలో మరో బస్సెక్కుతుంటా "

"మళ్ళీ ఎప్పుడు కలుస్తారు?"

'ఎందుకు?' అమాయకంగా అడిగింది

"అదే మనం స్నేహంగా ఉందామని "

"చూడండి! నేను ఉద్యోగం చేసుకుని బ్రతుకుతున్నా గౌరవంగా నా కిట్లాంటి స్నేహాలు గిట్టవు కాస్త తొందరగ కారుని పోనిస్తారా ట్రెయినుకు టైమవుతుంది '

ఏం ఏ ఊరుకు వెళ్తారు "

అయ్యో రాత! నే నీ ఊరుదాన్నే ఏ ఊరుకు పోను మా బంధువులు సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వస్తున్నారు వాళ్ళను రిసీవ్ చేసుకోవాలి "

"అయితే ఇంకా టైముంది అలా మనం విక్రమ్ హొటల్‌కి వెళ్ళి కాఫీ త్రాగి వద్దామా '

"వద్దండి – నన్ను స్టేషను దగ్గర డ్రాపు చేయండి "

"చూడండి – మీరు చాల అందంగ ఉంటారు మీకు తెలుసో లేదో కాని "

"తెలియక పోవడ మేమిటి – మా బంధువులు, మా చిర పరిచితులంతా అదే మాటంటారు అందానికేమిగాని కారును ఆపండి స్టేషను వచ్చేసింది "

చటుక్కున అతడు జయలక్ష్మి చేతిని పట్టుకున్నాడు తన ఎడం చేతితో –

"అన్నపూర్ణ! ఐ లవ్ యు – పద ఏ హొటలుకైన పోదాం నీ కెంత ఖరీదైన చీర కొనమన్నా కొనిస్తాను నా మాట విను "

"మిస్టర్! నేనేమి కాల్ గర్ల్‌ని అనుకున్నావా కారు ఆపుతావా లేక కేక వేసి నిన్ను పోలీస్‌కి అప్పచెప్పమన్నావా?"

"ఓహో ! ఆహా! పోలీసు – నేను నాల్గు డబ్బు లిస్తే తిరిగి నన్ను చెఱపుతున్నావని నిన్నే అరస్టు చేస్తారు జాగ్రత్త!"

కారు స్టేషను దాటి పోయింది జయలక్ష్మికి వణుకు మొదలైంది

"స్టాపిట్ ఐసే!" అని గట్టిగా కేక వేసినంత పని చేసింది

అప్పుడే రోడ్డున పోయే వారు ఒక రిద్దరు ఆగి కారు వైపు చూసేరు

అతడికి భయం కల్గింది కారును ఆపేడు జయలక్ష్మి వాడు చాచుతున్న చేతుల్ని తప్పించుకుని తలుపు తెరచి రోడ్డు మీదకు ఒక్క గెంతు గెంతింది ఆమెకు ముఖ మంతా చెమటలు క్రమ్మేయి

"సరేలే – ఇక ముందు ఎలా తప్పించుకొని పోతావో చూస్తాలే" అని ఉక్రోషంగ అని అతడు కారును స్పీడుగా ముందుకు పోనిచ్చేడు

(ఇంకా ఉంది)

"మానిషాద శోకం నుంచి...."

భీకర కుల మతాల హోమంలో
హతమైపోయిన సోదరభావమా?
సంకుచిత సంగ్రామ భూమిలో
ధరాగర్భాన దిగబడ్డ ధర్మచక్రమా!
నిర్మానారణ్య వాటిక నిలబడి
వెక్కి వెక్కి ఏడ్చే మానవత్వమా!
ఆర్థిక సంబంధాల రుజాగ్రస్త వ్యవస్థలో
అగాధాలలోకి జారిపోయిన స్నేహమా!
వర్ణాల వర్ణశాలల ప్రాంగణంలో
వధింపబడుతున్న ప్రణయమా!
ఈ సువిశాల ప్రపంచ జీవశాలను
సుహృద్భావాలతో నింపడానికి
దానవుల పాషాణ గుండెల్ని సైతం
ద్రవింప చెయ్యడానికి వస్తున్నాను
మానిషాద శోకం నుంచి మహా కావ్యమై
వేదనా వల్మీకం నుంచి శ్రావ్యగానమై

–వీరపల్లి వీణావాణి

వ్యక్తిగతం



బ్రిటన్ చైనా దేశాల మధ్య హాంకాంగ్ ఆధిపత్యంపై ఇటీవల సుహృద్భావ వాతావరణంలో ఒక ఒడంబడిక జరిగింది వార్తలలో, వార్తా చిత్రాలలో ఎక్కడా అసలు కనిపించరని భావిస్తున్న చైనా విదేశాంగ మంత్రి శ్రీ వూ శుయి చియెన్ చరిత్రాత్మకమైన ఈ ఒప్పందంలో ప్రముఖ పాత్ర వహించారు ఈ చర్చల ప్రకారం జులై 1, 1997 నాటికి హాంకాంగ్‌పై పూర్తి ఆధిపత్యం చైనాకు లభిస్తుంది సుమారుగా 155 ఏళ్ల నుంచి హాంకాంగ్‌తో ప్రమేయం పెట్టుకొని ఉన్న బ్రిటన్‌లు ఈ ఒడంబడికకు సమ్మతి తెలుపడం విశేషం □



ఫిలిప్ మైఖేల్ థామస్ (36) "మియామి వైస్" వంటి సినిమాలలో నటించారు ఇటీవల రెండు రోజులుపాటు జరిగిన చాకోహాలిక్స్ ఉత్సవాల సందర్భంగా మియామి ఫౌంటెన్‌బ్లూ హోటల్ వద్ద థామస్ సినిమా అభిమానులు ఆయన్ను సుమారు 400 గాలన్‌ల చాకొలెట్ సిరప్‌లో ముంచెత్తారు చాకొలెట్ స్నానం చేసి ఆయన తొట్టి నుంచి బయటికి రాగానే అభిమానులు పిచ్చిగా ఆయన ఛాతీపై ఉన్న సిరప్‌ను నాకేశారట (స్త్రీలు కూడా!) □



1953లో టెన్సింగ్ నార్గేతో కలిసి మొట్టమొదటిసారి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన న్యూజిలాండ్ దేశీయుడు సర్ ఎడ్మండ్ హిల్లరీ (65) పై ఏడాది చంద్రమండలం (1969) పై దిగిన తొలి మానవుడు శ్రీ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌తో కలిసి ఆర్కిటిక్ యాత్ర తలపెట్టారు శ్రీ ఎడ్మండ్ హిల్లరీ 1958లో అంటార్కిటికా వెళ్లి వచ్చారు రెండేళ్ల కిందట బంగాళాఖాతం నించి హిమాలయాల దాకా నిర్వహించిన సాహసోపేతమైన సాగరాకాశ యాత్రా బృందానికి నాయకత్వం వహించారు ఈయన్ని మన దేశంలో హై కమిషనర్‌గా నియమిస్తున్నట్లు ఇటీవల కొత్త ఢిల్లీ వచ్చిన న్యూజిలాండ్ ప్రధాని తెలియజేశారు □

వారఫలం

9-11-1984 శుక్రవారం మొదలు
15-11-1984 గురువారం వరకు

★ **మేషం**: మిక్కిలి పట్టుదలతో మీరు సాగించిన వ్యాపారమందు మేలున్నది వ్యాపార మూలకంగా లాభార్జనకు అవకాశమున్నది అప్పులివ్వటంగాని పరులకు అధిక సహాయ సంపత్తులు అందించటం గాని మానుకోవాలి స్త్రీలకు లాభదాయక వారం కళాప్రీతి అతిశయింపగల వారం

★ **వృషభం**: శక్తికి మించిన పనులందు జోక్యం కలుగజేసికోరాదు మిత్రులతోగాని, పరిచితులతోగాని పేచీలు రాకుండా చూచుకోవాలి రాజకీయంగా పెద్దగా మేలు జరుగగలదని చెప్ప వీలు లేదు మీ చాకచక్యం ప్రకాశింపగలదనుట వెర్రితనం, కాలం అనుకూలంగాదు, స్త్రీలకు వ్యర్థ ప్రయాణాలు సుఖ శాంతులకు లోపం

★ **మిధునం** దాయాదులతోగాని కాని వారితోగాని మాట పట్టింపులుంటాయి ఇరుగు పొరుగు వారితో ఇబ్బందులు రాగల అవకాశాలున్నాయి ఇతరుల నుంచి రావలసిన ధనం అందటం కష్టం అట్లని శ్రమించుట మానుకోరాదు స్త్రీలకు నూతనాంశాలు గ్రహించటం యత్న కార్యానుకూలానికి అవకాశం గల వారం

★ **కర్కాటకం**: చేసిన పనినే మరలా చేయవలసి వస్తుంది రాజకీయంగా జరుగవలసిన పనులు సక్రమంగా నెరవేరగలవని గ్రహించండి అప్రయత్న ధన లబ్ధికి అవకాశమున్నది చాలా మందికి నటనా సామర్థ్యం ప్రకాశింప వీలున్నది స్త్రీలకు రాజకీయంగా అనుకూలం, వ్యవహార రీత్యా సర్వానుకూలతగల వారం

★ **సింహం**: దూర ప్రాంతాలకు ప్రయాణించటం, దూర బంధు సమాగమం, అప్రయత్న ధనాదాయం, అధిక వ్యయం చేయవలసిన పరిస్థితులుండటం గమనింపదగిన అంశాలు స్త్రీలకు ఎంతో కాలంగా జరుగని వ్యవహారాలు సుకరంగా నెరవేరగలవు రచనా విధానాన కొందరకు ధనాదాయమున్నది

★ **కన్య**: వ్యాపారరీత్యా గొడవలు రావచ్చు అనుకొన్న విషయాలలో అనుకూలత సంభవించకపోవచ్చు నూతనంగా ఆరంభించిన వ్యాపారంలో ఒడిదుడుకులు ఏర్పడవచ్చు స్థిరాస్తి వ్యవహారాలందు నష్టం సంభవించవచ్చు స్త్రీలకు నమ్ముకొన్న వారి వలన మోసం జరుగవచ్చు అధిక వ్యయం సంభవించటంతో శ్రమ కలుగవచ్చు

★ **తుల** రాజకీయంగా చిక్కులలో పడుతారు యదావిధిగా రాదగిన ధనం ఆంచకపోవచ్చు నభూతపూర్వంగా ఆరంభించిన వ్యాపారంలో నష్టం రావచ్చు వారాంతానికి ఏవో చికాకులు సంభవించవచ్చు స్త్రీలకు వ్యాపార వ్యవహారాలందు మోసం సంభవం, ధనాభావం

★ **వృశ్చికం**: అధికారుల అనుగ్రహానికి బదులు ఆగ్రహానికి గురి కావలసిన స్థితి కొందరకు, చిక్కిన రాజకీయావకాశాలు జారిపోవటం కొందరకు, వ్యర్థ ప్రయాణాలవలన చికాకు, కొందరకు చెప్ప దగిన అంశాలు స్త్రీలకు విధి విరామం లేని పనులు శుభ కార్య తత్పరతకు అవకాశంగల వారంగా గ్రహించేది

★ **ధనుస్సు**: మిత్ర వర్గం వలన మేలు జరగటమే కాక రావలసిన డబ్బు అందటమేగాక రాజకీయంగా మేలుజరగటమేగాక స్థిరాస్తి పెంపొందటమే గాక సకల విధాలా మేలు జరుగటం కూడా సంభవం స్త్రీలకు నటనా సామర్థ్యం గల వారికి గాయనీమణులకు సదవకాశాలున్నాయి ధనాదాయమున్నది

★ **మకరం**. వృత్తియందు పెంపు నూత్నోద్యోగమున మేలు పరుల నుండి రావలసిన ధనం అందటం, ప్రయాణ మూలకంగా అనుకూలం ధన లబ్ధి చేకూరగలదు కళాకారులకు ముఖ్యంగా రచయితలకు అనుకూలత చెప్పదగిన వారం మోసగాండ్రు, స్తోత్రప్రియులు గాని వెంటబడుతారు, జాగ్రత్త! స్త్రీలకు శుభ కార్యాలోచనలకు అవకాశమున్నది

★ **కుంభం**. ఈవారం మీ ప్రయత్నాలు అన్ని రంగాలలో సమగ్రంగా సానుకూలం కాగలవు విలువగల వస్తువులు సేకరించుకోగలరు చాలామంది గృహోపకరణములు సేకరించుకోగలరు కలవారి సంపర్కం కొందరకు ఏర్పడనున్నది అధికార రీత్యా వ్యవహార రీత్యా మేలు పొందనున్నారు స్త్రీలకు నూతనాంశాలు గ్రహింపునకు రావటం, రాజకీయంగా మేలుండటం గ్రహిస్తారు

★ **మీనం**: మీరు నింపాదిగా చేసే వ్యాపారం అలాగే సాగనీయండి అభ్రకం లోహ వ్యాపారమందు నిమగ్నులయిన వారికి లాభసాటి బేరాలు తగులుతాయి ఏ వృత్తిని చేబట్టిన వారికైనా ఏ యుద్యోగమందున్న వారికైనా ప్రగతి కనిపిస్తుంది చాలామందికి రాజకీయ వ్యవహారాలలో విజయ తథ్యం స్త్రీలకు ఉద్యోగమందు మార్పు, శుభ వ్యవహారాలతో కాలక్షేపం చెప్పదగిన అంశాలు గ్రహించండి

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783

1984 దీపావళి కథల పోటీలో రు. 650/- బహుమతి పొందిన కథ

నేనేం చెయ్యనే, చెప్పవే అమ్మా!



"అమ్మా అమ్మా, వీపు మీద విర్మంగా కొట్టిందే!" కంగారుగా వంటింట్లోకి పరుగెత్తు-కొస్తూ అన్నాడు ఉద్దండు. 'విర్మంగా' అన్నది వాడి స్వంత భాష.

కూరకు పోపు పెడుతూన్న శకుంతల వెనక్కి తిరక్కుండానే విసుగ్గాఅంది:

"ఎవరూ, ఎదురింటి తాయారేనా!" అయిదేళ్ల వెధవ్వి, ఆడ పిల్లల్తో ఆడొద్దురా అంటే వినవు! ఇప్పుడా పిల్లొచ్చి నీమీద నేరం చెబుతుంది నేనేం చావను! వచ్చి ఈ పీట మీద చావు! ఈ గదిలోంచి కదిలావంటే చూడు, గరిటె కాల్చి వాత పెడతా!" – కుడిచేతిలో గరిటె ఉండగానే ఎడం చేత్తో పీట ఎత్తి గోడ వారగా పడేసింది కొడుకు వైపు చూసింది

ఉద్దండు చేతులు వెనక్కు కట్టుకుని తల్లి వైపు తీక్షణంగా చూస్తూ నుంచున్నాడు తాపీగా అన్నాడు "తాయారు కాదు"

"అప్పాయమ్మ కూతురా?"

"కాదు!"

"సావిత్రా?"

"కాదు!"

"ఇంకెవ్వరూ, చెప్పి చావు!"

"అదిగో అది!" – ఉద్దండు వెనక్కి తిరిగి చేత్తో వాకిలి గదిలో ఉన్న కరెంటు స్విచ్ బోర్డు వైపు చూపించాడు

శకుంతల చూసింది ప్లగ్ పెట్టె కన్నాల్లో ఒక దాంట్లో తోటకూర కాడొకటి దూర్చుంది బోర్డు కింద ఇనప కుర్చీ వేసుంది

శకుంతల కంగారు పడింది "అదెక్కి ఆ కాడ గుచ్చావా?" – ఆత్రుతగా అడిగింది

ఊఁ! ఎందుక్కొట్టిందసలు?"

భయమూ, చిరాకూ, కోపమూ ఒక్కుమ్మడిగా శకుంతల మొహంలో కలగలిసి పోయాయి ఉవ్వెత్తుగా లేచిన ఆవేశంతో పిల్లాడి రెక్క దొరక బుచ్చుకుని వీపు మీద దబ దబా బాదుతూ ఆవేశాన్ని కక్కేసింది "త్రాష్ఠుడా, అయోమయం వెధవా!

బలవంతం చావు చద్దామని ఉందేమిట్రా! చెడబుట్టావురా సన్నాసీ! ఆ చచ్చినాళ్ళని చంపుకున్నాననే పేరుకే కుమిలి కుమిలి చస్తూంటే నువ్వు కూడా చచ్చి నాకు బతుకు లేకుండా చేస్తావురా!ముదనష్టం వెధవా, ఏడు, ఏడు వెధవా?"

నాలు గైదు బాదులు బాదేప్పటికి శకుంతలకి ఖాళొచ్చేసింది ఆమె వెనక్కి గోడకి కూలబడి పోయింది మరుక్షణంలో వెక్కి వెక్కి ఏడవ సాగింది!

పిల్లాడు గట్టి పిండం ఈ దెబ్బలకి తట్టుకో గలిగాడు కాని బెదిరిపోయాడు పౌరుషంగా చూస్తూ ఏడ్చుకుంటూ వీధిలోకి పరుగెత్తాడు

పధి నిముషాలకి, తన ఆవేశం తగ్గగా, శకుంతల చటుక్కున లేచింది మెయిన్ స్విచ్ దించేసింది పొడి చీరతో కాల్చి తోటకూర కాడని కిందికి పడేసింది కుర్చీ ఎత్తేసింది హఠాత్తుగా ఆమెకి పిల్లాడు జ్ఞాపకం వచ్చాడు "బాబూ, నాన్నా బాబూ!" అంటూ వాకిట్లోకి పరిగెత్తింది వీధిలోకి అటూ ఇటూ చూసింది వాడు లేడు ఇంటి వాళ్ల వాటా లోకి తొంగి చూసింది అది తాళం పెట్టుంది

చటుక్కున ఇంటి వాళ్ల సందులో కెళ్ళి జామ చెట్టు మీదికి చూసింది లేడు! అట్నుంచటే దొడ్లో కొచ్చింది నూతి పళ్ళెంమీద కూర్చుని రెండు పిల్లి పిల్లలు మందార చెట్టు కిందికి తొంగి చూస్తున్నాయి శకుంతల కూడా అటే చూసింది వాడున్నాడు! ఆ చెట్టు గుబురులో ఇంకో రెండు పిల్లి పిల్లల్తో ఆడుతూ, అవి ఏ కొమ్మ మీంచి దూకి ఎటు వైపు వెడితే వీడు అట్లాగే ఆ కొమ్మమీంచే దూకుతూ వాటి వెనకాలే వెళ్ళి వాటిని పట్టుకోవాలని చూస్తున్నాడు

ఆ మందార చెట్టూ దాని గుబురు కింద నీడ, అక్కడ తిరిగే పిల్లి పిల్లలూ, అక్కడ రాలే కొబ్బరి పిందెలూ, అక్కడ గడ్డిలో తడి తగిలితే పేలే చిటపట కాయలూ – ఇవ్వి వాడికి ప్రాణంలో ప్రాణం! తన ఆనందాల్నీ, ఆవేదనల్నీ వాడు అక్కడే వాటితోనే పంచుకుంటూంటాడు

శకుంతల దీర్ఘంగా నిట్టూర్చింది ఆమెలోని ఆదుర్దా ఒక్కసారిగా దిగిపోయింది కానీ మరుక్షణం ఆమె చటుక్కున గుబురులోకి వంగి వాణ్ణి ఇవతలకి తీసి తన గుండెలకి హత్తుకుంది మళ్ళీ గుడ్ల నీరు కుక్కుకుంది ఆవేశంగా అంది రాక్షసిని! దయ్యాన్ని! పాపిష్టిదాన్ని! నా నోరు పడిపోను! నా చేతులు కాలిపోను! దిక్కుమాలిన బతుకై పోయింది! నిన్నింకెప్పుడూ కొట్టన్లేరా నాన్నా! తప్పుకాదూ, ప్లగ్‌లో వేళ్ళు పెట్టచ్చా! అది ప్రమాదం బాబూ! పెట్టకూడదు ఇంకెప్పుడూ పెట్టకే"

పిల్లాడు, అట్లాగేలేవే!' అన్నాడు వాడి దృష్టి అంతా నూతి గట్టు మీదున్న నాలుగు పిల్లి పిల్లల మీదుంది 'చేతనైతే పట్టుకోమన్నట్టు తోకాడిస్తూ అవి వీణ్ణి ఊరిస్తున్నాయి వాడు చటుక్కున తల్లి ఒళ్ళోంచి దూకి గుబురు కింద నించి దూకి వెళ్ళి



వాటిని పట్టుకోబోయాడు అవి ఇంటి వాళ్ళ సందు-లోకి పారిపోయాయి వాడు వాటి వెనకాల పడ్డాడు

శకుంతల ఇవతల కొచ్చింది మళ్ళీ దీర్ఘంగా నిట్టూర్చింది వండిన కూర వాసన హెచ్చరించగా ఆమె గబ గబా వంటింట్లోకి నడిచింది

*　　　*　　　*

"గౌడీయమఠం పక్కన కొత్తగా కాన్వెంటు పెట్టార్ట మన బాబుని ఎల్ కే జీ క్లాసులో చేర్పిస్తే పోలా?" అన్నాడు ధీమంతరావు భోజనాని క్కూర్చుంటూ

అన్నం వడ్డిస్తూన్న శకుంతల, భర్త మాటలికి తలెత్తి చూసింది అంది "కే జి క్లాసా టన్ను క్లాసా ఏమీ అక్కర్లేదు నా పిల్లాణ్ణి నా కళ్ళ ముందు తిరగనీండి "

"అది కాదోయ్, ఇప్పట్నుంచీ జులాయిగా తిరగటం అలవాటయిపోతే చదువంటదు గదా! నోట్లో నాలుగు ముక్కలుంటేనేగదా, బతుకు తెరువు!"

"మనబ్బాయికి చదువు రాదని బెంగగా ఉందా! నిక్షేపంగా వస్తుంది! పోనీ రాదు ఇప్పుడేంటిట? ఇంజనీర్లూ, డాక్టర్లేనా లోకంలో బతుకుతున్నది? మీకేం డిగ్రీ లున్నాయని రెండు పూటలా తిన గలుగు-తున్నారు? • చీకూ చింతా లేకుండా హాయిగా ఆడతూ పాడుతూ తిరిగే వయస్సు వాడి కిది దిక్కుమాలిన కే జి పేరుతో ఇప్పట్నుంచీ వాణ్ణి బిగింపుల్లో పెడతారా? అందేం కుదర్దు!"

"అసలు విషయం అది కాదోయ్ నువ్వు వాడితో సతమత మవుతున్నట్టున్నావు గదా! అందుకని!"

"ఎంత సతమతమయినా తల్లికి పిల్లాడు భారమవుతాడా? అసలయినా, కొంపు లెక్కువయి మీరీ మధ్య పొద్దున పోయి రాత్రి కొస్తున్నారు మరి నాకు కాలక్షేపం ఏమిటి? వీల్లేదు! ససేమిరా ఒప్పుకోను!"

మతం

మనసు మనసుల మధ్య
మాయ పొరలు కమ్మించి
మనిషి మనిషికి మధ్య
మంటలు రగిలించి
మానవత్వంలో
దానవత్వం సృష్టించి
దేశాన్ని సహితం
దహించే
దావానల జ్వాల....

—ఎస్. మొగలయ్య సాగర్

నేనేం చెయ్యనే, చెప్పవే అమ్మా !

ధీమంతరావు నవ్వాడు "సరే, నీ ఇష్టం!" అన్నాడు

*　　　*　　　*

మధ్యాహ్నం వేళ నిద్రపోతున్న శకుంతలకి దాహం వేసి మెలకువ వచ్చింది వంటింట్లో కొచ్చి మంచి నీళ్ళు తాగుతుండగా దొడ్లోనించి ఉద్దండు మాటలు వినిపించాయి మధ్య మధ్య అణిచి పెడుతున్న ఏడుపు ఎక్కిళ్ళ రూపంలో బయట కొస్తోంది "వెధవ పిల్లి! దొంగ పిల్లి! రౌడీ పిల్లి! భూకంపం పిల్లి! నిన్ను తన్నేస్తానేవ్! "

శకుంతల చటుక్కున తలుపు తీసి చూసింది చేతిలో గారెతో ఉద్దండు నూతి గట్టు మీద కూర్చునున్నాడు వాడి కుడి బుగ్గమీద సన్నగా గాటుంది రక్తంతో ఆ గాటు ఎర్రబడింది

శకుంతల కంగారుగా వెళ్ళి "ఏమైంది నాన్నా ఆ గాటేమిటి?" అంది

"అదుగో అక్కడ దజ్జాగా కూర్చుందే, ఆ తెల్ల పిల్లి గీరేసింది " ('దజ్జాగా' అనేది వాడి స్వంత భాష)

"ఎందుకు గీరింది?"

"ఆకలేసిందిగా! వాళ్ళమ్మ లేదు! అందుకని ఏడ్చింది అందుకని దాని నోట్లో గారె అప్పచ్చి పెట్టానుగా! ఎందుకు గీరిందమ్మా?"

"గారె ఎక్కడిది?"

తాతయ్య గారింటోది నేనే తెచ్చాగా"

"చెప్పకుండా తెచ్చావా! తప్పు కదూ!"

ఉద్దండు బిక్క మొహం పెట్టాడు

"ఛీ, వెళ్ళి వాళ్ళింట్లో పెట్టేసిరా ఛీ!"

ఉద్దండు లేచి ఇంటి వాళ్ళ వంటింటి గుమ్మం వైపు నాలుగడుగు లేసాడు ఇంటాయన తలుపు తెరిచాడు నవ్వుతూ అన్నాడు "గారె తీసి కెళ్ళావా! నిన్ను తాడుతో కట్టేస్తానుండు!"

ఉద్దండు నిలబడి పోయాడు పౌరుషంగా అన్నాడు "నాకోసం కాదు మా అమ్మ పాలు ఎక్కడో పెట్టింది పిల్లికి ఆకలేస్తే గారెట్టాను ఎందుకు తిన్లేదు? గీరేసింది, ఇదిగో ఇక్కడా, ఇక్కడా! దొంగ పిల్లి! దాన్ని కట్టెయ్యండి!"

'పోన్లే నువ్వు తినెయ్ ఆ గారె

"తినను దాన్ని కట్టెయ్యండి ముందర!"

ముసలాయన నవ్వాడు "అదీ నీలాంటిదే రౌడీది!"

ఉద్దండులో పౌరుషమూ, కోపమూ కల గలిసి పోయాయి మొహం ఎర్రబడి పోయింది గారెని విస్సిరి నేలకేసి కొట్టాడు, అరిచాడు "నేను రౌడీని కాదు అదే రౌడీ! మీరే రౌడీ!"

చటుక్కున శకుంతల అంది "ఆఁయ్, అమ్మో! తాతగార్ని అనకూడదు! ఇంట్లోకి రా, మందు రాస్తాను ఇంకా నయం, కన్ను పోవాల్సింది, లేచిన వేళ-మంచిది!" – చెయ్యి పట్టుకుని లాగబోయింది

"రాను! రౌడీ తాతగారు! రౌడీ తాతగారు!" – గర్జిగా అరిచాడు కదల్లేదు, మొరాయించాడు, ఉద్దండు


శకుంతల వాడి వీపు మీద ఒక్క చరుపు చరిచింది వాడు బావురు మన్నాడు

ముసలాయన, "అరెరె, ఎందు క్కొట్టావమ్మా! తొందర పడ్డావు! వాడిది నిష్కల్మషమైన మనస్సు! దాన్ని అర్థం చేసుకోవల్సింది మనం!" అన్నాడు

"లేకపోతే ఏం చెయ్యనండీ బాబాయిగారూ, మరీ లక్ష్యం లేకుండా పోతోంది ఇప్పుడీ పిచ్చి కూతలేంటి చెప్పండి! ఇట్లాంటివి రోజుకు ఎన్నో! అబ్బబ్బ ప్రాణం పిండేస్తున్నాడు!" – ఈ మాట పూర్తయ్యే లోపలే శకుంతలకి దుఃఖం పొర్లొచ్చింది పిల్లాణ్ణి ఎత్తుకుని గుండెల కదుముకుంటూ పరుగెత్తు-కుంటూ లోపలి కెళ్ళి పోయి తలుపేసుకుంది!

*　　　*　　　*

శకుంతల రోజూ పొద్దున్నే పిల్లాడికి నీళ్ళు పోసాక బట్టలు తొడిగి దేవుడి పటాల ముందు నుంచో బెట్టి నమస్కారం పెట్టిస్తుంది



- ఓ ఆదివారం మధ్యాహ్నం ఉద్దండు హడావిడిగా వచ్చాడు. వంటింట్లో బజ్జీలు వండుతున్న తల్లి దగ్గరికి చేతులు వెనక్కి కట్టుకుని, ధీమాగా నుంచొని తీక్షణంగా అడిగాడు "నిజంగా ఆంజనేయులికి తోకుంటుందామ్మా?"

"తోకా? ఉంటుందమ్మా" అంది శకుంతల

వాడు వాకిలి గది దగ్గర కెళ్లాడు మెల్లిగా ధీమంతరావూ, అతని స్నేహితుడూ ఎదు రెదురుగా గాద్రెజ్ కుర్చీల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు ఆ స్నేహితుడు కట్టుకొచ్చింది పంచె, లాల్చీ

ఉద్దండు వెళ్లి, చేతులు వెనక్కు కట్టుకుని, మధ్య గుమ్మంలో నుంచున్నాడు ఆ స్నేహితుణ్ని పరిశీలనగా చూసాడు చూసి, చూసి, కదిలి, వాళ్లిద్దరి మధ్య నించీ వెళ్లి, అవతలి వైపున్న వీధి గుమ్మంలో నుంచున్నాడు అక్కడ్నించి పరిశీలించాడు సందులో కెళ్లాడు కిటికీ పక్కన్నుంచుని లోపలికి చూసాడు అట్లా కూడా లాభం లేదనుకున్నట్టున్నాడు మళ్ళీ గదిలో కొచ్చేసాడు ఆ స్నేహితుడి కుర్చీ వెనకాలే అటూ ఇటూ తారట్లాడటం మొదలెట్టాడు

అప్పటికి వాడు, తన తండ్రి దృష్టిలో పడ్డాడు

ధీమంతరావడిగాడు: "ఏమిట్రా నాన్నా, చూస్తున్నావు?"

చేతులు వెనక్కు కట్టుకు నుంచునే అన్నాడు ఉద్దండు "తోక"

"ఏంటీ?"

"తోక!"

ధీమంతరావు తికమక పడ్డాడు అన్నాడు "తోకా! తోక పెట్టుకుని ఆడుకున్నావా! ఇక్కడెక్కడా పడలేదే! సందులో పడేసుకున్నావేమో!"

ఆ స్నేహితుడు ఉద్దండు వైపు తిరిగి ప్రసన్నంగా ఇకిలించాడు (నవ్వాడు)

ఉద్దండు ఒక చేతి వేల్తో ఆ స్నేహితుణ్ని చూపిస్తూ "ఈయన తోక" అన్నాడు

ఆ స్నేహితుడు ఉలిక్కి పడ్డాడు చటుక్కున లేచి నుంచుని గోచీ సర్దుకున్నాడు ఉద్దండు కిందికి వంగి మరీ చూట్టం మొదలు పెట్టాడు అతను మరీ కంగారుగా అటూ ఇటూ చూస్తున్నాడు

ప్లేట్లల్లో బజ్జీలు తెచ్చిన శకుంతల, "ఏమిట్రా అది!" అంది

"ఈయన్ని, తోక" అన్నాడు ఉద్దండు

శకుంతలకి అర్థమయింది "ఛ, తప్పు! అట్లా అనకూడదు లోపలికి రా" అంది

"ఊహుఁ, తోక చూడాల్సిందే!"

"చెప్తుంటే నీక్కాదూ, వస్తావా రావా!" – శకుంతల చటుక్కున వాణ్ని దొరక పుచ్చుకుని ఎత్తుకుంది "ఇదేం తిక్కరా వెధవా! ఇందుకా అడిగావు! ఏమనుకోకండి ఆంజనేయు లన్నయ్యగారూ! మా వాడికి ఇదో తిక్క లెండి!"

ఉద్దండు మొహం పౌరుషంతో ఎర్రబడింది తల్లి బుజాలమీద దబ దబాగుద్దుతూ అన్నాడు నీకే

విదుర నీతి

చెట్టుకు చీడ పట్టి
శిధిలమై పోతుంటే
విత్తు ముందా చెట్టు ముందా అనే
తర్కం
నీకనవసరం!
సమస్యలు సహస్ర ఫణాలెత్తి
చావగొడుతున్నపుడు
విచక్షణాత్మకమైన
విదుర నీతి అవసరం!!

—వైదిశ్రీ

తిక్క రేడి తిక్క! పిచ్చి తిక్క! పిచ్చి పిచ్చి తిక్క!

శకుంతలకి సహనం చచ్చింది వాడి వీపుమీద ఒక్కటేసింది వాడు బావురు మన్నాడు

పిల్లాణ్ని భర్త ఒళ్లో కూర్చో బెట్టి శకుంతల దబ దబా వంటింట్లో కెళ్లిపోయింది, నోటికి కొంగు అడ్డం పెట్టుకుంటూ!

* * *

పది రోజులు గడిచాయి

విశ్వ హిందూ పరిషత్ సంస్థ వారు కార్తీక మాస సందర్భంగా గోపాదాల రేవు దగ్గరగా గోదావరి ఒడ్డున, పందిరి వేసి, ఉపన్యాసాల కార్యక్రమం ఏర్పాటు చేసారు అవతలి గట్టు నున్న రాజమండ్రి వైపు నుంచి కూడా జనాన్ని ఆకర్షిస్తోంది ఆ కార్యక్రమం పిల్లాణ్ని తన కూడా తీసి కెళ్లింది ఒక ఉపన్యాసానికి శకుంతల

ఇంటికి తిరిగొస్తుండగా ఉద్దండు అడిగాడు "సేవించటమంటే ఏంటి?"

శకుంతల చెప్పింది "అడిగినవన్నీ చేసి పెట్టటం పూజ చెయ్యటం అన్నమాట!"

"మరయితే ముష్టాళ్లని మనం పూజ్జెయ్యాలా? అదేనా ఆ తాతగారు చెబుతున్నది?"

"అవును మన దేశంలో ఎక్కువ మంది అన్నమూ, బట్టలూ లేనివాళ్లే కనక వాళ్లనే దేవుడు అనుకొని సేవించాలి డబ్బులూ, బట్టలూ, అన్నమూ – వాళ్లకి ఏం కావాలంటే అవ్వి మనం వాళ్లకివ్వాలి."

"ఇస్తే?"

"ఇస్తే శివుడు మనకి సాయం చేస్తాడు మనకి జ్వరం వచ్చినప్పుడు పోగొడతాడు"

"ఇవ్వకపోతే?"

"శివుడు మనకి సాయం చెయ్యడు మళ్లీ మన్ని కుక్కగానో, బల్లిగానో పుట్టిస్తాడు"

"భూకంపం పిల్లా! బాబోయ్!"

ఇంటి కొచ్చా రిద్దరూ

శకుంతల వంటింట్లో ఉండగా వాకిట్లోకి ముష్టి పిల్లాడొచ్చాడు "చలిగా ఉంది బాబూ, చిరుగుల చొక్కా ధర్మం చెయ్యండి బాబూ!" అన్నాడు


ఉద్దండు లోపల్నించి తన నడిపాత చొక్కా, గట్టిది, ఒకటి తెచ్చి వాడి కిచ్చాడు వాడు వెళ్లిపోతుండగా శకుంతల చూసి "ఏమిట్రా అది?" అంది,

ఉద్దండు చెప్పాడు

శకుంతల నోరు నొక్కుకుంది, అంది, "హోర్నీ నీ దానం మండా! గట్టి చొక్కా ఇచ్చుకుంటార్రా ఎవరైనా? నీ కెన్నున్నాయని అడిచ్చావురా! పోనీ నన్నడక్క పోయావా? నీ కి తిక్క పోలేదన్న మాట!"

పౌరుషంగా అన్నాడు ఉద్దండు "ని కే తిక్క! ఇవ్వకపోతే దేవుడి కోపం వస్తుందన్నావుగా మరి!"

"ఆఁ, ఇచ్చావులే మహా గొప్పదానం!



ఇంకెప్పుడూ చెప్పకుండా చెయ్యకు ఇట్లాంటి త్రాష్టప్పని!'

ఆఁ త్రాష్ట పని త్రాష్ట ప్పని! – గొణుక్కున్నాడు ఉద్దండు!

శకుంతల పచ్చడి నూరటానికి దొడ్లోకెళ్లింది గబగబా వంటింట్లో కొచ్చాడు ఉద్దండు శివుడి పటం ముందు నుంచున్నాడు చూసి, చూసి దాన్ని తీసి ఎత్తి నేల కేసి కొట్టాడు ఫ్రేముతో సహా అది ముక్కలయింది!

శకుంతల వచ్చి చూసింది అంది హార్ని వెదవా! ఎంత పని చేసావురా! ఇట్లాంటి బుద్ధులు పుడుతున్నాయేంరా నీకు! ఎందుకు చేసా వీ పని!

ముష్టాడిని సేవించానుగా, మరి తిట్టించాడెందుకు? రౌడీ దేవుడు! పిప్పిప్పీ దేవుడు! – ఉద్దండు ఇంకో ఫోటో గోడంచి తియ్యబోయాడు తల్లి అడ్డగించింది వాడు పెనుగులాడాడు అది కింద పడింది, అద్దం ముక్కలయ్యింది

శకుంతల తీక్షణంగా చూసింది వాడ్ని రెండు గుద్దులు గుద్దింది ఏడుస్తూ వాడు వాకిట్లోకెళ్లిపోయాడు

*   *   *

ధీమంతరావుంటున్న వాటా వైపు ప్రహరీ కింద ఖాళీ స్థలం ఉంది కుర్రాళ్లు కొంతమంది రోజూ వచ్చి క్రికెట్ ఆడుకోవటం మొదలెట్టారు ఉద్దండు శ్రద్ధగా వెళ్లి కూర్చుని, ఆ ఆట ఆడే తీరు గమనించాడు

ఓరోజు సాయంత్రం ఉద్దండు స్వంతంగా బౌలింగు ప్రాక్టీసు చెయ్యబోయి మందార చెట్టు వైపు గురి చూసి రాయి విసిరాడు పని మనిషి రాలేదని విసుక్కుంటూ నూతి పళ్లెంలో కూర్చుని ఈసురోమని అంట్లు తోముకుంటోంది, శకుంతల ఆ రాయొచ్చి ఆమె నడి నెత్తిన రపీమని తగిలింది! ప్రాణం అర్ధంటి పోయింది ఆమెకి! కాస్సేపటికి తేరుకుంది దూరంగా బిత్తరపోయి చూస్తూ నుంచునున్న పిల్లాణ్ని దొరక పుచ్చుకుని, తన సత్తువంతా కూడదీసుకుని దబా దబామని బాదేసింది ఎక్కడ తగిలిందో ఎంత తగిలిందో కూడ చూసే ఓపిక లేక పోయిం దామెకి!

రాత్రికి ధీమంతరావు ఇంటి కొచ్చేసరికి జ్వరం తగిలి ఉద్దండు మగతగా పడున్నాడు భర్తకి ఏదో ఇంత ఉడికించి పెట్టి తానేదో, కతికి, అన్నం తిన్నాననిపించింది, శకుంతల రాత్రి పదయ్యేసరికి నూట మూడు జ్వరంతో ఉద్దండు పొగలూ సెగలూ కక్కుతున్నాడు!

ధీమంతరావు డాక్టర్ని ఎలుచు కొచ్చాడు కణతలూ గవదలూ వాచాయి

ఆటల్లో కొట్టుకున్నట్టున్నారు పిల్లలు కంగారు పడకండి జ్వరం తగ్గటానికి యిస్తున్నాను తగ్గిపోతుంది ఈ రాత్రి గడవ నివ్వండి పొద్దున్నే చూడొచ్చు" అని ఇంజెక్షనిచ్చి వెళ్ళిపోయాడు

మగతలో ఉద్దండు కలవరింతలు మొదలు పెట్టాడు "ఇంకెప్పుడూ విసర్నే, అమ్మా! కొట్టకే, నన్ను

నేనేం చెయ్యనే, చెప్పవే అమ్మా !

కొట్టకే! గారె పెడితే ఎందు గ్గీరాలి రౌడీ పిల్లి! ఆంజనేయులికి తోకలేదు నువ్వంతా పిచ్చి మాటలు! ఏమీ చెయ్యద్దంటే నేనేం చెయ్యనే అమ్మా! చెప్పవే! నువ్వే రౌడీ! నువ్వే తిక్క! నన్నేం చెయ్యమంటావే! నేనేం చెయ్యనే, నేనేం చెయ్యనే చెప్పవే! – ఒక రాత్రి వేళ దాకా ఉద్దండు ఇట్లా పలవరిస్తూనే ఉన్నాడు

శకుంతల పిల్లాణ్ణి కావిలించుకొని గుండెలవిసి పోయేలాగా ఏడ్చింది ఏవండీ, ఈ రాత్రి గడవ నివ్వమన్నాడు డాక్టరు అంటే నా బాబు నాకు దక్కడా? ఇక్కడితో ఇహ ఈ ఋణం కూడా తీరిపోయిందా! ఏవండీ నే నిప్పటికే సహం చచ్చున్నానండీ! ఇద్దరు వెధవల్ని మోసీ మోసీ నాలుగేళ్ళూ రేండేళ్ళూ పెంచీ పెంచీ, తీరిగ్గా తీసికెళ్ళి వల్లకాటికి అప్పజెప్పేసానండీ! ఇహ మరి అప్పజెప్పే ఓపిక లేదండీ! ఈ అప్పగింతల్తో మనస్సు గుల్లయింది దాంతో ఒళ్ళు గుల్లయింది! ఈ మూడో నలుసును కూడా ఎగరేసుకు పోతాడా పాపిష్టి దేవుడు? సరే నన్నూ తీసికు వెళ్లమనండి! డాక్టర్ని తీసుకొచ్చి నా కింజెక్షనిప్పించరూ, బాబుతో బాటు నేనూ పోతాను వాడు లేకపోతే నేను బతకలేనండీ! ప్రతి ముదనష్టం వెధవా అట్టే వచ్చి ఇట్టే ఎగిరి పోతున్నాడు ఒక్కణ్ణి కూడా దక్కించుకోలేని ఈ వెదవ బతుకు ఎందుకండీ, కాల్చనా! పాపిష్టిదాన్ని చేతులారా చావగొట్టుకున్నాను ఈ చేతులమీద వాతలు పెట్టండీ ప్లీజ్! ఏవండీ, కసితో కొట్టలేదండీ! ఒంట్లో ఓపిక చస్తోంది వాడి అల్లరి భరించలేక పోతున్నానంతే, నమ్మరూ? నా బాబు నాకు దక్కుతాడా? మామూలుగా తెల్లారుతుందా? నేను లక్ష వత్తి మొక్కుకున్నాను మీరు అభిషేకాలు మొక్కుకోండీ ఏవండీ

ధీమంతరావుకి పసివాడి విషయం కన్నా, భార్య విషయం ముఖ్యమనిపించింది ఆమెని ఒళ్లోకి తీసుకుంటూ అన్నాడు ఛ ఛ, చిటికెలో జ్వరం తగ్గిపోతుందన్నాడు డాక్టరు పొద్దున్నే మళ్లీ వస్తానన్నాడు, అదీ దానర్థం మనబాబు హాయిగా లేచి తిరుగుతాడు తెల్లారగానే గతంలాగే బవిష్యత్తు కూడా ఉంటుందనుకోవటం, భగవంతుణ్ణి అవమానించటమే తెలుసా? ఒక రకంగా అది పాపం కూడా! కావాలని మళ్లీ పాపం చెయ్యకూడదు కదా! నా మాట నమ్ము! హాయిగా తెల్లారుతుంది! పడుకో నేనూ, బాబాయిగారూ మేల్కొని ఉంటాంలే!

రాత్రి రెండు గంటలకి ఉద్దండుకి జ్వరం తగ్గుముఖం పట్టింది పేలాపనలు వచ్చినవి వచ్చినట్టే పోయాయి అదే సమయానికి బలానికి మందేసుకో

అంటూ మత్తు బిళ్ల ఒకటి భార్య చేత మింగించాడు ధీమంతరావు పిల్లాడితో బాటు తల్లి కూడా నిద్రలోకి జారుకుంది

తెల్లారి నిద్ర మెలకువ వస్తూనే శకుంతల పిల్లాణ్ని దగ్గరికి తీసుకుంది వాడు కళ్లు తెరిచి మంచి నీళ్ళు అన్నాడు శకుంతల మనస్సు కుదుట పడింది

డాక్టరొచ్చి చూసాడు ఏం భయం లేదు పిల్లాడి మనస్సు గాయపడిందేమోనని నా అనుమానం ఇహనుంచీ జాగ్రత్త పడండి అని బిళ్లలు రాసిచ్చి వెళ్ళిపోయాడు

*   *   *

నాలుగు మెతుకులు తినొచ్చి పిల్లాడి పక్క కూర్చున్నారు దంపతులు ధీమంతరావన్నాడు

గత రెణ్నెల్లుగా నా క్యాపుల గొల్లో పడి పిల్లాడి మనస్సు బహుముఖంగా ఎట్లా ఎదుగుతోందో గమనించని పొరబాటు నాది! నాకు చెప్పని పొరబాటు నీది! పోన్లే ఇప్పుడయినా జరిగినవన్ని వివరంగా చెప్పావు నువ్వు చెప్పిన వాటిని బట్టి నువ్వెప్పుడూ వాడికి, అది చెయ్యొద్దు ఇది ముట్టుకోవద్దు, అది తప్పు, ఇది పాపం – అనే నిషేదాలే చెప్పావని అర్థమవుతోంది అవునా? ఇకనుంచీ ఈ రకమైన నిషేదాల పెంపకం – నెగెటివ్ బ్రింగప్ – మానెయ్యాలి మనం ఏది ఒప్పో ఏది మంచో, ఏది ఎక్కువ ఆనందమో అది మనమేచేసి వాడికి చూపించాలి వాడిచేతికి ఎప్పుడూ ఏదో పని కల్పించాలి వాడేదయినా తప్పుపని చేస్తుంటే దాన్ని మొత్తంగా ఆపించే ప్రయత్నం మనం చెయ్యకుండా అల్లాకాదు నానా ఇల్లా అని వాణ్ణి మళ్లించాలి ఇట్లా మళ్లించటానికి వీలుగా ఉండే కార్యక్రమాల్ని అవసరమనుకుంటే లిస్టు రాసుకో ఈ కాలెండరు మీద ఇదంతా తేలికని నేనను కాని కొంతకాలం శ్రమపడి ఈ రకమైన పెంపకం అలవాటు చేసుకుంటే ఆపైన వాడివలన మనకి నిత్యమూ ఇంట్లో పున్నమి వెన్నెలే! నీ ఆరోగ్యం కూడా మెరుగవుతుంది! ఈ అయిడియా నాకెల్లా వచ్చిందో తెలుసా?

చెప్పండి! అంది శకుంతల

నేను చెప్పటమేంటి, వాడే చెప్తున్నాడు సన్నాసి నేనేం చెయ్యనే, చెప్పవే, అమ్మా! అని రాత్రివాడు అదే పనిగా కలవరించాడు గమనించలేదా? అంటే అది వాడి గుండెలోతుల్లో ఉన్న క్షోభన్నమాట! ఇంత ఆగడం జరిగితేనేగాని, తన ఆవేదన్ని బయటికి చెప్పుకోలేక పోయాడు పిచ్చి పిల్లడు! ఇట్లా చేద్దామంటావా?

"ఇంకా అనుమానం కూడానా! మీ రెట్లా అంటే అట్లాగ! నాకు బాబో కన్నూ, మీరో కన్నూ నండి! – నిద్రపోతున్న ఉద్దండుని తల ఒళ్లోకి తీసుకుని, తన తలని భర్త ఒళ్లో పెట్టింది శకుంతల ఆఖరుసారిగా తన ఆవేదన్ని ఏడుపు రూపంలో భళ్ళున కక్కేసింది □

సీరియల్గా

దేదీప్య

కంచుమర్తి వెంకటేశ్వరరావు

17

(గత సంచిక తరువాయి)

శివప్రసాద్ కారును పార్కింగ్ దగ్గర ఆపి ప్లాట్‌ఫారం టికెట్ తీసుకుని స్టేషన్‌లోకి వెళ్ళాడు. ప్లాట్‌ఫారం సందడిగా ఉంది ఊరి వెళ్ళేవారితో, వాళ్ళకు సెండాఫ్ ఇవ్వడానికివచ్చిన వారితో కళకళలాడుతుంది చాలా మంది హుషారుగా ప్లాట్‌ఫారం పొడవును కొలుస్తున్నారు.

"పది నిముషాల్లో హైదరాబాద్—వాల్తేరు గోధావరి ఎక్స్‌ప్రెస్ రెండవ నంబరు ప్లాటుఫారంకు రానున్నది."

ఎనౌన్స్ వినబడడంతో కలకలం మరింత ఎక్కువైంది.

రైలు నెమ్మదినెమ్మదిగా వచ్చి ఆగింది.

శివప్రసాద్ ఫస్టుక్లాసు కంపార్టు వైపు నడిచాడు.

"బావా "

శిల్ప పిలుపుకు అటు తిరిగాడు

కంపార్టుమెంటులోంచి సూట్ కేస్ పట్టుకుని దిగుతోంది శిల్ప

"హలో శిల్పా"

సూట్‌కేస్ అందుకున్నాడు

ఇద్దరూ బయటికి వచ్చారు.

"ప్రయాణం బాగా జరిగిందా."

"హాయిగా రాత్రి నిద్రపట్టేసింది "

" . . "

"ఏమిటి చాలా మారిపోయావు" అంది శిల్ప

"ఆ ప్రశ్న నేను వేయాలి."

"నువ్వు మాట్లాడవనే నేను మాట్లాడుతున్నాను అసలు నువ్వు ఆంధ్రదేశంలోనే ఉన్నావా . అమెరికాలో ఉన్నావా "

"నీ కెందుకంత అనుమానం వచ్చింది "

శివప్రసాద్ నవ్వుతూ అడిగాడు

"కాకపోతే ఏమిటి · నిన్ను రమ్మని మా డాడీ ఎన్ని లెటర్లు వ్రాసినా సెలవు లేదు, బిజీ అంటూ పెద్ద ఫోజులు పెడుతూ జవాబులు వ్రాస్తున్నావు కానీ ఒకసారీ రాలేదు డాడీ, మమ్మీ నీ గురించి ఒకటే కలవరింత. ఒక విషయం అడగనా."

"అడుగు"

"నీకు ఓటు హక్కు ఉందా."

"ఎందుకులేదు"

"ఓటు వేసావా"

"వేసాను"

"ఓటు వేస్తే హైద్రాబాదు ఒక్కసారి రావాలని లేదా. అసెంబ్లీ చూడాలని లేదా ? అసెంబ్లీలో, నువ్వు ఎవరికి ఓటు వేసి గెలిపించావో అతను చేతులెత్తుతున్నాడో, వేలిముద్రలు వేస్తున్నాడో, ఫేను క్రింద నిద్రపోతున్నాడో, ప్రశ్నలు వేస్తున్నాడో, జవాబు చెప్పక తప్పుకుంటున్నాడో అసలు ఏంచేస్తున్నాడో పరిశీలించవలసిన అవసరంలేదా మాకోసం రానక్కరలేదు."

శిల్ప మాటలకు రోడ్డంట నవ్వుతూనే ఉన్నాడు.

"శిల్పా నువ్వు మెడిసిన్ చదవకుండా రాజకీయాల్లో దిగకూడదు. మంత్రివైపోతావు."

"ఎందుకు నీకు ప్రమోషను వస్తుందనా ఆశ" అంది శిల్ప నవ్వుతూ

ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తుంటుంది అందరినీ.

అది శిల్ప ప్రత్యేకత

కారు ఇంటి ముందు ఆగింది వారికోసమే ఎదురుచూస్తున్నట్లుగా సుస్మిత బయట నిలబడి ఉంది.

"అమ్మా శిల్పా బాగున్నావా"

"అఁ అంతా బాగానే ఉన్నారు. అదేమిటి వదినా నల్లబడిపోయావు నిన్ను అడవిలో ఉంచినందుకు అన్నయ్యను తిట్టాలి."

శివప్రసాద్, సుస్మిత నవ్వుకున్నారు

అక్కడకు వచ్చిన శిరీషను ఎత్తుకుంది శిల్ప

శిల్పను తీసుకుని స్కూలుకెళ్ళాడు శివప్రసాద్.

భోజనాలయ్యాక రెస్ట్ తీసుకుంటాననిచెప్పి గదిలోకి వెళ్ళింది శిల్ప.

సాయంత్రం లేచి స్నానం చేసి బయట కూర్చుంది శిల్ప. సుస్మిత టిఫిను టేబిలుమీద పెట్టింది.

"ఏమిటి విశేషాలు."

"ఏముంది. ఉదయం లేవడం, తినడం, భుజాన తెల్లకోటు తగిలించుకోవడం, కాలేజీకి వెళ్ళడం, శవాలు కోయడం."

"శవాలు ఎలా కోస్తున్నావు ఆ మాట వింటుంటేనే నాకు భయంగా ఉంది."

"మరి మొదట్లో అందరూ భయపడతారు. శవం దగ్గరకు వెళ్ళాలంటే వణుకు. ఒక్కసారి మా స్నేహితురాలు శవం ముట్టుకోగానే మూర్ఛపోయింది నెమ్మది నెమ్మదిగా అలవాటు పడ్డాం."

"తల్లీ శవాలసంగతి అవు చదువైతే ఏం చేస్తావు "

అసలు విషయానికి వచ్చింది సుస్మిత

"వెరీ సింపుల్ ఈ సంవత్సరంతో చదువుకు గుడ్‌బై. డిగ్రీ వచ్చింతర్వాత ప్రాక్టీసు తర్వాత నవీన్‌తో పెళ్ళి "

జరిగిన కథ—5 : బలరాం, పార్వతమ్మల రెండవ కూతురు దేదీప్య. స్కూల్లో, అక్క పోలికలతో ఉన్న పాపను చూస్తుంది దేదీప్య. ఏడేళ్ళ క్రిందట ఇల్లువదిలిన అక్క అవంతిని గురించి తెలుసుకోవాలనే ఆశతో శిరీషకు ట్యూషన్ చెప్పను అంగీకరిస్తుందామె. శిరీష అవంతి కూతురా ! కాదా ! అని తెలుసుకోవాలని తహతహలాడుతోంది దేదీప్య. స్నేహితురాలు సరళతో సినిమాకెళ్ళిన దేదీప్యకు సినిమా హాల్లో, శిరీష, శివప్రసాద్‌లు కలుస్తారు. శిరీష తల్లి పేరు ప్రతిమ అని తెలుసుకున్న దేదీప్య అయోమయంలో పడుతుంది. సరళ తన కథను దేదీప్యకు చెప్పసాగింది. చిన్నతనంలోనే సరళకు ఆమె బావ రాఘవతో వివాహం జరిగింది. బావకు తనంటే ఇష్టం లేదని తెలుసుకొన్న సరళ కుమిలిపోతుంది. సరళ తన కథంతా దేదీప్యకు చెప్పి తన భర్త ఫొటో చూపించింది. తన మేనమావ కూతురు శిల్ప వస్తోందని తెలుసుకొన్న శివప్రసాద్ మనసంతా గందరగోళం అవుతుంది.

అనేసి నాలిక్కరుచుకుంది శిల్ప

సుస్మిత ఆశ్చర్యపోయింది

''నవీన్‌తో పెళ్ళా .నవీన్ ఎవరు ? ''

అలా అనుకుంటూనే సుస్మిత నోట్లోంచి 'నవీన్' అన్న మాట అప్రయత్నంగా బయటకు వచ్చేసింది శిల్ప మాట్లాడలేదు. ఆ ప్రసక్తి సుస్మిత కూడా మళ్ళీ అడగలేదు.

ఇంతలో బయట ఆగిన కారులోంచి శిరీష, దేదీప్య దిగారు దేదీప్యను శిల్పకు పరిచయం చేసింది దేదీప్య పావుగంట మాట్లాడి శిరీషను ఆయా తీసుకురావడంతో లెసన్స్ ప్రారంభించింది.

శిల్ప దేదీప్యను పరీక్షగా చూసింది చూపరులను ఆకర్షించే అందం ఆమెది అని అనుకోకుండా ఉండలేకపోయింది

ఓ గంట తర్వాత వస్తానని చెప్పి లేచింది దేదీప్య.

''అదేమిటె అందరం కలిసి సినిమాకు వెళదామని బావ టికెట్లు రిజర్వేషన్ చేయించి వచ్చాడు మీరు తప్పకుండా రావాలి'' అంది శిల్ప

''సారీ ఈ మధ్య ఇంటికి వెళ్లడం లేటవుతుంది అమ్మా నాన్న ఖంగారుపడుతున్నారు మరోసారి తప్పకుండా వస్తాను'' అని చెప్పి సుస్మిత ఎంత చెప్పినా వినకుండా బయటకు వచ్చేసింది దేదీప్య

18

స్కూలుకు తయారవుతున్న దేదీప్య ఇల్లంతా హడావిడా తిరుగుతున్న తల్లితండ్రులను చూసింది. ఏమిటో విశేషం అనుకుంది. పార్వతమ్మ దేదీప్య సందేహాన్ని నివృత్తి చేసింది.

''దేదీప్యా, సాయంత్రం స్కూలు నుండి ఒక గంట ముందుగా రావమ్మా నిన్ను చూడ్డానికి విజయనగరం నుండి వస్తున్నారు''

దేదీప్య మరి మాట్లాడలేదు అలాగేనని చెప్పి స్కూలుకు బయలుదేరింది స్కూలుకు వెళ్లిందేగాని ఆలోచనలన్నీ సాయంత్రం గురించే.

తనను చూడ్డానికి వస్తారు.

వాళ్లకిష్టమైతే .

తను ఈ పెళ్లికి ఒప్పుకోవాలా వద్దా..

కళ్లల్లో శివప్రసాద్ మెదిలాడు.

అతని నవ్వులు, మాటలు కళ్ళముందు మెదిలాయి.

అతన్ని ప్రేమిస్తున్నావా ..

మనసు అవునని చెబుతున్నా నిర్ధారించుకోలేకపోతుంది అతనితో తనెందుకు ఫ్రీగా మాట్లాడలేకపోతోంది అతన్ని ప్రేమిస్తున్నానని మనసెందుకు అతనివైపు పరుగులు తీస్తుంది

ఇదంతా తన భ్రమేనా

అక్క గుర్తొచ్చింది.

పెద్ద కూతురు దూరమైందని తల్లిదండ్రులు ఎంత బాధపడుతున్నారో తెలుసు కూతుళ్ళకు మంచి సంబంధాలు చూసి పెళ్ళిళ్ళు చెయ్యాలని ఏ తల్లిదండ్రులు ఆశపడరు, కానీ జరగకుండా ప్రేమ ప్రేమంటూ వాళ్ళకు దూరమైతే ఆ హృదయాలు ఎంతఘోషిస్తాయో కూడా తెలుసు. అక్క అలా అందరికి అన్యాయం చేసి వెళ్ళి పోయినందుకు ఆ బాధ నుండి ఇంకా అమ్మా, నాన్న తేరుకోలేదు. ఈ స్థితిలో తను కూడా అలా ప్రవర్తిస్తే వాళ్ళేమవుతారు ఎలా జరిగేది అలా జరుగుతుంది. ఇప్పుడు మాత్రం వాళ్ళకు సంతోషం కలిగించేలా ప్రవర్తించాలి అనుకుంది దేదీప్య

మధ్యాహ్నం పర్మిషను తీసుకుని ఇంటికి వచ్చింది

అప్పటికే ఇల్లంతా సందడిగా ఉంది.

పార్వతమ్మ కంగారు పెట్టింది తయారవ్వమని

దేదీప్య మాట్లాడకుండా స్నానం చేసి చీర కోసం పెట్టె తీసింది


గులాబీ రంగు చీర

అది శివప్రసాద్ ఇచ్చినది

శివప్రసాద్ మాటలు గుర్తొచ్చాయి

ఆ చీర పెట్టెలో ఉంచేయడానికి మరోచీర తీసుకుందేగాని ఏదో ఆలోచించి ఆ చీరే కట్టుకుంది.

బయటకు వచ్చింది వరండా గదిలో నలుగురు కూర్చుని ఉన్నారు అబ్బాయి. తల్లిదండ్రులు . ఆడపడుచు



పార్వతమ్మ టిఫిన్లు టేబిలుమీద ఉంచింది టిఫిన్లయ్యాక కాఫీలు తెచ్చింది ఆ పని అయిన తర్వాత ప్రశ్నలకు దిగారు

''అమ్మాయి ఎంత సంపాదిస్తుందేమిటి ''

అబ్బాయి తల్లి సంభాషణ అలా ప్రారంభించింది.

ఒళ్ళు మండిపోయింది దేదీప్యకు

"అయినా మా ఇంటా వంటా లేవు అమ్మాయిలు ఉద్యోగాలు చేయడం అందుచేత పెళ్లవగానే ఉద్యోగం మానెయ్యాలి"

ఆవిడ ధోరణి ఏమిటో అర్థం కావటంలేదు బలరాం, పార్వతమ్మలకు దేదీప్యకు అక్కడ నుండి లేచి లోపలకు వెళ్లపోదామన్నంత చిరాకు వచ్చింది అయినా తమాయించుకుని కూర్చుంది అప్పుడే పెళ్ళయినట్లు, కాపరానికి వాళ్ళింటికి తీసుకెళ్లినట్లు ఇప్పుడే అధికారం చెలాయిస్తోంది ఆజ్ఞాపిస్తోంది నిజంగా పెళ్ళయితే రోజూ చంపుకుతింటుందేమో!

"ఇక నువ్వు లోపలకు వెళ్లమ్మా మిగిలిన విషయాలు పెద్దలం మాట్లాడుకుంటాం"

అన్నీ ఆవిడే మాట్లాడుతుంది. మగాళ్ళిద్దరూ మూగవాళ్ళలా కూర్చున్నారు ఇదంతా చూస్తుంటే ఇంటి పెత్తనమంతా ఆవిడిదేమోననిపిస్తుంది అబ్బాయి పరవాలేదు. కానీ తల్లి చాటు బిడ్డ

దేదీప్య అక్కడనుండి గదిలోకి వచ్చేసింది. బయట నుండి వాళ్ల మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి

"అబ్బాయి రైల్వేలో ఉద్యోగించేస్తున్నాడు వెయ్యిరూపాయలకు పైగా సంపాదిస్తున్నాడు నలభై వేలు కట్నం, వెయ్యికి వందరూపాయలు ఆడపడుచు కట్నం, ఇంకా మిగిలిన లాంఛనాలు ఎలాగూ ఉండేవే."

అబ్బాయి తల్లి అలా అనగానే గుండెల్లో బాంబులు పేలినట్లనిపించింది బలరాం, పార్వతమ్మలకు.

"చూడండీ, ధరలు పెరుగుతున్న ఈ రోజుల్లో కట్నం కూడా పెరుగుతుందని తెలుసు. కానీ మీరు మరీ అంత చెప్పడం మంచిది కాదేమోననిపిస్తుంది." నెమ్మదిగా అన్నాడు బలరాం.

గోడ టెలివిషన్!

పశ్చిమ జర్మనీలోని సీమెన్స్ సంస్థ ఒక ప్రత్యేక టెలివిజను తెరను తయారు చేసింది. ఈ తెరను మిగిలిన టెలివిజను రిసీవరు పెట్టె నుండి విడిగా వుంచవచ్చు. దీని మందం కేవలం ఆరు సెంటిమీటర్లు మాత్రమే. పైగా దీనిని కోరిన సైజులో తయారు చేసుకోవచ్చు. దీనిని ఒక చిత్రపటంలాగా గోడకు తగిలించుకోవచ్చు. ఏ గదిలోనైనా దీనిని అమర్చుకోవచ్చు. సీమెన్స్ సంస్థ మరో సంస్థతో కలిసి చదునుగా వుండే పిక్చరు ట్యూబును తయారు చేయడంతో ఇది సాధ్యమైంది. (గ్లోబర్)

దేదీప్య

"మంచిదో కాదో మాకు తెలుసు. అబ్బాయికి ఉద్యోగం, మా ఆస్తిపాస్తులు చూసయినా యాభై వేలుకు తక్కువ రాదు. అయినా తాహతుకు దగ్గ సంబంధమే వెళ్లమన్నారు పెద్దలు. ఏదో అమ్మాయి బాగుంటుందని వచ్చాం."

దేదీప్యకు ఒళ్లు మండిపోయింది.

వాళ్ల తాహతు చెప్పి ఇతరులను కించ పరుస్తారా వీళ్లు.

బయటకు వచ్చి చెడా మడా వాయించాలన్నంత కోపం వచ్చింది.

"మీ తాహతుకు తగకపోయినా మా అమ్మాయిని ఇష్టపడి మీరు వచ్చినందుకు సంతోషం. కట్నం విషయంలో మరో మెట్టు దిగితే సంతోషంగా ఒప్పుకుంటాం." అన్నాడు బలరాం నెమ్మదిగా.

"లేదండీ అసలు యాభై వేలు అడగాలనుకున్నాం. బేరాలు ఎందుకని ఒక్కసారే నలభై అని చెప్పేసాం. మీరు అంత ఇవ్వగలిగితే లెటరు వ్రాయండి" అబ్బాయి తండ్రి ఖచ్చితంగా చెప్పేసాడు.

ఈ వెయ్యిరూపాయల జీతగాడికి నలభై వేలు కావాలట. పైగా ఆడపడుచు లాంఛనం వెయ్యికి వందరూపాయలు అంటే నాలుగువేలు. ఇంకా ఇతర లాంఛనాలు. ఆ అబ్బాయి కాలరు పట్టుకుని తల వంచుకునేలా మగజాతిని దులిపెయ్యాలన్నంత ఆవేశం వచ్చింది దేదీప్యకు.

వాళ్లు వెళ్లిపోయారు. అమ్మా, నాన్న దిగాలుగు అలాగే కూర్చుండిపోవడం చూసి బయటకు వచ్చింది దేదీప్య.

"నాన్నా, అబ్బాయిల ధర ఇంతగా ఉందని ఆడపిల్లలం పుట్టి మీకు బరువుగా ఉన్నామని బాధపడుతున్నారా" ఆ క్షణంలో మగజాతి మీద విపరీతమైన అసహ్యం కలిగింది దేదీప్యకు

"చూడమ్మా ఆణిముత్యాల్లాంటి ఆడపిల్లలను చూసి గర్విస్తున్నానమ్మా. అయితే పెళ్ళిళ్ళు చెయలేని దౌర్భాగ్యస్థితికి బాధపడుతున్నాను. నా దేదీప్య రాజవంశంలో పుట్టవలసింది. ఈ గుమస్తా తండ్రికి పుట్టింది రాజాలాంటి సంబంధం చూడాలని ఉంది. కానీ ఈ తండ్రి అంత ఎత్తుకు ఎదగలేకపోతున్నాడు" అన్నాడు బలరాం బాధగా.

ఈ సంబంధం తప్పినందుకు ఆనందంగా ఉంది దేదీప్యకు.

ఆరోజుకు శివప్రసాద్ ఇంటికి వెళ్ళాలని పించలేదు.

పుస్తకం పట్టుకుని కూర్చుంది దేదీప్య

19

"దేదీప్య అతని కారులో రోజూ వెళ్ళి రావడం నాకు అనుమానంగా ఉంది" నిర్మల నెమ్మదిగా అంది.

"అతని కూతురుకు ట్యూషను చెప్పుతుందిగా."

"మనం చెప్పడంలేదా వాళ్ళ నాన్నలవెంట అన్నయ్యలతో కార్లలో, రిక్షాలలో తిరుగుతున్నామా. మన హద్దులలో మనం ఉండాలి. ఇంత వయసు వచ్చాక అలా ప్రవర్తిస్తే పెళ్ళి ఎలా జరుగుంది"

దేదీప్య శివప్రసాద్‌తో కార్లో తిరగడం అసూయగా ఉంది నిర్మలకు

"అతన్ని ప్రేమిస్తుందేమో" సంశయంగా అంది సరస్వతి.

"ప్రేమించడానికి పిల్లలతండ్రే దొరికాడా అయినా అతని భార్య చూస్తూ ఎలా ఓర్చుకుంటుందో."

"అతని భార్య లేదట. ఎక్కడుందో తెలీదట ఎవరికి. అందుకే దేదీప్య అతని వలలో పడింది."

"నిర్మలా, సరస్వతీ ప్లీజ్...దేదీప్య గురించి అంత చెడుగా మాట్లాడకండి. దేదీప్య మంచిది ఆమెకా ఉద్దేశ్యం లేదు."

సరళ ఆ ఇద్దరినీ వారించింది.

ఇటీవల బందరులో జోరా శర్మ మినీ కవిత "అలారమ్" గ్రంథావిష్కరణ ఉత్సవంలో ప్రసంగిస్తున్న రచయిత శర్మ, డా. మాదిరాజు రామలింగేశ్వరరావు, శ్రీ సొకుంచి రామం, శ్రీ పి. ఎస్. రాజు (డి. పి. ఆర్. ఓ) శ్రీ జ్యోశ్యుల సూర్యనారాయణమూర్తి (కృతి స్వీకర్త) శ్రీ మండలి బుద్ధప్రసాద్‌గార్లను చిత్రంలో చూడవచ్చు.



స్టాఫ్ రూంలోకి అడుగు పెడుతున్న దేదీప్యకు వాళ్ళ మాటలు వినబడ్డాయి అవమానంతో ‹‹దించుకుంది. దేదీప్య రావడంతో వాళ్ళు మాటలు ఆపి పుస్తకాలు పట్టుకుని క్లాసుల్లోకి జారుకున్నారు.

ఇలా వీళ్ళు ఎన్ని రోజుల నుండి అనుకుంటున్నారు...

తను ఏమైనా తప్పు చేస్తుందా...

''దేదీప్యా ''

అనునయంగా పిలిచింది సరళ.

దేదీప్య కళ్ళల్లోని నీళ్ళను చూసి చలించిపోయింది సరళ

''దేదీప్యా . వారి మాటలు పట్టించుకో వద్దు. అసూయలో అంటున్న మాటలే గానీ నీవు తప్పు చేస్తున్నావని కాదు నీ గురించి తప్పుగా అర్థం చేసుకునే ధైర్యం ఎవరికీలేదు టేకిట్ ఈజీ .''

అంది సరళ

ఇంతలో ప్యూను హెడ్మిస్ట్రెస్ రమ్మన్నారని దేదీప్యకు చెప్పడంతో కన్నీళ్ళుతుడుచుకుని లోపలకు వెళ్ళింది

''దేదీప్యా ఎచ్చే వారం స్కూలు ఏనివర్సిడే సెలబ్రేషన్సు చెయ్యాలి పిల్లలచేత ఆటల పోటీలు, చిన్న రూపకాలు కండక్టు చేయాలి. నువ్వు అన్నీ దగ్గరుండి చూడాలి. తెలుగు టీచర్ ప్రమద, నువ్వు, సరళ ముగ్గురూ ఇంట్రెస్టుగా పని చేయాలి'' అంది హెడ్ మిస్ట్రెస్

వెంట వెంటనే క్లాసులకు నోటీసు పంపించింది పోటీలలో పాల్గొనే పిల్లల పేర్లు ఇవ్వమని.

బయటకు వస్తూ ప్రమద ''దేదీప్యా పూలబాల అనే గేయ రూపకం పిల్లల చేత ప్రాక్టీసు చేయించాలి రేపు ఉదయం పిల్లలను సెలక్టు చేసి సాయంత్రం నుండే మన పాటల ప్రాక్టీసు, పిల్లలది మొదలు పెడదాం'' అంది

తేడా

నూటికి తొంభయి మార్కులు
తెచ్చుకుని ఫస్టున పాసైనవాడూ
నూటికి ముప్పయి మార్కులు
తెచ్చుకుని ఫెయిలయిన వాడూ
ఇద్దరూ విద్యార్థులే!
కాని చిక్కంతా ఎక్కడుందంటే
వారు పెద్దయ్యాకనే!
మొదటివాడు ప్రతిభతో
ఉద్యోగం సంపాదించుకుని
పాలించ బడతాడు!
రెండో వాడు రాజకీయాల్లో చేరి
ఏదో పార్టీ అభ్యర్థిగా
గెలిచి పాలిస్తాడు!!

—నారంశెట్టి ఉమామహేశ్వరరావు

దేదీప్య

దేదీప్య అలాగేనంది. ప్రతి సంవత్సరం ఏనివర్సిడే సెలబ్రేషన్సు ఘనంగా జరపడం ఆ స్కూలు అలవాటు. ఫంక్షనుకు పిల్లల పేరెంట్సును ఇన్వైట్ చేస్తారు. పోటీలలో బహుమతి పొందిన పిల్లలకు బహుమతులు ఇవ్వడంతోపాటు ఆ పిల్లల పేరెంట్సుకు కూడా గిఫ్టు ఇవ్వడం స్కూలు ప్రత్యేకత.

సాయంత్రం శివప్రసాద్ కారు వచ్చింది.

మధ్యాహ్నం స్టాఫ్ రూంలో నిర్మల, సరస్వతి అన్నమాటలు గుర్తుకు వచ్చాయి. ఈ వేళ నుండి అతని కారులో వెళ్ళకూడదు. కారులో రానని, నడిచి వస్తానని చెప్పేయ్యాలి.

శిరీష చేయి లాగిడంతో బలవంతంగా కారులో కూర్చుంది దేదీప్య.

''మీరు రేపటి నుండి కారులో స్కూలుకు రావొద్దు.''

అంది దేదీప్య.

''ఎందుకని''

''నాకిష్టంలేదు.''

శివప్రసాద్ గట్టిగా నవ్వేడు.

''చూడండి దేదీప్యగారూ ఇది నా కారు. నా కారులో మీ స్కూలుకు మా శిరీష కోసం వస్తున్నాను. రావొద్దు అని అనడానికి మీకు అధికారం లేదు.''

దేదీప్య గతుక్కుమంది.

అతన్ని రావొద్దు అనడానికి తనకేం అధికారం ఉంది ?

మీ కారులో నేను రాను అనబోయి అలా అనేసింది.

''నేను ఎవరికోసమైనా వస్తున్నట్లు మీకు అనుమానంగా ఉందా'' వ్యంగ్యంగా అడిగాడు శివప్రసాద్.

''నా గురించే వస్తున్నారు'' అని గట్టిగా అరవాలనుకుంది. కానీ ఆ పని చేయలేదు.

''క్షమించండి. రేపటి నుండి మీ ఇంటికి మీతో రాలేను నడిచో, రిక్షాలోనో వస్తాను. డ్రాప్ చేస్తానన్నమాట కూడా మీ నుండి రావడానికి వీల్లేదు. మీరు కారులో రమ్మన్న రోజున మీ ఇంటికి రాను.'' రోడ్డు వైపు చూస్తూ నెమ్మదిగా అంది దేదీప్య

శివప్రసాద్ ఆశ్చర్యపోయాడు దేదీప్యను చూసాడు.

దేదీప్య కళ్లల్లోంచి రాలిన రెండు కన్నీటి చుక్కలు అతని కళ్ల నుండి తప్పించుకోలేక పోయాయి

కారు ఇంటిదగ్గర ఆగేవరకు ఎవరూ మాట్లాడుకోలేదు

''ఏమటి విశేషం నిన్నంతా తమరు కనిపించలేదు.'' అడిగింది శిల్ప.

దేదీప్య కుర్చీలో కూర్చుంటూ పెళ్లి చూపుల విషయం చెప్పింది. ఎదురుగా ఉన్న సోఫాలో కూర్చున్న శివప్రసాద్ ముఖం పాలిపోవడం దేదీప్య గమనించకపోలేదు

''కంగ్రాట్యులేషన్స్'' అంది శిల్ప


''వద్దులెండి. ఆ సంబంధం బెడిసికొట్టింది'' అని అబ్బాయి తల్లి ప్రవర్తన చెప్పేసరికి సుస్మిత, శిల్ప అదేపనిగ నవ్వుకున్నారు

''అయితే నా కంగ్రాట్యులేషన్సు అటువంటి సంబంధం తప్పినందుకు, మీరు బయటపడినందుకు మార్చుకోండి.'' అంది శిల్ప నవ్వుతూ

శివప్రసాద్ అక్కడ నుండి లేచి మేడ మీదకు వెళ్లిపోయాడు.

శిరీషకు లెసన్స్ చెప్పి ఇంటికి వచ్చేసింది దేదీప్య

(ఇంకా వుంది)



ఆప్కో అందాల కలగలుపు
మీ సౌందర్యాలకు మేలుకొలుపు


ఆప్కో చేనేతలు


కంటికి కనపడని నిగూఢమైన మీ సౌందర్యాలు ఆప్కో చీర కట్టగానే బహిర్గతమవుతాయి. అందరి చూపులూ ఆకట్టుకుంటాయి. ఆప్కో చీరల హుందాతనం మీ అందాలకు మూలధనం. ఆప్కో ప్రతి చీర మీ కోసమే ఎదురు చూస్తూ వుంటుంది పలకరించండి! కట్టి పులకరించండి!



దీ ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటీవ్ సొసైటీ లిమిటెడ్
హైదరాబాద్ 500 029

kiron/apco/84 g2





కొత్త ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ

ఎస్. ఐ. ఆర్. – కర్నూలు

నా వయస్సు 18 సంవత్సరములు చిన్నప్పుడు తగిన శ్రద్ధ తీసుకోక పోవటంవల్ల పళ్ళు అన్నీ ముఖ్యంగా దంతాలు పుచ్చిపోయి కొన్ని గుల్లగాను, ముక్కలుగాను మిగిలాయి. సరిగా ఏదీ తినలేక పోతున్నాను.

★ మీరు నిపుణులైన దంత వైద్యులకి చూపించి వారి సలహా ప్రకారం బాగా పాడయి పోయిన దంతాలను తీసి వేయించటం మంచిది ఫిల్లింగ్ చేయటానికి వీలున్నదీ లేనిదీ వారు నిర్ణయించ వలసి ఉంటుంది

టి.ఎస్.ఆర్.కె. – సికింద్రాబాద్

పెసర పప్పు, శనగపప్పు తింటే పుండ్లు చీము పడతా-యని కొందరు డాక్టర్లు కూడా అంటుంటారు ఇది నిజమేనా?

★ చీము పట్టటానికి సూక్ష్మ క్రిముల ప్రవేశమేకారణం, ఈ సూక్ష్మ క్రిముల పెరుగుదలకి ప్రోటీన్లు సహాయం చేయగల అవకాశం ఉంటుంది, పై పప్పులలో ప్రోటీన్లు ఎక్కువ కాబట్టి చీము పట్టడానికి పరోక్షంగా సహాయకారి అని ఊహా గానం చేయవచ్చును ఇది నిరూపింపబడని విషయం.

జి. పి. వి. – మద్రాసు

నాకు తల నెప్పిగా ఉంది తలంటు స్నానం చేసే-టప్పుడు స్వస్తిక్ సీకాకాయ్ సబ్బు వాడుతున్నాను తల వెంట్రుకలు రాలిపోతున్నాయి తల నెప్పి వస్తూనే ఉంది

★ తల నెప్పికీ వెంట్రుకలు రాలటానికీ, వాడబడే సబ్బుకీ ఏ సంబంధమూ లేదు.

జట్టు రాలిపోవటానికి చాలా కారణాలు చెప్పబడుతున్నాయి వెంట్రుకల కుదుళ్ళలో రక్తస్రావం తగ్గటం, క్రిములు చేరటం, పోషకాహార లోపం వీటిలో కొన్ని. వంశ పారంపర్యంగా కొందరికి జుట్టు ఊడితే చాలా మందికి ఏ కారణం లేకుండానే జుట్టు ఊడుతుంది తల నెప్పికి నేత్ర వైద్యులను, న్యూరాలజిస్టులను కలవండి. ☐

ఇరుకున పడ్డ పోలీసులు

ఢిల్లీ కాశ్మీరి గేటు ప్రాంతంలో స్వరణ్‌సింగ్ అనే అతన్ని ఎవరో ఒకతను మోసగించి 22వేలు ఎత్తుకుపోతే, పోలీసులు ఇందర్‌సింగ్ అనే అతన్ని పట్టుకుని, నువ్వే చేసి వుంటావు తప్పు ఒప్పుకో అని నానా బాధలూ పెట్టి, చివరికాతని యింటి మీద పడి ఓ బంగారు ఉంగరం, ఓ నెక్లెసు, ఆడవారి బట్టలు కొన్ని 900 నగదు ఎత్తుకుపోయారట ఆనక అసలు దొంగ షేర్‌సింగ్ దొరికేక యీ పోలీసులు ఇరుకున పడ్డారట ఈ సందర్భంగా ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేటుగారు పోలీసు సబ్ ఇనస్పెక్టరు సత్య ప్రకాష్‌ను, అసిస్టెంట్ యస్ ఐ బిదానాధను ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్‌ను అరెస్టు చేసి విచారణ జరపాలని అంకక్షకు వొప్పుకున్నారట

బంగారు రేకు వైద్యం!

ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఆత్మకూరుకు చెందిన రషీద్ అనే వో లారీ డ్రయివరు కొన్నేళ్ళ క్రితం వో వ్యాధి నివారణార్థం వో భూత వైద్యుడి దగ్గరకు వెళ్తే ఆ వైద్యుడు రషీద్ పిక్కలో వో గాటు పెట్టి, వో బంగారు రేకు లోపలకు తోసి, పిక్కకు కట్టు కట్టాడట మొన్న నెల 24 వ తేదీన రషీదు ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలోకి వెళ్ళి వో డాక్టరుతో నా పిక్క కోసి, బంగారం తీసివ్వండి డబ్బు కావాలి అంటే ఆ డాక్టరిదో జోకనుకుని కడుపుబ్బ నవ్వబోయి, యీ కథ విని, ఆపరేషను చేసి ఆ బంగారు రేకు బయటకు తీసి యిచ్చాడట

కేశ సంపదలో ప్రథమ స్థానం!

మైసూరుకు చెందిన వీణ అనే ఆమె జుట్టు 6 అడుగుల ఎనిమిదిన్నర అంగుళాలుట ఆమె ఎత్తు 4 అడుగుల 8 అంగుళాలట ప్రపంచంలో కల్లా అతి





పొడవైన శిరోజాలు కల యువతిగా లెక్కలకు ఎక్కిన చైనా యువతి వాంగ్ లుయే క్వ్యాన్ శిరోజాలు ఆరడుగుల అరంగుళాలట అనగా ఆ చైనా యువతికి రెండో స్థానమే నన్నమాట – అంతేకదా!

గుర్తు తెలియని దుండగుని అఘాయిత్యం!

బొంబాయికి చెందిన అబ్దుల్ సత్తార్ అనే వో 30 ఏళ్ల వ్యాపారి మొన్న నెల 28 వ తేదీ కారులో తన మూడేళ్ల మోసిన్ అనే కొడుకు, చెల్లెలు 22 ఏళ్ల నిషాతో నూ కలసి కార్లో పోతూ వొరొలివద్ద ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కారాపాడట అప్పుడు వో చిన్న కుర్రాడు కారు వద్దకు వచ్చి లోపలకు చూసి ఒక్క తృటిలో వారిమీద ఓ డబ్బాడు ద్రావకం పోసి చటుక్కున పారిపోయాడట ఈ ద్రావకం పడి, ఆ ముగ్గురి ముఖాలు, వొళ్ళు కాలిపోయాయట ఆ పిల్లాడు ఎవరు ఎందుకిలా చేశాడు, ఎవరు చేయించారు అనే విషయాలలో పోలీసుకు సహాయం చేసిన వారికి తాను ఐదు వేలు యిస్తానని ఆ సత్తార్ ప్రకటించాడట

వట్టిపోతున్న కోలార్ గనులు

కర్ణాటక రాష్ట్రానికి చెందిన కోలారు బంగారు గనులలో గత శతాబ్దంగా బంగారం తీస్తూండడం వల్ల యిప్పుడు యీ బంగారం పరిమాణం తగ్గుతోందట ఈ లెక్కన పోతే యింకా 18 ఏళ్ళ కాలంలో యీ గని మూత పడుతుందని, అప్పటివరకూ పని చేయడం కూడా లాభదాయకం అవుతుందా అని విజ్ఞులు ఆశ్చర్యపోతున్నారట 1880 లో వో టన్నుకు 47 గ్రాముల బంగారం వచ్చేదట ఇపుడు టన్నుకు 5 35 గ్రాముల బంగారమే వస్తోందట 10 గ్రాముల బంగారం తీయడానికి 2159 రూపాయలు ఖర్చవుతోందట బంగారం 10 గ్రాముల వెల 1701 రూపాయలు కాగా ప్రతి గ్రాముకూ రూ 45 80 నష్టం అట ఈ గని ప్రపంచంలోకి అత్యధికమైన లోతున్న గనిట

పగతో హత్య!

ఆళ్లగడ్డ తాలూకా పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన 24 ఏళ్ల ఖాజా రహమద్ బేగ్ అనే అతను ఇంటి బయట నిద్ర పోతూండగా ఎవరో దుండగులొచ్చి అతన్ని చంపి, అడ్డు వచ్చిన తల్లిని, చెల్లిని గాయపరచి పారిపోయారట ఈ హత్యకు పాత పగలే కారణమని పోలీసు నమ్ముతోందట – అంతే కదా!

కాగితాల అంతర్ధానంలో అసలు రహస్యం!

కెనడాకు చెందిన మనిటోబా నగరంలో ఓ యువతిమణి రోజా లైబ్రరీలో కూర్చుని పెద్ద పెద్ద లావుపాటి పుస్తకాలు ఏరి తీసుకు పోయేదట తిరిగి తీసుకు వచ్చేటపుడవి సన్నగా వుండేవట లైబ్రరీ



అధికారు లామెను అటకాయించి నిజం విని కొయ్యబారి పోయారట డాక్టర్లామెను పరీక్షించి ఆమె శరీరంలో మెండాలే మెర్క్యూరీ అనే పదార్థం ఎక్కువుందని, తత్ఫలితంగా కాగితాలను తినాలని అనిపిస్తుందని అని, విరుగుడు వైద్య మారంభించారట

విందు భోజనం చేసి దుర్మరణాలు!

వరంగల్ జిల్లా మహబూబాబాద్‌కు 16 కిలోమీటర్ల దూరంలో వున్న కురవి శివారు రామచంద్రాపురంలో సెప్టెంబరు 27 న గుగులోత్ లింబా అనే వో గిరిజనుని కటుంబంలోని ఏడుగురూ కలసి విందు భోజనం చేసి, లింబా – అతని భార్యా పొలం పనికి వెళ్ళిపోయారట ఆనక లింబా తనకు వొళ్ళు తూలుతున్నట్టు, మైకంగా వుందన్నాడట అతని భార్య అతన్ని యింటికి చేరుస్తే అక్కడ మిగిలిన వారి స్థితీ అలానే వుందట అందర్నీ మహబూబాబాదు ఆసుపత్రిలో చేరిస్తే ఆ 50 ఏళ్ల లింబా, 28 ఏళ్ళ కొడుకు భీముడు, 13 ఏళ్ళ కూతురు జాబి, 10 ఏళ్ళ కూతురు సుగుణ చనిపోయారట మిగతా వారి స్థితీ అలానే వుందట □

సినిమా

మనుషులు రాముడ్ని అడుగడుగునా దుష్టుల నుండి తప్పిస్తుంటాయి ఈ చిత్రాన్ని హాలీవుడ్ చిత్రా స్థాయిలో నిర్మించడానికి డైరెక్టర్ కె ఎస్ ఆర్ దాస్ నిర్మాతలు పి బాబ్జీ జి సాంబశివరావులు తీసుకుంటున్న శ్రద్ధ ఇంతా అంతా కాదు కృష్ణ రాధ సత్యనారాయణ అంజలీదేవి ప్రభాకరరెడ్డి పద్మనాభం మిక్కిలినేని కాకినాడ శ్యామల హరి బాబు మాడా జయమోహన్ కె విజయ మమత అన్నపూర్ణ హేమసుందర్ కె కె శర్మ మాస్టర్ శ్రీకాంత్ పాత్రధారులు సత్యానంద్ సంభాషణలు సత్యం సంగీతం పుష్పాల గోపీకృష్ణ ఛాయ బండ్రెడ్డినరసింహా రావు సహదర్శకత్వం నాగరాజు శిల్పం డి వెంకటరత్నం కూర్పుతో ఈ చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెరపే కే ఎస్ దాస్ సెప్టెంబర్ 20నుంచి అక్టోబర్ 5 వరకూ ఊటీలోనూ మద్రాస్‌లోనూ మూడవ షెడ్యూల్‌ను ముగించాం అన్నారు

మిస్టర్ ఎక్స్

సోషియో సైంటిఫిక్ ఫాంటసీ చిత్రం అన్నారు ఎం రోసిరాజు ఈయన దర్శకత్వంలో జానో జీరావు అనంతకృష్ణ నిర్మించే మిస్టర్ ఎక్స్ చిత్రానికి



తెలుగులో తొలిసారిగా మరమనుషులు 'దొంగలుబాబోయ్ దొంగలు' చిత్రంలో

యూండీకి ప్రేక్షకుల నాడి బాగా తెలుసు చలనచిత్ర నిర్మాణంలో నూతన ఒరవడిని సృష్టించడంలో తనకు తానే సాటి అనిపించుకున్న వ్యక్తి ఆయన యూనిట్ ఏది చేసినా అందులో కొత్తదనం ఉంటుంది తెలుగులో ఓం ప్రథంగా ఒకేషెడ్యూల్‌లో ఒక చిత్రాన్ని పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది ఆ చిత్రం రక్త సంబంధం ఇదేమిటి మరీ విడ్డూరంగా ఉంది! మధ్యలో గేప్ లేకుండా ఒకే ఊపున చిత్రాన్ని ముగించడమేమిటి? అంటూ ఆ రోజుల్లో ముక్కు మీద వేలు వేసుకున్నవారు లేక పోలేదు ఆ చిత్రం హిట్ అవడంతో వాళ్లంతా మరింత చకితులయ్యారు అలాగే ఇటీవల వాహినీ స్టూడియోలో ఉన్న అన్ని ఫ్లోర్‌లూ త్రిమూర్తి అండ్ శశిరేఖా ఫిలింస్ వారి దొంగలు బాబోయ్ దొంగలు చిత్రం కోసం బుక్ చేయబడ్డాయన్న వార్త సినీ రంగంలో సంచలనం కలిగించింది ఒక సెట్‌లో షూటింగ్ మరో ఫ్లోర్‌లో బ్రహ్మాండమైన సెట్ నిర్మాణం ఇంకో సెట్‌లో నేత్ర పర్వ మొనర్చే రంగుల అలంకరణ ముగ్గులను గావించే మరో సెట్‌లో కృష్ణ రాధలపై జంట పాటను సరికొత్త పంథాలో చిత్రీకరించడానికి రెండు లక్షలకు పైగా అయిందని ఈ చిత్ర కథకుడు సమర్పకుడు యూండీ తెలియ జేయడంలో అత్యుక్తి ఏమీలేదనిపించింది రాముడు కృష్ణుడుగా కృష్ణ రెండు విలక్షణమైన పాత్రలను పోషిస్తున్నారు రాముడు ఎలెక్ట్రానిక్ జీనియస్ ఇతను రోబొట్స్ (మర మనుషుల)ను ఒక విచిత్రమైన కారును తయారు చేస్తాడు (ఈ కారును రూపొందించడానికి రెండు లక్షలకు పైగా అయిందని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం జయదేవ్ తెలిపారు) ఈ కారు రక రకాల డిజైన్లలో తయారైన 18 మర



దొంగలు బాబోయ్ దొంగలు


విశేషాలు

-జి. వి. జి.

సెప్టెంబర్ 5 న తొలిగీతం ధ్వని ముద్రితమైంది సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 20 వరకు ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తయ్యే ఈ చిత్రంలో శివకృష్ణ, శ్యామలగౌరి, రంగనాథ్, సంగీత, గొల్ల-పూడి, త్యాగరాజి, రాళ్ళపల్లి, వేలు, రమాప్రభ, పి జె శర్మ, విక్రమ్ పాల్గొంటారు మోదుకూరి జాన్సన్ మాటలు, సత్యం, పి ఎస్ ప్రకాష్ చాయ, మోహన్ రాజేందర్ శిల్పం, గౌతంరాజు కూర్పుతో ఎ దమయంతి, సి వి లక్ష్మి సహ నిర్మాతలు

కె. వాసు దర్శత్వంలో కె. సి. శేఖర్ సమర్పించే "గూఢచారి 555"

"అక్టోబర్ 15 నుంచి 31 వరకు జరిగే మలి-షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది," అన్నారు కె వాసు ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె రామ-చంద్రారావు నిర్మించే శ్రీ చక్ర ఫిలింస్ "గూఢచారి 555"మొదటి షెడ్యూల్ సెప్టెంబర్ 15 నుంచి 25 వరకు జరిగింది శివకృష్ణ, ముచ్చెర్ల అరుణ నాయకా నాయికులు పేరాల కథ, మాటలు రాశారు చక్రవర్తి సంగీతం, జయరాం ఛాయతో వుయ్యూరు రామకృష్ణ నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు పతాక సన్నివేశాలు గోవాలో చిత్రీకరింపబడతాయి



"అగ్గిరాజు"లో జయసుధ, కృష్ణంరాజు

కృష్ణ, రాధ- అంబిక, కృష్ణ



అమెరికాలో చికాగో ఫిలిమ్స్ తొలి చిత్రం

"పతాక సన్నివేశాలను చికాగో నగరానికి దగ్గరున్న ఎల్‌జిన్‌లో చిత్రీకరించినప్పుడు పది కార్లు ధ్వంస మయ్యాయి హాలివుడ్ స్టంట్‌మన్ స్మిత్ ఈ కార్ల ఛేజింగ్‌లో పాల్గొనగా హీరో సుమన్ డూప్ లేకుండా స్వయంగా పాల్గొన్నారు ఈ ఫైట్స్‌ను అమెరికాలోని ప్రముఖ దర్శక నిర్మాత బాబి పెక్సురైజ్ చేశారు డిజ్నిలాండ్‌లో, నయాగరా జలపాతం వద్ద, లాస్ ఏంజిల్స్‌లోని ప్రపంచంలోని అన్ని స్టూడి-యోల కన్నా పెద్దదైన యూనివర్సల్ స్టూడియో, 'మెకానాస్ గోల్డ్' చిత్రం నిర్మించబడిన గ్రాండ్ కేనియన్ ప్రాంతం, గాంబ్లింగ్ పేరు పొందిన లాస్ వెగాస్ నగరంలో నాయకా నాయికలైన సుమన్, భానుప్రియల మీద కొన్ని పాటలను షూట్ చేశాం చికాగో నగరంలోని బెరింగటన్ ప్రాంతంలో అత్యాధునికంగా లోపలే చెట్లు, తోటతో నిర్మించబడిన ఎరిక్‌సన్ హౌస్‌లో అయిదు రోజుల పాటు కొన్ని కీలక-మైన సన్నివేశాలను తీశారు ఇలా ఆగస్ట్ 9 నుంచి సెప్టెంబర్ 3 వరకు అమెరికాలో 80 శాతం పిక్చర్‌ని పూర్తి చేశాం మిగతా సన్నివేశాలను మన దేశంలోని ఓ గ్రామంలో పూర్తి చేయవలసి ఉంది" అన్నారు కె వాసు ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో చికాగోలోని సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ వేమూరి రమేష్ బాబు నిర్మించే తొలి చిత్రంలో రెండవ కథా నాయికగా అమెరికన్ హీరోయిన్ కిమ్, మరో పాత్రలో జాన్ అనే అమెరికన్ నటుడు, సహకార దర్శకుడు తంబు, బామ్మగా సూర్యకాంతం, ఇతర భూమికలను అమెరి-కాలోని తెలుగు వారు పోషించారు వేల్చేరు నారా-యణరావు కథకు సత్యానంద్ సంభాషణలకర్త వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, ఎం వి రఘు ఛాయ, నాయని మహేశ్వరరావు కూర్పు, సత్యం ప్రొడక్షన్ నిర్వహించారు

"భార్యామణి"లో అపర గాంధారి

గిరిబాబు అంధుడు వడియాల దగ్గర కాపలా కాస్తున్నాడు భార్య విజయ వస్తున్న చప్పుడు విని, విజయా!" అని పిలిచాడు

కళ్లకు గంతలతో వచ్చిన విజయ "అబ్బా! నన్నలా పిలవకండి గాంధారీ – అనిపిలవండి." అంది

"అది సరే, అమ్మ వడియాలు ఎండబెట్టింది. తొక్కకుండా తొక్కేస్తావేమోనని "

"భలే వారండి మీరు నాకా మాత్రం తెలీదూ? నా పాతివ్రత్యమే ఆ వడియాలను తొక్కకుండా నన్ను కాపాడుతుంది." అంటూ వడియాలను తొక్కేసింది

అప్పుడే అటువస్తూ అది చూసిన నిర్మల "అయ్యో అయ్యో! నీయమ్మ కడుపుకాలా . వడియాలన్నీ అలా తొక్కేస్తున్నావేమిటి?" కస్సుమంది

"ఈ గుడ్డిదానితో చస్తున్నామే, అమ్మా" అన్నాడు గిరిబాబు

"ఏమన్నా అంటే, నేను గాంధారిని గాంధారిని అంటూ ఊరికే ఉన్న సామానులన్నీ తగలేస్తుంది ఒరే, పురాణాల్లో గాంధారి ఎప్పుడైనా వడియాలు తొక్కిందటరా?" అంది నిర్మల

"ఏమో అప్పుడు నేను లేనుగా? అమ్మా! మనింటి ముందు ఆటో వచ్చి ఆగిందే! బేక్ ఇంజన్." అన్నాడు గిరిబాబు ధ్వనిని గుర్తుపట్టి

విజయ కాస్త గంతలు తొలగించుకుని చూసి, "ఏమండి, మీ తమ్ముడు కొత్త పెళ్లి కూతురుతో వచ్చేశాడు." అంది

నిర్మల ఆనందంతో వెళ్తూ, "అమ్మో! నా రాజా వచ్చేశాడు." అంటూ కంగారులో వడియాలను తొక్కేసింది "అమ్మో ఇదేమిట్రా నేను కూడా తొక్కేశాను." అంది

"ఏమిటో అంతా గుడ్డి గుడ్డిమా లోకాలు వీళ్లతో వేగలేక చస్తున్నాను. అంటూ అనుసరించాడు గిరిబాబు



ఎ. ఎన్ ఆర్., "సంగీత సామ్రాట్"

షాట్‌ను ఓకే చేశాక "ఒక కుటుంబంలో చెలరేగే రకరకాల సమస్యలు ., భార్యాభర్తల అనురాగాలకు అద్దంపట్టే ఇతివృత్తం." అన్నారు విజయ బాపినీడు ఈయన కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే శ్రీనివాసా ప్రొడక్షన్స్ "భార్యామణి" చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ నాయకా నాయికలు అక్టోబర్‌లో విడుదలయ్యే ఈ చిత్రానికి అట్లూరి రాధాకృష్ణమూర్తి, కొమ్మన నారాయణరావు నిర్మాతలు.

ఊటీలో "దర్జా దొంగ"

అక్టోబర్ 1 నుంచి 15 వరకు కోయంబత్తూరులోను, ఊటీలోనూ షూటింగ్ జరిపాం." అన్నారు విజయలక్ష్మి ఆర్ట్స్ అధినేత ఆర్ రామకృష్ణరాజు ఈయన నిర్మిస్తున్న దర్జా దొంగ మణివన్నన్ దర్శకత్వం వహించే తొలి తెలుగు చిత్రం ఇందులో సుమన్, విజయశాంతి, శరత్‌బాబు, శ్రీధర్, వేలు, రాజేంద్ర ప్రసాద్, దీప, సత్యరాజ్ నటిస్తున్నారు సత్యరాజ్ కథకు సాయినాద్ మాటలు రాశారు వేటూరి గీతాలు, ఇళయరాజా సంగీతం, సభాపతి ఛాయ, కందస్వామి కూర్పు, కె ధ్రువకుమార్ నిర్మాణతతో కలిదిండి రామచంద్రరాజు సహ నిర్మాత నవంబర్ 1నుంచి15 వరకు చివరి షెడ్యూల్ జరగుతుంది



ప్రముఖ పారిశ్రామికవేత్త, చలన చిత్ర నిర్మాత, విశాఖ ఉక్కు కర్మాగారం బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ టి సుబ్బరామిరెడ్డి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా నియుక్తులైనారు దక్షిణ ప్రాంత ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యునిగా ఇంతకు ముందునించి ఉన్న శ్రీ రెడ్డి ఇప్పుడు దానికి ఎక్స్-అఫీషియో ఛైర్మన్‌గా ఉంటారు

"నా చిత్రానికి ఒక్క కత్తిరింపు కూడా సెన్సార్ వాళ్ళు చేయలేదా? ఇది నాకు చాలా అవమానంగా ఉంది!"



"ఓటుకి సెలవివ్వండి" లో అవినీతి పరులదే మెజారిటీ అయితే?

దయానిధి వద్దకు ఓ వ్యాపారస్థుడు హడావుడిగా ఒక దిన పత్రికను తీసుకొచ్చి, "సార్, పేపర్లో న్యూస్ చూశారా? మంత్రిగారు శపథం చేశారు దేశంలో అవినీతిపరుల్ని పట్టుకుని ఉరి తీస్తారట అవినీతిని కూకటి వేళ్ళతో పెరికి, నిర్మూలిస్తారట?" అన్నాడు

దయానిధి వికటంగా నవ్వాడు "అవినీతిని నిర్మూలిస్తారా? అవినీతి ఎక్కడుందని నిర్మూలిస్తారు? ఎవరు నిర్మూలిస్తారు? అసలు నాకు తెలియక అడుగుతాను – అవినీతి అంటే ఏమిటి? చెప్పు అల్లుడికి కట్న మిచ్చి, ఆడపిల్లకి పెళ్ళి చెయ్యటం అవినీతా? డొనేషన్ ఇచ్చి మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు కొనుక్కోవడం అవినీతా? కోర్టులో అబద్ధపు సాక్ష్యం చెప్పడం అవినీతా? మున్సిపల్ అధికారులకి లంచ మిచ్చి కొత్త ఇళ్ళకి పన్నులు తక్కువ వేయించుకోవటం అవినీతా? ఎలెక్షన్లలో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి చట్టం అనుమతించిన వారికే ఖర్చు పెట్టామని ఎలెక్షన్ కమిషన్‌కి రాసివ్వటం అవినీతా? మంత్రులు పదవిలోకి రాక-



"ఓ ఇంటి కాపురం"లో రాజ్యలక్ష్మి

ముందు – వచ్చిన తర్వాత ఆస్తి వివరాలు ప్రకటించకపోవడం అవినీతా? గవర్నమెంట్ ఆఫీసుల్లో పనులు చేయించుకోడానికి మామూళ్ళు ఇవ్వటం అవినీతా? ఇన్‌కంటాక్స్ ఎగ్గొట్టడం అవినీతా?- రాజకీయ పార్టీలు పార్టీ ఫండ్సు వసూలు చేయడం అవినీతా? పార్టీ ఫండుకి జమా ఖర్చు లెక్కలు చెప్పక పోవటం అవినీతా? ఒక పార్టీ నుంచి ఇంకొక పార్టీకి ఫిరాయింపులు అవినీతా? ఎలెక్షన్ కోసం తన పార్టీ ఇచ్చిన డబ్బులో కొంత మిగుల్చుకుని జేబులో వేసుకోడం అవినీతా? ఇవన్నీ గనక అవినీతి అయితే, ఈ దేశంలో అవినీతి పరులదే మెజారిటీ? వాళ్ళంతా కలిసి ఒక పార్టీ పెట్టి, ఎలెక్షన్‌లో పోటీ చేస్తే, ప్రభుత్వం అవినీతిపరుల చేతుల్లోకి పోయి, వాళ్ళే నీతిపరుల్ని ఉరి తీస్తారు "

దీర్ఘోపన్యాసం విన్నాక "హమ్మయ్య ఇప్పుడు ధైర్యం వచ్చింది" అంటూ వ్యాపారి తృప్తిగా నిశ్వాస వదిలాడు

వేజెళ్ళ సత్యనారాయణ దర్శకత్వం నెఱపే త్రిజయ పిక్చర్స్ "ఓటుకి సెల వివ్వండి చిత్రం మొదటి షెడ్యూల్ సెప్టెంబర్ 2 నుంచి 20 వరకు జరిగింది ఎం ప్రభాకరరావు నిర్మాత


బాపు
ఈ కంపెనీలో పచ్చేస్త్రీ మొహానికి పసుపు రాసుకు రావటం ఏం బాగా లేదమ్మాయ్!
బొట్టు కాటుక అండ్ పౌడర్ కంపెనీ
బ్లూ సినిమా చూపిస్తా నన్నావ్- ఇదే నట్రా?
పేరంటానికైనా సరే- ఆయన గ్రీన్ సిగ్నలిస్తేగాని బయలుదేర బుద్ధికాదు!
కుర్చీలో నిద్రపోతూ ఎర్ర సిరా ఒంపు కున్నట్టున్నాడు - తర్వాత నిద్రలేచి చూసు కుని మూర్ఛపోయుం టాడు!
తెల్లమొహం వేశాడు గదా- ఇంకో ప్రశ్న అడుగుదాం!
నిరసన వ్యక్తం చెయ్యటానికి నా కోటు తప్ప వేరే దొరకలేదా!



"పల్నాటి పులి" భానుప్రియ"

"అపనిందలు ఆడవాళ్లకేనా ?"లో కుటుంబరావు సూక్తులు

దీర్ఘాలోచనలో ఉన్న రంగారావు (గుమ్మడి) దగ్గరికి కుటుంబరావు (గొల్లపూడి) వచ్చి, విడిపోయి పడి పోవడమన్నది ఈ రోజుల్లో కొత్త పాషన్ అవు-నన్నయ్యా ! పార్టీ నుంచి సభ్యులు విడిపోతారు సభ్యుల్నించి సభ్యత విడిపోతుంది నీతి నుంచి న్యాయం విడిపోతుంది అది లోక ధర్మం, అన్నయ్యా! అన్నాడు

రంగారావు నిశితంగా చూచాడు 'అంటే, కుటుంబం విడిపోవడం మంచి దంటావా?

"అత్త నుంచి మామ, కొడుకు నుంచి కోడలు కూతురు నుంచి అల్లుడు, భర్త నుంచి భార్య, ఆఖరికి శరీరం నుంచి ప్రాణమే విడిపోతుం-దన్నయ్యా కోర్టుకెక్కి కొట్లాడుకొనే కన్నా, వీధుల్లో పడి తగాదాలు పడేకన్నా- గుట్టు చప్పుడు కాకుండా విడి పోవడం ఉందే- చాలా గొప్ప విషయం "

కుటుంబరావు వాగుడికి అక్కడే ఉన్న రంగారావు కొడుకు మురళీ (మురళీ కృష్ణ) ఒళ్ళు మండి పోయింది "పెళ్ళి కాలేదు కాని, పేరు కుటుంబరావు బ్రహ్మచారికేం తెలుసు సంసారంలో ఉన్న సాధక బాధకాలు."

కుటుంబరావు తాపీగా అన్నాడు "ఒరేయ్! మీ కుర్రకారుకు వెర్రి ఆవేశాలు, అర్థంలేని అభిమానాలే తప్ప- ఆలోచించే శక్తిలేదురా! పూటకు సంపాదించే తెలివితేటల్లేవు గాని, మాటలకేం తక్కువలేదురా! పిల్ల కాకికేం తెల్సు ఉండేలు దెబ్బ!" అంటూ వంట గది వైపు చూస్తూ, "కోడలు పిల్లా! కోడి పొలావ్ తయారయిందా? వస్తున్నా!" అని లేచి చక్కా వెళ్ళి పోయాడు

వేజెళ్ల సత్యనారాయణ కథ, స్క్రీన్ప్లే, దర్శ-కత్వంలో కె ప్రకాష్‌రెడ్డి నిర్మించిన సురేఖా ఎంటర్ ప్రైజెస్ "అపనిందలు ఆడవాళ్లకేనా? చిత్రం త్వరలో విడుదలవుతుంది

"ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు"లో పానకంలో పుడక

పడకగది తీయటి కలలు కంటూ భార్య రాక-కోసం గంపెడాశతో నిరీక్షిస్తూ కూర్చొనున్నాడు మోహన్‌కుమార్ (చంద్రమోహన్) ఇంతలో పాన-కంలో పుడకలా ఫ్లాస్కుతో ఊడిపడింది బామ్మ (సూర్యకాంతం)

మోహన్ ఉలిక్కి పడ్డాడు "ఇదేవిఁటే! ఫ్లాస్కు తీసుకుని నువ్వొచ్చావేం గదిలోకి?"

"శోభనం కదరా హుషారుగా ఉండడానికి మషాల టీ తీసుకొచ్చాను " ఉస్సూరుమంటూ కూర్చుంది బామ్మ

'హుషారుగానే ఉన్నాను ఆ ఫ్లాస్కు అక్కడ పెట్టి నువ్వెళ్ళు కూర్చున్నావేమిటి?" అంటూ లేచాడు మోహన్ చిరాకుతో

కూర్చో నువ్వు కూర్చో ఇదుగో చూడు 1944లో మీ తాతయ్యగారూ, నేనూ " అంటూ



"ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు?" విజయశాంతి

బామ్మ సొద అరంభించేసరికి మోహన్ ఏడ్పు ముఖం పెట్టేశాడు

రాజాచంద్ర దర్శకత్వంలో ఎడిటర్ కె సత్యం సమర్పించే గుప్తా క్రియేషన్స్ "ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు' చిత్రానికి కె వి నారాయణగుప్త నిర్మాత

మన్నె రాధాకృష్ణ తొలిసారిగా డైరెక్ట్ చేసే "ఓ అన్న కథ"

'పి చంద్రశేఖరరెడ్డి ప్రభృతుల వద్ద అసోసి-యేట్‌గా చలన చిత్ర నిర్మాణ రంగంలో అన్ని శాఖ-ల్లోనూ క్షుణ్ణంగా అనుభవం గడించిన మన్నె రాధా-కృష్ణను డైరెక్టర్‌గా పరిచయం చేస్తున్నాం, అన్నారు కె వెంకట్రామరాజు ఈయన "ఈ తీర్పు ఇల్లాలిది అనంతరం కద సమకూర్చి. సమర్పించే ఎ ఆర్ ఆర్ పిక్చర్స్ ఓ అన్న కథ' చిత్రానికి బిపిన్ దాస్ చాయా గ్రాహకుడు కె ఎల్ ఎస్ ఎస్ రామ-చంద్రరాజు నిర్మాత

ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, అత్తిలి లక్ష్మి "గృహలక్ష్మి"లో



"అపనిందలు- ఆడవాళ్లకేనా?" నరసింహరాజు, అరుణ





"ఉస్తాద్" సిల్క్‌స్మిత

అవి-ఇవి

నేడు గొల్లపూడి మారుతీరావుకి పెద్ద పేరుంది నిజానికి ఆయన పేరు-కూడా పెద్దదే ఆయన పూర్తి పేరు గొల్లపూడి వెంకట సూర్య మారుతీ లక్ష్మీనారాయణరావు

"ఆనంద భైరవి"లో అద్భుతంగా నటించిన గిరీష్ కర్నాడ్ 1962 నుంచి 1966 వరకు మద్రాసులోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్‌లో మేనేజరుగా పని చేశారు

1983లో కేంద్ర అవార్డు పొందిన మన దేశంలో తయారైన ప్రథమ సంస్కృత చిత్రం శంకరాచార్య"లో ప్రధాన పాత్ర నిర్వహించిన బెనర్జీ ఒక సబ్బు బిళ్ల ప్రచార హ్రస్వ చిత్రంలో సూపర్‌మన్‌గా నటించాడు

ఇటీవల ఒక కన్నడ చిత్రం శత దినోత్సవంలో ఒక శునకం వేదికను అలంకరించింది బ్రౌనీ అనే ఆ శునకంవల్లే ఆ చిత్రం నూర్రోజులు అధిగ-మించిందని ఆ శునకాన్ని ఒక కుర్చీలో కూర్చోబెట్టి, మెడలో మాల వేశాడు నిర్మాత అంతేకాదు వక్తలందరూ ఉపన్యసించాక ఆ కుక్కను కూడా మైక్ వద్దకు తీసుకొచ్చారు అది 'భౌవ్' మంది అలా తనకు జరిగిన ఘన సత్కారానికి కృతజ్ఞత లర్పించిందేమో!

షేక్స్‌పియర్ "హామ్లెట్" ఇంత వరకు 52 సార్లకు పైగా వివిధ భాషల్లో చలన చిత్రంగా నిర్మించబడింది దాన్ని అధిగమించి "సిండ్రెల్లా" 58 సార్లకు పైగా తయారు చేయబడింది

చైనాలో తొలి చలన చిత్రం 1905లో రూపొందింది అది డాకుమెంటరీ చిత్రం తొలి కథా చిత్రం "ది సఫరింగ్ పీపుల్" 1913లో నిర్మితమైంది ఇప్పుడు చైనాలో 18 స్టూడియోలున్నాయి ఏటా 100 కథా చిత్రాలు, 250 రీళ్ల డాకుమెంటరీలు, 30 రీళ్ళ కార్టూన్లు, 100 రీళ్ళ విద్యా-విషయక చిత్రాలు తయారవుతున్నాయి చైనాలో 100 సినిమా పత్రికలు వెలువరింపబడుతున్నాయి వీటిల్లో చైనీస్, ఆంగ్ల, ఫ్రెంచ్, స్పానిష్ భాషల్లో వెలువడే "పాపులర్ సినిమా, చైనా స్క్రీన్" అనే సినిమా పత్రికలు అత్యధికంగా అమ్ముడవుతున్నాయి


ప్రేమ్ నజీర్ సినిమా రంగం నుంచి రాజకీయ రంగంలో ప్రవేశించా-లనుకుంటూంటే, కేరళ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ఆర్ బాలకృష్ణ, మాజీ మంత్రి కె కె బాలకృష్ణన్ పదవుల్లో ఉండగానే సినిమాల్లో చిన్న పాత్రలు ధరించారు

ఇదివరకు సినిమాలు అట్టే చూడని రాజస్థాన్‌లోని గ్రామీణులు ఇటీవల తమ పిల్లలను జైపూర్‌కు పంపించి విధిగా సినిమాలు చూడ-మంటున్నారు పిల్లల కోసం సినిమా పత్రికలు తెగతెప్పించుకుంటు-న్నారు అందుకు కారణం జైపూర్‌లోని వివేకానంద విద్యాసాగర్ పాఠ-శాలలో చేరే విద్యార్థులను ప్రవేశ పరీక్షాపత్రాలలో ఎక్కువగా సినిమాలకు సంబంధించిన ప్రశ్న లడగడమే! మచ్చుకి రెండు ఋషి కపూర్, రంజీతా ఏ చిత్రంలో కలిసి నటించారు? ఏ చిత్రం షూటింగ్ సమయంలో అమితాబ్‌బచన్ తొలి సారిగా అస్వస్థతకు లోనయ్యారు?

స్టూడియో ప్రమేయం లేకుండా పూర్తిగా ఔట్‌డోర్‌లో తొలి ఆంగ్ల చిత్రాన్ని రూపొందించిన ఘనత డైరెక్టర్ డేవిడ్‌లీన్‌కు దక్కుతుంది ఆ చిత్రం "సమ్మర్ టైమ్" 1955లో తయారైంది ఇంకా "బ్రిడ్జి ఆన్‌ది రివర్ క్వాయ్, లారెన్స్ ఆఫ్ అరేబియా, డాక్టర్ జివాగో" చిత్రాల దర్శకుడుగా ఆస్కార్ అవార్డులు అందుకున్న ఈయన 1927లో తన 19వ ఏట 'గామంట్ బ్రిటిష్' కంపెనీలో టీచరుగా చేరి, క్లాపర్ బాయ్, మెసెంజర్, కట్టింగ్ అసిస్టెంట్, అసిస్టెంట్ చివరికి డైరెక్టర్ అయి ఖ్యాతి గాంచారు ☐



ఇండెంటింగ్ ఏజెంట్లు :- ఆంధ్రప్రదేశ్ : బాలాజీ టెక్స్టైల్ ఏజన్సీస్, 3_4_394, టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003, స్టాక్-కం-సేల్స్-డిపో : ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్స్,
3_4_394 టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003



1984 దీపావళి కథలపోటీలో రు. 650/- బహుమతి పొందిన కథ

మోగని మువ్వ

రాఘవయ్య మహానటుడు!
ఎప్పుడు?
ఇరవై, ఇరవై అయిదేళ్ళ క్రితం వరకూ –
ఇప్పుడు ?

తన పాత్రని జీవనరంగం మీద ఎల్లా పోషించు-కోవాలో తెలియక, ఖూటికి కరువై, నా అన్న వాళ్ళు లేక – కూలి పోడానికి సిద్ధంగా ఉన్న తన ఇల్లే లోకంగా గడుపుతున్నాడు!

మూడు దశాబ్దాలు నాటక రంగాన్ని పోషించి – ఎన్నో పాత్రలకి జీవంపోసి – వృద్ధాప్యం పులి కోరల్లో చిక్కి, ఈతరంచేత విస్మృతి చేయబడిన మహా మహా నటుడు రాఘవయ్య – ఈనాడు – ఒంటరి!

చిన్నప్పుడే రాఘవయ్య తన తండ్రి దగ్గర క్షుణ్ణంగా పంచ కావ్యాలూ, నాటకాలంకారాలూ చదువు కొన్నాడు! తెలుగు జ్ఞానానికి కొదవలేదు! పైగా రూపసి!

ముఖానికి రంగేసుకుంటే గడపలో అడుగు పెట్టక్కర్లేదు– అని శాసించిన తండ్రిని – "నాయనా! మన ఇంటా వంటా లేని ఈపాడు వేషాల గోల మన కెందుకురా!" అని కన్నీళ్లతో తనను అనునయించిన తల్లిని – కూడా కాదని, తొలి సారి పదిహేనేళ్ల వయస్సులో స్త్రీ పాత్ర దరించి సభ్యుల ప్రశంస లందుకున్నాడు రాఘవయ్య!

భావ యుక్తంగా పద్యం చదవడంలో గాని – అభినయంలో కాని కొత్త ఒరవడి పెట్టి తెలుగు నాటక రంగాన్నే ఒక మలుపు తిప్పాడు దానికి తోడు ఓ నాటక సమాజం కూడా స్థాపించాడు

పెళ్లాం – పిల్లాడు అని లేకుండా ఊళ్ళు తిరిగాడు! ఎక్కడికి వెళ్ళినా సన్మానాలూ మెళ్ళో దండలూ, ప్రేక్షకుల చప్పట్లూ, పతకాలూ, స్వర్ణ కంకణాలూ

తండ్రి ఇచ్చిన కొద్దిపాటి కొంద్రా అమ్మేసి నాటక సమాజానికి పెట్టేసాడు!

సమాజంలో మనుషులకి ఏ కష్టం వచ్చినా – రాఘవయ్యే ఆపద్బాంధవుడు! సంపాదించిందంతా హారతి కర్పూరం అయిపోయింది!

రాఘవయ్య పెళ్లాం గుండె జబ్బు మనిషి!

ఈ నాటకాల పిచ్చిలో బడి భార్యకి సరైన వైద్యం చేయించలేక పోయినాడు! చివరికి ఆవిడ చనిపోయే నాటికి కూడా ఊళ్లో లేకుండా పోయాడు!

ఒక్కగా నొక్క కొడుకు!

మొగాడి పెంపకం!

ఎల్లాగో ఇంటర్‌దాకా చదివినట్టే చదివాడు!



తరవాత ఐపు లేకుండా పోయాడు!

ఆరోజు   రాఘవయ్యకి బాగా జ్ఞాపకం!

కాలేజీ నుండి కొడుకు   తూలుతూ వచ్చాడు తాగి!

రాఘవయ్య కోపం ఆపుకోలేక పొయ్యాడు!

కొడుకుని దవళ్ళు వాచి పోయేలా కొట్టాడు!

అంతే!!

తెల్లారి – వాడు మళ్ళీ రాఘవయ్య కళ్ళ బడలేదు – ఇప్పటికీ కూడా!!!

ఆస్తినంతా మింగేసిన నాటక సమాజం కూడా చేజారిన సీసాలా ముక్కలై పోయింది!!

శిధిలాలయంలా ఉన్న తాత కట్టించిన ఇంట్లో – రాముపయ్య మాత్రం మిగిలాడు! ఒంటరిగ్గా!!

తన నటనకి ముగ్ధులై ఒకనాడు ప్రజ లిచ్చిన వెండి పతకాలు గెల్చుకున్న స్వర్ణ పతకాలూ జీంగారం కొట్టు కెళ్ళిపోయినాయ్!

రాఘవయ్య ఆకలి మంటలో కరిగి పోయాయ్!

వృద్ధాప్యం – పొంచిన పులిలా మీది కురికుంది!

సన్మాన పత్రాల ఫోటోలు మాత్రం – రాఘవయ్య జీవితంలాగే సగం సగం చెదలు కొట్టేయగా పెళ్ళ-లూడిన గోడలికి వేలాడుతున్నాయ్!

ఒకనాడు రాఘవయ్య నాటక సమాజంలో చిన్న చిన్న వేషాలేసిన నటులు – నేడు మహా నటులై పోయారు!!

తెలుగు చలన చిత్ర సీమకు మహా రాజులై పోయారు!

కెమెరా ముందు కుప్పి గంతులేసి లక్షలకు లక్షలు సంపాదిస్తున్నారు! కానీ రాఘవయ్య

లౌక్యం తెలియక, సంప్రదాయం మరిచి పోలేక – నాటకాల కోసం రక్త మాంసాలు అర్పించేసి – చివరికి దీనంగా, హీనంగా రోజుల్ని గడుపుతున్నాడు!

ఎవరో సలహా ఇస్తే తన సమాజంలో నటించి సినీ రంగానికి వెళ్ళిన తారలకి తన దీనస్థితి అంతా వివరిస్తూ సహకారం అర్థించాడు!

కానీ

తారలు తారలే!

వాటిని సృష్టించిన రాఘవయ్యకి కూడా అవి అందనంత ఎత్తుకు ఎదిగిపోయాయ్!

ఒంట్లో ఓపిక లేదు!

ఆకలి!

నిలబడనియ్యదు!!

అందుకే ఈమధ్య

చుట్టు పక్కల హైస్కూళ్ళకీ, వీధి బడులకీ వెళ్ళి, అక్కడి టీచర్స్‌తో తన స్థితి అంతా చెప్పుకుని అడుక్కుంటున్నాడు!

కొందరైతే కసిరి కొట్టేవారు!

మరికొందరు తరగతి గదుల్లోకి పోయి అడుక్కో-మనేవారు!

పసి పిల్లలు – తల్లి దండ్రుల్ని ఏ చాక్లెట్లులకో – బిస్కట్లుకో కొనుక్కొని తినడానికి తెచ్చుకున్న ఐదు – పది పైసల బిళ్ళలతో రాఘవయ్య జేబైతే నిండి-పోయేది కానీ – ఒక్క రోజు ఆకలి తీరేది కాదు!

ఇలా – స్కూళ్ళకి తిరుగుతున్నప్పుడే ఎవరో చెప్పారు –వృద్ధ కళా కారులకి ప్రభుత్వం పింఛన్ ఇస్తుంది! ప్రయత్నించుకోండి–" అని!

రాఘవయ్య తుప్పు పట్టిన తన ట్రంకు పెట్టి తెరిచి గుడ్డ సంచీలో తాను ప్రాణ ప్రదంగా దాచు-కున్న కాగితాల్ని వెదికి తీసాడు!

అవి సుమారు ముప్ఫై, నలభై యేళ్ళ క్రితం తన నటనని కొనియాడుతూ పత్రికలు వ్రాసిన సమీక్షలు – ప్రముఖులు ఇచ్చిన అభినందన పత్రాలూ!!

మాసిపోయి, పట్టుకుంటే చిరిగి పోడానికి సిద్ధంగా ఉన్న ఆ కాగితాల కట్టలో నుండి రంగ్ మంటూ పడింది ఓ వెండి పతకం!!

రాఘవయ్య సాలోచనగా ఆ వెండి పతకాన్ని చేతిలోకి తీసుకుని చూసాడు!!

ఆప్యాయంగా తడిమి చూసాడు దాన్ని!! వెనుకటి స్మృతులు రేగాయి!! అవి రాఘవయ్య యౌవ్వ-నంలో ఉన్న రోజులు

ఇంకా అప్పటికి దేశానికి స్వతంత్రం రాలేదు!!

రాజమండ్రి డివిజన్‌కి 'డేవిడ్' దొర కలక్టర్! ఆయన మహా సంస్కృతాభిమాని! ముఖ్యంగా కాళి-దాసు శాకుంతలం అంటే ఆయనకు మహా ప్రీతి!!

ఆయన రాఘవయ్య పేరు విని కబురు పెట్టాడు!

రాఘవయ్యగారూ! అభిజ్ఞాన శాకుంతలం ప్రదర్శించగలరా?? ఇంగ్లీషులో ప్రశ్నించాడు రాఘవయ్యను!

"అయ్యా! నెల రోజులు వ్యవధి కావాలి! ప్రయత్నిస్తాను!!

సంస్కృతం నేర్చిన పండితులు మా దేశంలో చాలమంది ఉన్నారు! కానీ వాళ్ళకి నటనపై అంత ఆసక్తి లేదు!! పరిమిత పాత్రలతోటి, దొరగారి కోసం ఒకటి, రెండు అంకాలు మాత్రం ప్రదర్శిస్తాను!!" అన్నాడు

సరళ సంస్కృత భాషలో రాఘవయ్య చెప్పిన సమాధానం డేవిడ్ దొరను తృప్తి పరిచింది!

అంతవరకూ కుర్చీలో కూర్చున్న దొర లేచి నిలబడి 'సరే! మీరు కోరుకున్న వ్యవధి తీసుకోండి! ప్రదర్శనకు సిద్ధులై నన్ను కలవండి!!, అంటూ సాదరంగా సాగనంపాడు!!

నెల రోజులు అహర్నిశలూ సమాజంతో సాధన చేయించాడు!

శాకుంతలం నాటకం తనకు బోధిస్తున్నప్పుడు తండ్రి చెప్పిన విశేష వ్యాఖ్యలన్నీ మననం చేసు-కున్నాడు రాఘవయ్య!



ఇటీవల ఆంధ్రా ఆర్ట్స్ అకెడెమీ (విజయవాడ) వారి ఆధ్వర్యంలో ఇంద్రజాల ప్రదర్శన చేసిన చి మురళీ-మనోహర్, సహాయకుడు చి రమణ కుమార్‌లని చిత్రంలో చూడవచ్చు

మ్రోగని మువ్వ

ప్రదర్శన రాజమండ్రిలో!

దుష్యంతుని పాత్రలో రాఘవయ్య అమోఘమైన నటనని చూసి దొర పరవశించి పోయాడు!

నిండు సభలో ఆయన రాఘవయ్యని సత్కరించి, ఆ సందర్భంలో రాఘవయ్యకి వెండి పతకం బహూక-రించాడు!!

* * *

ఏనాటి కథ ఇది? సుమారు నలభై ఏళ్ళ క్రితం నాటి రాఘవయ్య నట జీవితంలోని స్వర్ణ ఘట్టం!!

ఏరీ? ఎక్కడ??

ఈనాడు అల్లాంటి సహృదయ ప్రేక్షకులు ఎక్కడున్నారు?

భాషా జ్ఞానం, ఔచిత్య జ్ఞానం, రస ధోరణి, నాటక మర్యాదలూ తెలిసిన వాళ్ళేరీ??

రాఘవయ్య చెక్కిళ్ళ మీంచి కారే కన్నీళ్ళు దోసిట్లోని వెండి పతకాన్ని తడుపుతున్నాయ్!!

మరో గంటలో రాఘవయ్య కలక్టరాఫీసులో క్లర్కు ముందు చేతులు కట్టుకుని నిలబడ్డాడు! చేతిలో ధరఖాస్తు!!

చెప్పండి! ఏవిటి మీ కథ? సిగరెట్టు పొగ వదులుతూ అడిగాడు క్లర్కు రాఘవయ్యని!

రాఘవయ్య చేతిలోని పేపర్ కట్టింగ్‌లు, దరఖాస్తు, బల్లమీదుంచి తన కథంతా చెప్పు-కున్నాడు!

అంతా విని క్లర్కు అన్నాడు చూడండి! ఇల్లాంటి పన్లన్నీ కాగితాల తోటి జరిగిపోవు! నేను మీ గురించి గట్టిగా రాయాలి! అయ్యగారు 'సిఫార్సు చేసి హైదరాబాద్ పంపాలి! అక్కణ్ణుంచి పెంక్షన్ శాంక్షన్ అయి రావాలి! సరే! అదంతా నేను చూసుకుంటా

కానీ మీరు కూడా కొంచెం నన్ను చూడండి మరి - సాభిప్రాయంగా నవ్వాడు!

అయ్యా మీ మేలు మరిచిపోను! పించన్ రాగానే తమకు ఏదో ఉడతా భక్తిగా సమర్పించుకుంటాను-

క్లర్కు సిగరెట్టు పొగ గట్టిగా వూదాడు!!

చూడండి! ఆ పొగ మళ్ళీ నోట్లోకి తెప్పించగలమా? అల్లాగే చేజేరిన ఫైలు కూడా! పించన్ చేతులో పడ్డాక మళ్ళీ కనబడతారటయ్యా మీరు? అదేం లాభం లేదు! వెళ్ళండి! ఈ కాగితాలు కదలాలంటే వంద అవుతుంది!!

రాఘవయ్య హతాశు డయ్యాడు!

వంద రూపాయలా!!!

తినడానికి గతిలేని తనకి వంద రూపాయ లెక్కణ్ణుంచి వస్తాయ్!

ఆపీసు మెట్లు దిగుతుంటే ప్రొద్దుటే ట్రంకు పెట్లోంచి బైటపడి, కళ్ల బడ్డ వెండి పతకం గుర్తొచ్చింది!!

ఆ సాయంత్రం రాఘవయ్య!

బంగారం కొట్లో ఆ పతకాన్ని కొట్టు యజమాని చేతికిచ్చి కూర్చున్నాడు!

ఆ ఆసామీ ఆ పతకాన్ని అటూ ఇటూ తిప్పి చూసి పెదవి విరిచాడు!

రాఘవయ్య ఆత్రంగా అడిగాడు ఏం బాబూ??

ఇల్లాంటివి మాకు అక్కర్లేదండి! వీటిని కరిగిస్తే మాకు వచ్చే దెంతో పోయే దెంతో పాత వెండి!!

అదేవిటి బాబూ! అది అయిదు తులాల బరువు!!

మళ్ళీ కొట్టు ఆసామీ అటూ ఇటూ త్రిప్పి చూసి సరే మీరు గనక - కష్టాల్లో ఉన్నానంటున్నారు కనుక, ఓ యాభై రూపాయ లిస్తాను! మీ కిష్టమైతే ఇవ్వండి! లేకపోతే ఇదిగో! పట్టుకెళ్ళండి!!

రాఘవయ్య ఆకలి ముందు ఓడిపోయాడు!!

'సరే! మీ ఇష్టం!

కొట్టు యజమాని ఏ కళ నున్నాడో ఇంకో పది రూపాయలు కూడా కలిపి రాఘవయ్య చేతిలో మొత్తం అరవై రూపాయ లుంచాడు!!

మర్నాటి సాయంకాలానికి రాఘవయ్య చేతిలోని అరవై రూపాయలూ కలక్ట రాఫీసులోని క్లర్కు జేబులోకి వెళ్ళి - చీకటి పడేసరికి బ్రాందీగా మారి అతని గొంతులోకి జారిపోయాయ్!!

మరో పది రోజులకి రాఘవయ్య మళ్ళీ క్లర్కును కలిసాడు!

ఇదిగో! చూడండి! మీ పని నెలా, రెండు నెలల్లో అయ్యేదికాదు! మళ్ళీ మళ్ళీ వచ్చి నన్ను విసిగించకండి! పెంక్షన్ శాంక్షన్ అవుతే అర్డరు మీ ఇంటికే పంపుతాం! వెళ్ళి రండి- క్లర్కు కోపంతో ఇచ్చిన సమాధానం అది!!

రాఘవయ్య కాళ్ళీడ్చుకుంటూ ఇంటి దారి పట్టాడు!

జపాన్ పిల్లల చదువు!

జపాన్‌లో బడికి వెళ్ళి చదువుకునే పిల్లలు గల కుటుంబం నెలకు సగటున రు 2,950లు తమ పిల్లల చదువు కోసం వ్యయం చేయవలసి వస్తుంది అంటే ఈ వ్యయం కుటుంబ బడ్జెట్‌లో 21 శాతం దాకా వుందని టాక్స్ నగరపాలక సంఘం ఇటీవల నిర్వహించిన సర్వే తెలుపుతూ వుంది

బడికి వెళ్ళి చదువుకునే ఇద్దరు పిల్లలు గల కుటుంబానికి ఖర్చు నెలకు సగటున రు 14 వేలు వుంటుంది దీనితో పిల్లల చదువుకయ్యే ఖర్చు రు 3,000 వుంటుంది 1982 నవంబరు నాటికంటే 1983 నవంబరు నాటికి జపాన్‌లో పిల్లల చదువుకయే ఖర్చు 13 8 శాతం పెరిగింది నెలసరి చదువుకయ్యే మూడు వేల రూపాయల ఖర్చుతోరు 1750 లు బడి ఖర్చులు, రు 850 ట్యూషన్ ఫీజు, రు 400 లు సంగీత పాఠాలు మున్నగు సాంకేతిక కళాపాలకు ఖర్చు అవుతాయి

ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో కంటే ప్రయివేటు విశ్వ విద్యాలయాలలో ట్యూషన్ ఫీజు 2 4 రెట్లు ఎక్కువగా వుంది అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు 3 5 రెట్లు ఎక్కువగా వున్నాయి (జ వా)

ఒంట్లో ఓపిక ఉంటే చుట్టు పక్కల ఏ హోటళ్ళకో వెళ్ళడం - తెచ్చుకున్న డబ్బుల్తో గంజి కాచుకు తాగడం! లేకపోతే పస్తు లుండడం!!!

రాఘవయ్య ఆకలి పోరాటంలో మరో ఏడు కూడా గడిచింది

పోస్టుమేన్!!

మద్యాహ్నం రెండు గంటలకి ఉత్తరాలు పంచడానికి వస్తుంటాడు!!

రోజూ అతనికోసం నిరీక్షణ!!

అతడు రాఘవయ్య ఇంటి కేసి కూడా చూడకుండా పోతాడు!!

రాఘవయ్య నిట్టూరుస్తూ లోనికి పోతాడు!

వస్తుంది! తప్పకుండా వస్తుంది! ఫించను వస్తే - ఏదో గంజి నీళ్ళు తాగి ఇంట్లో పడుండచ్చు! ఒంట్లో తిరిగే శక్తి లేదు!! ఇవ్వేళ కాకపోతే రేపైనా వస్తుంది!!

ఆ రేపు

మళ్ళీ మామూలే!!

చివరికో రోజు రోడ్డు మీది కెళ్ళి పోష్టుమేన్‌ను అడిగాడు కూడాను!

నాయనా! నా పేరున ఏవైనా ఉత్తరాలు ఉన్నాయా?

గత ఐదు సంవత్సరాలుగా తనని ఏమాత్రం పట్టించుకోని రాఘవయ్యగారు ఆశతో ఏదో ఉత్తరం కోసం ఎదురు చూస్తున్నారంటే పోస్టుమేన్ మొదట ఆశ్చర్య పోయినా - చివరికి అడిగాడు!

ఏం రాలేదు సార్!! అయినా మన కెక్కణ్ణుంచైనా రావల్సిన లెటర్ ఉందాండీ??

రాఘవయ్య తనలో తాను మాట్లాడుకుంటున్నట్టు చెప్పాడు


రావాలయ్యా! రావాలి!! పింఛన్ ఆర్డరు రావాలి! అప్పుడే కాగితం పెట్టి ఏడాది అయిపోయింది!!

పెద్దవారు! నా గురించి ఎదురు సూడకండి సార్! మీకు రావాల్సిన లెటర్ రానీండి! పువ్వుల్లో పెట్టి మీకు అప్పగిస్తాను!! సెలవండి!!

సైకిల్ తొక్కుకుంటూ పోయాడు పోష్టుమేన్!

కాలం గడుస్తూనే ఉంది!

రాఘవయ్య మరింత క్రుంగి పోయాడు!! వంగిపోయాడు!!



ఇల్లు దాటి కదల్లేక పోతున్నాడు!!

వానాకాలం!! మదపు టేనుగుల్లా మేఘాలు గర్జిస్తూనే ఉన్నాయ్! ఆకాశం, రాత్రీ పగలూ ఒక్కటే ఏడుపు!!

రాఘవయ్య జ్వరంతో మూసిన కన్ను తెరవకుండా పడున్నాడు!

మూడు రోజుల నుంచి అల్లాగే పడున్నాడు!

పై పెంకులు బద్దలైన ఆ ఇంట్లో ఏ మూలకి మంచం జరుపుకున్నా రాఘవయ్యపై వర్ష ధారలు పడుతూనే ఉన్నాయ్!!

రాఘవయ్య ఓడిపోయాడు!

బ్రతుకుతో – ఆకలితో – ముసలితనంతో పోరాడి పోరాడి, నేల కొరిగిన వీర యోధునిలా పడిపొయ్యాడు!!

వర్షం వెలిసింది!!

ఆ ఇంటి మీది కాకి ఈ ఇంటి మీదా – ఈ ఇంటి మీది కాకి ఆ ఇంటిమీదా వ్రాలడం మొదలు పెట్టాయ్!!

క్షణంలో రాఘవయ్యగారు చచ్చిపోయారన్న వార్త ఆ వీధంతా పరుగెత్తింది!!

రాఘవయ్య బొందిలో ప్రాణం ఉండగా ఆ గడప త్రొక్కని వాళ్లంతా రాఘవయ్య ఇంటి ముందు చేరుకున్నారు!!

అందరిలో ఆత్రం!! కంగారు!!

కాస్సేపట్లో మోటారు బండిపై వచ్చి దిగాడు! ఆ వార్డు కౌన్సిలర్ రాజారావ్! వెనకాల ఆయన మద్దతు దారులు!!

> **'మతం'**
> 'మానవ జీవన సంస్కృతీ
> మొగలి వనంలో
> బుసలు కొట్టి - విషం కక్కే
> కాలనాగు
> –సుహాసిని

మ్రోగని మువ్వ

గుమ్మంలో మూగిన జనం ప్రక్కకు తప్పుకుని దోవ ఇచ్చారు! ఆయన సిద్ధంగా తన వెంట తెచ్చుకున్న దండ రాఘవయ్య భౌతిక కాయానికి వేసి భక్తిగా నమస్కరించాడు!!

మరో గంటకి ఛైర్మెన్‌గారి కారు కూడా రాఘవయ్య ఇంటి ముందుకు వచ్చి ఆగింది!! కౌన్సిలర్‌గారు ఎదురు వెళ్ళి ఛైర్మన్‌గారిని తీసుకు వచ్చారు! ఆయన కూడా రాఘవయ్య భౌతిక కాయాన్ని పుష్పమాలాలంకృతం చేసాడు చుట్టూ జనాన్ని ఉద్దేశించి ఉపన్యసించాడు

"మిత్రులారా! నేడు దుర్దినం! రాఘవయ్యగారు మన కిక లేరు! ఆయన వెనుకటి తరానికి చెందిన మహా నటుడు!! తెలుగు నాటక రంగానికి వారు చేసిన సేవ అపూర్వమైనది! మీలో యువకులకు చాల మందికి రాఘవయ్యగారి నటన తెలియక పోవచ్చు! మా చిన్న తనంలో రాఘవయ్యగారి నటనంటే – పడి చచ్చే వాళ్లం!! ఆయన కిదే నా శ్రద్ధాంజలి! ఆయన అంత్యక్రియల నిమిత్తం రెండు వందల రూపాయలు విరాళంగా ఇస్తున్నాను!!

జనం చప్పట్లు కొట్టేసారు! పిచ్చి జనం! అదొక్కటే వీళ్లకి వచ్చిన విద్య!! పిడుక్కీ, పెళ్ళికీ ఒకటే మంత్రం!!

ఎవరో యువ నట సమాఖ్య సభ్యులు రాఘవయ్య భౌతిక కాయాన్ని మోసుకు పోవడానికి ఆయత్త పడుతున్నారు!

మళ్ళీ మబ్బులు మూసాయి!! వర్షం పడుతూంది! అప్పుడే

రాఘవయ్య పేరు మీద వచ్చిన పెంక్షన్ ఆర్డరు కవరుని పట్టుకొని వచ్చిన పోస్టుమేన్ – విభ్రాంతిగా నిలబడి పొయ్యాడు రాఘవయ్య ఇంటి ముందు!!

రాఘవయ్య శవం కదిలింది!

ఆకాశం భోరున ఏడుస్తూనే ఉంది!! □

> **అంకితం**
> ఒకప్పుడు నటరాజ పాద మంజీరంలో మువ్వలై మ్రోగి- కాలాంతంలో ముదిసి, మాసి, మూగవై, మూటకు విసిరివేయ బడిన మువ్వలకి, అదే, విస్మృత వృద్ధ కళాకారులకు ఈ నా కథ-
> –రచయిత



బట్టర్ ఫ్లై స్టెయిన్‌లెస్‌స్టీల్ ప్రెషర్‌కుక్కర్ యేళ్ల తరబడి నిగనిగలాడుతూ వుంటుంది శుభ్రం చేయడం చాలా సులభం లోపల, వెలుపల చాలా శుభ్రంగా, తళతళలాడుతూ వుంటుంది ఇది నాణ్యమైన నాన్ మేగ్నటిక్ 18 - గేజ్ స్టెయిన్‌లెస్‌స్టీల్ ఒకే షీటుతో తయారుచేయబడింది అందువల్ల నల్ల మరకలు, పొట్లిపోవడం, గీరలు పడటం, అరిగిపోవడం అంటూ వుండవు పైగా, అతి సురక్షితమైన పద్ధతిలో తయారుచేయబడింది కూడా !

- మీకు అనువైన సైజులలో లభిస్తాయి 3, 5, 6, 7.5, 10 & 12 లీటర్లు
- రెండు రకాల ప్రెషర్‌పాన్స్
- స్టెయిన్‌లెస్‌స్టీల్ పాత్రల తయారీలో నలభై యేళ్ల అనుభవంగల సంస్థ తయారీ



మీరు కోరే కంటెయినర్‌లపై
50% ఆదా

30% ఇంధనం,
కాలం ఆదా.
పదేళ్ల గ్యారంటీ.

బట్టర్ ఫ్లై

స్టెయిన్‌లెస్ స్టీల్ ప్రెషర్ కుక్కర్

ఉత్పత్తిదారులు గంగాధరం ఎంటర్‌ప్రైజెస్ 147, కారపాక్కం ఓల్డ్ మహాబలిపురం రోడ్డు మద్రాసు-600 096
ఫోన్ 552587, 555127, 556091

ASP GE 1103A Tel

జంట నగరములకు పంపిణీదారుడు :
గుప్తా స్టీల్ ప్యాలెస్ 1-8-27/12 & 13, ఒక్కడపల్లి
హైదరాబాద్-500 020
ఫోన్ : 62463

కోస్తా ఆంధ్రాకు పంపిణీదారుడు :
శ్రీ రాఘవేంద్ర మెటల్ స్టోర్స్ గుడివాడ వారి వీధి
విజయవాడ-520 001
ఫోన్ : 77716

ఎదవీణ మ్రోగిన వేళ

సీరియల్

"కృష్ణజ"

(గత సంచిక తరువాయి)

సాకేత వెళ్ళిపోవడంతో అమ్మ వస్తుందేమో అనే బయం నుంచి విముక్తుడయ్యాడు

మరి కాసేపటికే కరుణతో సహా పార్వతమ్మ ఇంటికి వచ్చింది అమ్మయ్యో అమ్మ ఇంకాస్త ముందు వచ్చి ఉంటే ఏమయ్యేది ? అనకున్నాడు భయంగా

ఆందోళనగా ఉన్న అన్న మొహం చూస్తూ అడిగింది కరుణ, అన్నయ్యా సాకేత వచ్చిందా ?

ఉలిక్కిపడి చెల్లెలి వంక చూశాడు శ్రీదర్ ఆపైన కంగారుగా అటూ ఇటూ చూశాడు

అమ్మ దొడ్లో ఉందిలే ఇంతకూ సాకేత వచ్చిందా? అంది అన్నగారి కంగారుకు కొంచెం కోపం తెచ్చుకుంటూ

వచ్చిందిరా నీకెలా తెలుసు ?

నాకు చెప్పిందిలే ఏం చెప్పావ్ ? సూటిగా అడుగుతున్న చెల్లెలి ముఖంలోకి చూడలేక తలదించుకున్నాడు శ్రీదర్

ఏం చెప్పావన్నయ్యా తనకు సంబంధాలు చూస్తున్నారట చెప్పిందా ?

ఆఁ

ఏమన్నావ్ నువ్వు ?

ఇంట్లో వాళ్ళకు ఇష్టం లేదు కదురా

అన్నయ్యా సాకేత అంటే, నీ కిష్టంలేదా ? ముందిది చెప్పు

ఇష్టమే కానీ,

కానీ లేదూ ఏమీ లేదు నీ కిష్టం అయినప్పుడు ఎవరికిష్టం లేకపోతేనేం ?

కాదురా కరుణా అమ్మ అమ్మకిష్టం లేకుండా

అమ్మకాదుగా అన్నయ్యా చేసుకునేది నువ్వు రేపు కలకాలం కాపురం చెయ్యాల్సింది నువ్వు

అవుననుకో కానీ

అన్నగారి నాన్చుడు చూస్తుంటే చికాకు వేసింది కరుణకు ఆమెకు హఠాత్తుగా తోచింది

జరిగిన కథ-2 : స్వామీజీ ఆశ్రమంలో పార్వతమ్మత్తయ్యను చూచిన సాకేతకు గతం గుర్తుకు వస్తుంది- పార్వతమ్మత్తయ్య కొడుకు శ్రీధర్‌కు తనంటే ఇష్టం ఉన్నా తల్లి మాటను మీరలేక తనను వివాహం చేసుకోను నిరాకరించాడు.

అన్నగారు సాకేత ముందు కూడా ఇలాగే నాన్చి ఉంటాడు అనే విషయం

"సాకేతకూ ఇలాగే చెప్పావా ?

ఊఁ

అంటే సాకేతను ఒదులుకుంటావన్నమాట

"ఏం చెయ్యనురా అమ్మ

అమ్మ అమ్మ పెద్ద శ్రీరామచంద్రుడు ఇవ్వాళ కాదన్న అమ్మ రేపు పెళ్ళయ్యాక ఆమే సర్దుకుంటుంది కానీ, ఇవ్వాళ అమ్మకోసం నీ కిష్టమైన అమ్మాయిని ఒదులుకుంటే రేపు విచారించాల్సి వస్తుంది

కరుణకోపం చూస్తూ మౌనంగా ఉండిపోయాడు శ్రీధర్

అతనికి సాకేత అంటే ఇష్టం అందులో అబద్ధం ఏమీ లేదు కానీ పెద్దవాళ్ళకు ఇష్టం లేకుండా ఆమెను సొంతం చేసుకునేందుకు ధైర్యం చాలడంలేదు

మరోసారి ఆలోచించన్నయ్యా మగవాడివి కదా! ఆ మాత్రం ధైర్యం చెయ్యలేవా?

కరుణా! ఏం చేయ్యమంటావు చెప్పరా?

ఏముందన్నయ్యా గుట్టు చప్పుడు కాకుండా సాకేతను రిజిష్టర్ మారేజి చేసుకో అమ్మ రాజీ పడితే సరేసరి లేదూ నీకు ఉద్యోగం దొరికి నీ కాళ్ళమీద నువ్వు నిలబడేవరకూ సాకేత వాళ్ళింట్లోనే ఉంటుంది లేదూ నీకు ఉద్యోగం వచ్చేవరకూ ఆగమనిఅయినా చెప్పు. అలా అయినా తనకు ఇష్టమే

కరుణా పెద్దవాళ్ళ కిష్టం లేకుండా ఇదంతా గ్రాడ్యుయేట్ అయిన తన అన్నగారి పిరికితనం చూస్తున్న కరుణకు ఆశ్చర్యంతో పాటు కించిత్ అసహ్యం కూడా కలిగింది తనకిష్టం అయిన అమ్మాయిని, తన చిన్ననాటి చెలిని తనంటే ప్రాణం పెట్టే స్త్రీని పెద్దవాళ్ళ కిష్టంలేదనే నెపంతో ఎంత తేలికగా విడిచిపెట్ట గలుగుతున్నాడో చూస్తున్న కరుణకు బాధ కలిగింది స్త్రీ స్త్రీ కోరిక స్త్రీ ప్రేమ పురుషుని దృష్టిలో ఎంత అల్పమైనవో చూస్తున్న కరుణకు ఆవేదన కలిగింది

పదిహేను సంవత్సరాలు నిండేప్పటికే శారీరక పరిపూర్ణతతో పాటు మానసిక పరిపక్వత కూడా సాధించుకుంటుంది స్త్రీ

పరిణీత చెందిన మనస్సుతో వివేకంగా ఆలోచించగలుగుతుంది తానేమిటో తన కోరిక ఏమిటో తన మార్గం ఏమిటో పూర్తిగా గ్రహించగలుగుతుంది

ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగల స్థిరత్వం, పరిణీతి కలుగుతాయి కానీ, పురుషునిలో అంతటి మానసిక పరిణీతి కలిగేందుకు అతనికి కనీసం పాతిక సంవత్సరాలయినా నిండాల్సి ఉంటుంది

మెంటల్ మెచ్యూరిటీ కలగని పురుషుడు తనకేది కావాలో తన మనస్సు దేనిని బలంగా కోరుకుంటుందో తను ఎరగడు

నిశ్చితమైన ఇష్టాలూ, అయిష్టాలూ ఉండవు

ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోలేడు

ఇది అర్థం చేసుకోలేని కరుణ అన్నగారి పిరికితనాన్ని మనస్సులోనే నిరసించింది

*   *   *   *   *


సాకేత రోషపడింది


అంతా భ్రాంతియేనా , జీవితానా వెలుగింతేనా ? ఆశా నిరాశేనా ? మిగిలేదీ చింతేనా ?

రేడియో శ్రీలంకనుండి మీరు కోరిన పాత పాటల కార్యక్రమంలో దేవదాసులో రాణి పాడిన పాట ప్రసారమవుతూంది

పడక కుర్చీలో పడుకుని కళ్ళు మూసుకుని పాట వింటున్న సాకేత కళ్ళు విప్పి రేడియో వంక చూసింది

విరక్తి నిండిన ఓ చిరు మందహాసం ఆమె పెదవులపై పాకి వెలసి-పోయింది





ఎద వీణ మ్రోగిన వేళ

హుఁ కథలాగే ఉంది తన బ్రతుకు

తన బ్రతుకులాగే ఉంది పాట తిరిగి ఓ పేలవమైన చిరునవ్వు పెదవులపై పాకింది కళ్లల్లో నీళ్ళు చేరాయి

"అమ్మాయ్ సత్యా! ఇంకా అలాగే కూర్చున్నావా ?" రాధమ్మగారు గదిలోకి వచ్చి నిర్లిప్తంగా కూర్చున్న సాకేతను చూస్తూ అంది

సాకేత తల్లి ప్రశ్నకు మౌనంగా ఉండిపోయింది

అప్పటికే సాకేత కళ్ల నిండుగా నీరు నిండుకుంది

కళ్ళు తెరిస్తే ఆ కన్నీళ్ళు తల్లి కంట పడక తప్పవు సాకేతకు అది ఇష్టం లేదు

అందుకే కళ్ళు విప్పలేదు పెదవి కదపలేదు "అమ్మాయ్ లేమ్మా! వాళ్ళు వచ్చే వేళయింది "

"అలాగే అమ్మా ' దుఃఖాన్ని దిగమింగి అతి కష్టం మీద జవాబు చెప్పింది ఆ వచ్చే వాళ్ల కోసం తల్లి రెండు రోజులుగా శ్రమపడుతూంది వంటరిగా అంత క్రితం రోజే ఇల్లు నీట్‌గా సర్ది పెట్టింది

ఉదయం నుండీ ఏవేవో ఫలహారాలు కూడా తయారు చేసింది

తల్లిని బాధ పెట్టడం ఇష్టం ఉండదు సాకేతకు

తన దురదృష్టానికి ఇంట్లో అందరినీ హింసించడం ఏం న్యాయం ?

సాకేత ఈజీ ఛైర్‌లో నుండి లేచి సోపు, టవలు తీసుకుని బాత్ రూం వైపు వెళ్లడం చూసిన రాధమ్మగారు హడావిడిగా వంటింట్లో వెళ్లిపోయారు తిరిగి

బాత్ రూంలో గచ్చు మీద కూర్చుని మోకాళ్లలో తల ఉంచుకుని అలాగే ఉండిపోయింది చాలాసేపు

ఇదిగో రాధా అమ్మాయ్ అమ్మాయ్ ఏదీ ? తయారయిందా? వాళ్ళు వచ్చే వేళయింది సాగర్ ఇంకా రాలేదా ?

ప్రశ్నమీద ప్రశ్న వేస్తూ హడావిడిగా ఇంట్లోకి వచ్చారు రాజారావుగారు భర్తను చూస్తుంటే రాధమ్మకు చాలా జాలివేసింది

రాజారావు స్వతహగా చాలా నిర్భరమైన మనిషి అభ్యుదయ భావాలు కలవారు

వివాహాల విషయంలో కట్న రూపంగా జరిగే బేరసారాలు ఆయనకు సుతారామూ ఇష్టం ఉండదు

ఆ రోజుల్లోనే ఆయన కానీ కట్నం తీసుకోకుండా రాధమ్మను వివాహం చేసుకున్నారు

మీ అమ్మాయి మీ ఇష్టం మీరు ఆమె కేమయినా ఇవ్వదలచుకుంటే నా అభ్యంతరం లేదు అది మీ ఇష్టం ఆమె ఇష్టం

అంత నిష్కర్షగా చెప్పారు రాజారావుగారు పెళ్లికి ముందు "పిల్లాడు కట్నం వద్దంటున్నాడు కొంపతీసి ఏమీ అనే అనుమానాలు కూడా చోటుచేసుకున్నాయి ఆడపిల్లవైపు బంధు వర్గానికి క్రొత్తను జీర్ణించుకోడం కూడా కష్టమె

చివరకు ఆయన ఆదర్శాల మేరకే రాధతో ఆయన పెళ్లి జరిగింది రాజారావుగారికి తన కొడుకు సాగర్‌కు కూడా కట్నం తీసుకునే ఉద్దేశంలేదు

కానయితే సాకేత విషయంలో మాత్రం అతను తన సిద్ధాతాలకు పూర్తిగా దూరం అయ్యారు

సిద్ధాంతాలకోసం తన బిడ్డ బ్రతుకు బలి చెయ్యలేడు తనకున్న చివరి పైసావరకూ ఇచ్చైనా సరే తన బిడ్డ బ్రతుక్కు బంగారం బాట వెయ్యాలి

మీరు హడావిడి పడకండి అమ్మాయ్ స్నానానికి వెళ్లింది కాసిని మజ్జిగ ఇవ్వనా ?'

"వద్దులేగానీ, అమ్మాయి ఎలా ఉంది ?

రాధమ్మ దీర్ఘంగా నిట్టూర్చింది

మధ్య రకం మానవులు

వీళ్ళు కలిమి లేముల కడలితరగలు
అతిధులను ఆహ్వానిస్తూ
అందమైన రగుల దుప్పటి పరుస్తూంటారు- దాని
అడుగున దాగిన చిరుగుల పరుపును మాత్రం
కనబడనివ్వరు....

వీళ్ళు సందె మబ్బుల ఇంద్ర ధనువులు
సాంఘిక సమానత్వం కోసం
విలువల వలువలు ధరిస్తూంటారు- దాని
పొరుగున దాగిన చిరుగుల బనియన్‌ని మాత్రం
కనబడనివ్వరు....

వీళ్ళు కృష్ణ పక్షపు వెన్నెల నీడలు
సంఘంలో సాటివారి మధ్య
చిరునవ్వులు వెలయిస్తూ సంచరిస్తుంటారు- వాటి
మరుగున దాగిన దుఃఖాలని, కన్నీళ్ళని మాత్రం
కనబడనివ్వరు.

వీళ్ళ మొహాలు మోహన రాగమాలపిస్తుంటాయి
మానసాలు నాదనామక్రియలో విలపిస్తుంటాయి.

— సురాశర్మ

పెదవి విప్పకుండా చెప్పిన పని చేస్తుంది ఒక్క నెలలోపలే ఎలాంటి పిల్ల ఎలా అయిపోయింది ?"

రాజారావుగారు తల దించుకున్నారు

అవును చిట్టితల్లి దుఃఖానికి తనే కారణం

తను పేదవాడిగా పుట్టడమే తన నేరం

మరొక రెవరికయినా పుట్టి ఉంటే తన చిట్టి తల్లి సాకేత కింత దుఃఖం సంభవించి ఉండేది కాదు

భర్త విచారాన్ని చూసిన రాధమ్మ బాధ పడింది

"మీరు అనవసరంగా బాధపడకండి ఎలా రాసి ఉంటే అలా జరుగుతుంది మనం అనుకున్నట్లు జరుగుతాయా అన్నీను ఎంత ప్రాప్తమో అంతే

"కానీ, సాకేత దుఃఖానికి పూర్తి బాధ్యత మనదే రాధా పసివాళ్ళను చిన్నప్పటినుండీ అలాంటి భావంతో పెంచడం మనదే తప్పు

"నిజమే ఏం చేద్దాం చెప్పండి మనం మాత్రం ఇలా అవుతుందని అనుకున్నామా ? మనుషులు ఏ ఘడియకు ఎలా మారుతారో ఎవరు చెప్పగలరు

"అంతేలే నువ్వు చెప్పిందే నిజం రాధా

రాజారావుగారు లేచి గదిలోకి వెళ్ళబోతూ సాగర్ వచ్చిన అలికిడి అవడంతో గుమ్మం దగ్గరకు వెళ్ళారు కంగారుగా వచ్చిన వాళ్ళను చూస్తూ "రండి, రండి అక్కయ్యగారూ బావగారు రాలేదా ? రా బాబూ ఇలా కూర్చోండి " తనలోని కంగారు బయట పడకుండా సర్దుకుంటూ అన్నారు రాజారావుగారు వచ్చిన వాళ్ళిద్దరూ లోపలికి వచ్చి కుర్చీల్లో కూర్చున్నారు

సాగర్ వంటింట్లోకి వెళ్ళాడు వాళ్ళు వచ్చిన విషయం తల్లితో చెప్పేందుకు రాధమ్మగారు పవిట చెంగు నిండుగా కప్పుకుంటూ బయటికి వచ్చారు "వదినగారూ అన్నయ్యగారు రాలేదా ? నవ్వుతూ పలకరించింది రాధమ్మ

"ఏదీ మీ అన్నయ్యగారికి తీరుబడి ఎక్కడా ? ఆయనా ఆయన వ్యాపారం . అంతే మరో విషయం పట్టించుకోరుగదా "

"ప్రయాణం కులాసాగా జరిగిందా ?"

"అబ్బబ్బ ఏ ప్రయాణం అసలే మండే ఎండలు దానికి తోడుగా పెళ్ళిళ్ల సీజనా బస్సుల్లో కాలు కదిపేందుకు లేదనుకోండి ఏమైనా ఈ కాలంలో ప్రయాణాలు పెట్టుకోకూడదు సుమండీ " రాధమ్మా, జానకమ్మా ఇద్దరూ మాట్లాడకుండానే ఇద్దరూ ఒకరినొకరు కళ్ళతోనే అంచనా వేసుకుంటున్నారు

జానకమ్మ వయస్సు నలభై దాటుతున్నా అంతకంటే పదేళ్ళు చిన్నదానిలా సన్నగా రివటలా ఉంది తెలివైన చురుకైన కళ్ళూ మంచి మాటకారి

ఎంత క్రొత్తవాళ్ళనూ ఇట్టే పరిచయం చేసుకోగల మాట తీరూ

ముప్పై అయిదేళ్ల రాధమ్మ జానకమ్మకంటే కూడా పెద్దగా కనిపిస్తూంది

"వదినగారూ, మీరు కూర్చోండి నేను కాఫీలు తెస్తాను "

"కాఫీలకేం తొందరమ్మా ముందు మా కోడల్ని చూపించండి " నవ్వుతూ అంది జానకమ్మ

"కోడలు" అన్నమాటకు రాధమ్మ సంతోషించింది

పెళ్లి కొడుకు నీట్‌గా అమర్చిన గదినీ, గోడలకు ఉన్న ఫొటోలనూ, క్యాండర్లనూ చూస్తున్నాడు

రాజారావుగారు ఏదో మాట్లాడుతూ కుర్రాడి వంక కుతూహలంగా చూస్తున్నారు పెళ్లి కొడుకు ఛామనఛాయలో తల్లిగా సన్నగా పొడవుగా ఉన్నాడు కళగల మొహం

సాకేత అందానికి దీటు రాలేకపోయినా ఫరవాలేదనిపించేలా ఉన్నాడు తృప్తిగా నిట్టూర్చారు రాజారావుగారు

రాజారావుగారితో క్లుప్తంగా మాట్లాడుతూ క్యాండర్ల వంక ఆసక్తిగా చూస్తున్నాడు పెళ్లికొడుకు

ఫలహారాలు సర్దిన ట్రేతో వచ్చింది సాకేత

ఇటీవల టిక్కలి సాహిత్య సాంస్కృతిక సమాజాధ్యక్షులు శ్రీ ఆర్ పద్మనాభరావు, ప్రముఖ కేరమ్సు ఆటగాడు శ్రీ రాజబాల మాణిక్యాలరావు (పాలకొల్లు)ని సత్కరిస్తున్న దృశ్యం



ఈ చదరంగాన్ని మోస్తున్నదెవరు?

—నిఖిలేశ్వర్

పదవులను పదిలం చేసుకునే వేటలో
ప్రజలను- అంతరాత్మ ఘోషలను మరచిన
గాలివాటం రాజకీయాల "ప్రజాప్రతినిధులు"
ఏ డబ్బు వరదొస్తే
ఏ పదవిగాలి వీస్తే
అటే ఆడేపాడే ఆట బొమ్మలు!
మనందరి వోట్ల పారలతో
మనకే గోతులు తవ్వుతున్న వాళ్ళు
ఆశయబలం లేని పాన "పావులు"!
జన సామాన్యం పైకెత్తిన
ఎత్తైన సార్వభౌమిక పీఠంపై
ఎవరి చలువ వల్ల రాజ్యమేలుతున్నది అమ్మ?
మన ఊపిరితో నడిచే చైతన్య రథంపై
అవతార పురుషుడి వేషమేసిన అన్న,
తన అడుగాజ్ఞలలో ఆకైనా కదలదని
అంతా తన స్వయం భూశక్తి అని
పార్టీ స్వామాన్నే మరచిన తరుణంలో
"అదృశ్య హస్తం" విసురుతో
తిరిగి జనంలో స్థానం వెతుక్కోగానే
ముందుకు దూకిన ప్రజా బలం
కసిన రాజకీయ చైతన్యం చూపినా,
అసలు ఈ రాజకీయ చదరంగాన్ని-
మోస్తున్నదెవరనే ప్రశ్నతో ఎంతమంది?
ప్రతి క్షణం మరింతగా
గోతిలోకి కూరుకపోతున్న వారెవరు?
నువ్వూ - నేనూ - మనమంతా!!
మనకు తాత్కాలికంగా ఎర వేస్తున్న
బహు దూరపు సంక్షేమ రాజ్యం కోసం
ప్రాథమిక హక్కులనే కాలరాస్తున్నపుడు
ఈ వ్యవస్థా చదరంగంలో అదే పావులను
ఆ పావులను అదిలించే నియంతలను
నియంతల్ని పెంచి పోషించే వ్యవస్థను
కూల్చేదాకా
అసలు స్వేచ్ఛ లేదు
మనదనే బతుకు లేదు!

ఎద వీణ మ్రోగిన వేళ

ట్రే బల్లమీద ఉంచి అక్కడే పరచి ఉంచిన చాప మీద తలవంచుకుని కూర్చుంది

జానకమ్మ సాకేత వంక పరిశీలనగా చూసింది

తెల్లని ఉప్పాడ జరీ చీర, తెల్లని బ్లౌజులో, సాకేత పచ్చని శరీరం బంగారంలా మెరుస్తుంది ,

"ఈ పిల్లది ఎంత పసిమిచ్ఛాయ " అనుకుంటూ ఆశ్చర్యపోయింది జానకమ్మ

"చనువుగా వెళ్ళి తనూ చాపమీద కూర్చుంటూ, "నీ పేరేమిటమ్మా" అంది సాకేత చేతిని ఆప్యాయంగా తన చేతిలోకి తీసుకుంటూ

"సాకేత"

"సా కే త అదేం పేరు ?"

"మావఁగారు పండితులు వదినగారూ ఆయనే అమ్మాయికి నామకరణం చేశారు మేమంతా "సత్యా" అని పిలుస్తుంటాము మీరూ అలాగే పిలుచుకోవచ్చు లేదూ, పేరు మార్చుకున్నా మీ ఇష్టం "

పేరు నచ్చలేదనే కారణంగా సంబంధం ఎక్కడ కుదరకుండా పోతుందో అన్నంత కంగారుగా వివరణ ఇచ్చింది రాధమ్మ

"మా కోడలి పేరుకేం వదినగారూ బంగారంలా ఉంది అయినా ఇవ్వాళా రేపూ ఎంత క్రొత్త పేరూ, ఎప్పుడూ వినని పేరూ పెట్టుకుంటే అంత ఫ్యాషన్

రాధమ్మ, పెళ్ళికొడుక్కూ జానకమ్మకూ టిఫిన్ ప్లేట్లు అందించి లోపలికి వెళ్ళింది ఖీ కలిపేందుకు

"చూడమ్మా సత్యా ఇక్కడ అంత పరాయి వాళ్ళెవరున్నారు ? నేనెలాగూ నీకు కాబోయే అత్తగార్నేగా కాస్త తలఎత్తి అబ్బాయి వంక చూడు "" నవ్వుతూ అంది జానకమ్మ

సాకేత తల మరింత ఒంగిపోయింది

"ఈమె చాలా కలుపుగోలు మనిషిలా ఉంది " అనుకుంది సాకేత తుమ్మెద రెక్కలవంటి నల్లని ఒత్తయిన కేశరాశి సాకేత ప్రత్యేక ఆకర్షణ నల్లగా, బరువుగా భుజంమీదినుండి నడుం క్రిందకు జారిన జడను చేతుల్లోకి తీసుకుంటూ, "నీ జుట్టు చాలా ముద్దుగా ఉందమ్మాయ్ " అంది ప్రశంశా పూర్వకంగా

సవరం ఉందో లేదో నిర్ధారణకోసం అనే విషయం సాకేతకు తెలీదు పాదాలమీద జీరాడుతున్న కుచ్చిళ్ల అంచును చేత్తో పట్టుకుని, ఈ చీర ఎక్కడ కొన్నారు వదినగారూ ?" అంది రాధమ్మను చూస్తూ

రాధమ్మ ఆ ప్రశ్నకు జవాబు చెబుతూ చీరను సాకేత పాదాలపైకి జరుపుతూ ఆ పాదాలను ప్రదర్శనకు పెట్టింది

మెత్తగా, పచ్చగా ఉన్న చిన్ని నాజూకయిన పావురాయి పాదాలు .. తృప్తిగా తల ఊపింది జానకమ్మ

"ఏం చదువుకున్నావ్. ?"

"ఇంటర్ అండీ "

"వంట చేయడం వచ్చా ?"

వచ్చునన్నట్లుగా తల ఊపింది

"మా అమ్మాయి నా కంటే కూడా వంట బాగా చేస్తుందండీ వదినగారూ " రాధమ్మ కల్పించుకుని కూతురి వంటను పొగిడింది

"పాటలు వచ్చా ?"

"రావు "

"సంసారం చేసుకునే పిల్లకు సంగీతం ఎందుకని నేర్పించలేదు వదినగారూ "

"ఒకప్పుడు అలా అనుకునే వాళ్ళు కానీండి, ఇప్పుడు కళను గౌరవిస్తున్నారు కళ అందరికీ కావలసిందే కదా




జలుబూ, పడిశెంతో పాపకి కంటికి కునుకులేదు

విక్స్ వేపోరబ్‌తో యిక ఆ రాత్రే హాయిగా నిద్ర పట్టింది
(అప్పుడే మరి తల్లి మమత కనిపించేది)

ఈ జలుబుతో వచ్చిన తిప్పలేమిటంటే, తన దాకా వస్తేనేగాని తెలియదు మరి. అవడానికి మామూలు జలుబే, కాని దాంతో రాత్రంతా నిద్రకి నోచుకోరు. యిక ముక్కు దిబ్బెడ వెయ్యడం, కారడం. ఖళ్ళు - ఖళ్ళుమని దగ్గు, ఒళ్ళంతా నెప్పులూను. పడిశెం పది రోగాల పెట్టు! పసిపాప ఎలా భరించగలదు గనక! అటువంటప్పుడేగదా తల్లి ఆపేక్ష, చల్లని చేతుల చమత్కారం కనిపించేది- పాప ముక్కుకీ, గుండెలకీ, గొంతుకీ, వీపుకి ఆ ఆపేక్షతో విక్స్ వేపోరబ్ రాసినప్పుడు. ఆ. వీపుమీద విక్స్ వేపోరబ్ రాయడం మర్చిపోకండేం? అలా చెయ్యకపోతే, మీరు పడ్డ శ్రమంతా అపూర్తంగానే ఉండిపోతుందిక. మమతతో నిండిన మాలీసుతో తన క్రియని ప్రారంభిస్తుందిక. దీనిలోని ఔషధీయుక్తమైన ఆవిరితో ముక్కుదిబ్బెడ పోతుంది. మరి దాంతోనే శరీరంపైన దీని ప్రభావంతో ఒంటి నెప్పినుంచి ఉపశమనం కలుగుతుంది.

ఈ రకంగా మమతతో నిండిన ఉపచారంతో పాప హాయిగా నిద్రపోతుంది. యిక ప్రొద్దున్నే కళ్ళు తెరవగానే మునపటిలాగా కులాసాగా వుంటుంది.





విక్స్ వేపోరబ్

ఇస్తుంది హాయిగా
ఊపిరి పీల్చుకునేలాంటి ఉపశమనం
ఇక కులాసాగా ఉండగలిగే అనుభవం.

ఇప్పుడు లభిస్తున్న

డీలక్స్

నిరోధ్

మరింత నునుపైనది



సున్నిత మనస్కులైన దంపతులకు

అయిదింటికి
రూ. 1/-

★ ఉత్తమ మైన నాణ్యత గలది.
★ ఎలక్ట్రానిక్ సాదనాలతో పరీక్షింపబడినది.

అన్ని పెద్ద పట్టణాలలో
విక్రయింపబడుచున్నది

davp 84/28

రాధమ్మ మౌనంగా ఉండిపోయింది

తన కూతురికి సంగీతం రాకపోవడం ఒక డిస్ క్వాలిఫికేషన్ అయ్యింది అనుకుంది మనస్సులో

"కుట్లూ, అల్లికలూ ఏమైనా వచ్చా ?"

"వచ్చు "

అంతులేకుండా సాగిపోతున్న ఇంటర్వ్యూలాంటి ఈ పెళ్ళి చూపుల ఘట్టం ఎప్పటికి అయిపోతుందా అన్నట్లు ఊపిరి బిగించుకుని ముళ్ళమీద కూర్చున్నట్లు కూర్చుంది సాకేత

"అబ్బాయ్ ఏమైనా అడుగుతావురా ?" అంది కొడుకును చూస్తూ లేదన్నట్లుగా తల ఊపాడు పెళ్ళికొడుకు

ఇంటర్వ్యూ పూర్తయినట్లుంది

"అమ్మాయ్ సత్యా! ఇంక నువ్వు లోపలికి వెళ్ళమ్మా " అంది జానకమ్మ

సాకేత నెమ్మదిగా లేచి లోపలికి వెళ్ళిపోయింది

"వదినగారూ మాకు పిల్ల నచ్చింది "

"సంతోషం వదినగారూ " అంది రాధమ్మ ఆనందంతో తబ్బిబ్బులవుతూ "అక్కయ్యగారూ! బావగారు కూడా వచ్చి ఉంటే ఆ మిగతా విషయాలు కూడా మాట్లాడుకునే వని

"ఫరవాలేదు అన్నయ్యగారూ ఆయనగారు మా యిష్టాన్ని ఎప్పుడూ కాదనరు "

"వదినగారూ మీ అభిప్రాయం చెబితే ఆ పైన మా ప్రయత్నాల్లో ఉంటాం " అణకువగా అంది రాధమ్మ

"ఏముంది వదినగారూ, డబ్బు శాశ్వతం కాదు అభిమానాలే ప్రధానం మా వాడికి పాతిక వేలు ఇస్తామని వస్తున్నారనుకోండి "

రాజారావుగారికి గుండెల్లో రాయి పడింది

ఈ ప్రపంచం అంతా డబ్బు మయమేనా ? ఈ ప్రశ్నకు ఆయన జవాబు చెప్పుకోక ముందే జానకమ్మ అంది, "చూడండి అన్నయ్యగారూ, పిల్ల నచ్చింది కాబట్టి " రాధమ్మా, రాజారావుగారు ఊపిరి బిగపట్టుకుని వింటున్నారు

"ఇరవైవేలివ్వండి "

దంపతులిద్దరూ తేలికగా ఊపిరి తీసుకున్నారు వాళ్ళ నెత్తిన పాలు-పోసినట్లయింది

ఆ క్షణంలో జానకమ్మ తమను ఉద్ధరించేందుకు దిగివచ్చిన దేవతలా కనిపించింది

వింటూన్న సాకేత అదిరి పడింది

లోపల దిండులో తలదూర్చి పడుకుని వున్న సాకేతకు బయట హాలులోని మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి

ఆ క్షణంలో సాకేతకు ఆ పెళ్ళి కుదరడం కంటే కుదరక పోవడంలోనే ఆనందం

జానకమ్మ చూపిన వితరణ ఆ క్షణంలో సాకేతకు ఏ మాత్రం ఆనందం కలిగించలేకపోయింది

పైగా దుఃఖం ముంచుకు వచ్చి దిండులో తలదూర్చి కుమిలి కుమిలి ఏడ్చింది

"అబ్బాయి ఏం చదువుకున్నాడండీ ?" హాల్లో కూర్చున్న రాధమ్మగారు అడిగారు భర్తను

"ఇంటర్ పాసయ్యాడట "

"అంటే మన అమ్మాయి అంతేనన్నమాట

"ఔను "

"ఉద్యోగం ?

"ఉద్యోగం ఏమీ లేదు వ్యాపారం ఉంది అదే చూసుకుంటున్నాడు సొంత ఇల్లూ పొలమూ ఉన్నాయి

ఒక్కడే కొడుకు ఆడపిల్లకు సంబంధం కుదిరే ఉందిట ఇదీ కుదిరితే రెండుపెళ్ళిళ్ళూ ఒకేసారి చేసేయాలని ఉద్దేశం అట మంచి సంబంధమే అనిపిస్తుంది "

"ఇంతకూ అబ్బాయి పేరేమిటండీ ?"

"మాధవరావు అట చామన ఛాయలో ఉన్నా కుర్రాడు ఈడూ - జోడూ బాగానే ఉన్నాడు కదూ ?"

"అమ్మాయి అదృష్టం వియ్యపురాలు చాలా కలుపుగోలు మనిషిలా ఉంది "

"అమ్మాయిని కనుక్కున్నావా ?"

"లేదు మీరే కనుక్కోండి "

"ఏం చేస్తోందీ ?"

"ఆ గదిలో పడుకుని ఉంటుంది "

"సాకేతా "

తండ్రి కేక విని, కళ్ళు తుడుచుకుని బయటికి వచ్చింది సాకేత

"రామ్మా కూర్చో "

తల్లి ప్రక్కగా కూర్చుంది సాకేత నేల వంక చూస్తూ

"అమ్మా అబ్బాయిని చూసావుగా నీ అభిప్రాయం ఏమిటి ?"

సూటిగా అడిగారు రాజారావుగారు

మౌనంగా ఉండిపోయింది సాకేత

"చెప్పు తల్లీ నువ్వు మంచి చెడ్డా తెలిసిన దానవు , బాగా ఆలోచించుకో ఎన్నో అనుకుంటుంటాం అనుకున్నవి అనుకున్నట్లుగా జరిగితే అదృష్టమే కానినాడు జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకోవాలే తప్ప పిరికి వాళ్ళుగా పారిపోకూడదు "

కళ్ళల్లో సుళ్ళు తిరుగుతున్న కన్నీటిని ఆపుకుని, 'మీ ఇష్టం నాన్నా' అంది బలవంతంగా గొంతు పెగుల్చుకుని

ఆ కన్న వారికి తెలుసు కూతురి గుండెలోని దుఃఖం

"మీ ఇష్టం నాన్నా " అన్న సాకేత వంక జాలిగా చూశారు రాజారావుగారు

(ఇంకా ఉంది)

ఇటీవల మచిలీపట్నం లేడీస్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం సందర్భంగా ప్రదర్శించిన 'వశీకరణం' నాటకంలోని ఒక దృశ్యంలో శ్రీమతులు పి సీత, ఎ సరోజామూర్తి, లక్ష్మీ తాయారు



ప్రశ్నావళి
కె. రామలక్ష్మి

పూర్ణశ్రీ – ఆలూరు

జీవితం – సెంటిమెంట్ అంటాను మీరేమంటారు?

★ జీవితమే సెంటిమెంటు అది లేకపోతే బ్రతుకు భారంగా తోస్తుంది

మా పాఠకులకు జవాబులిచ్చి మీ జుట్టు తెల్లబడిపోయిందనుకుంటాను ఔనా?

★ జవాబు లిచ్చి కాకపోయినా – తెల్లబడకుండా వుంటుందా? కావలిస్తే తుమ్మెద రెక్కల్లా చేసుకోవచ్చు కాని టైమ్ వేస్టు ఇంక

బెంగాలులో 1888 లో సతీ సహగమనం క్రింద 800 మంది స్త్రీలు మరణించారట ఈ ఆచారం యిప్పట్లో వుంటే – ఎలా వుండేవారు?

★ సతీ సహగమనం అక్కర్లేకుండానే ఆడవారి ఆత్మహత్యలూ అధికంగా వున్నాయి – పరిస్థితుల ధర్మమా అని

ఎన్. ఎస్. ఎమ్. – కడప

పాత రోజులలో ఒకటికి పది కాన్పులు కన్నా కూడా కరువులు కాటకాలు ఏ కష్టాలూ లేవు ఈ రోజుల్లో ఆపరేషన్లు చేయించుకుంటున్నా – కరువులే –

★ గతంలో పొరపాట్లు వర్తమానాన్ని నాశనం చేస్తామంటారు దీన్నే!?

కట్నాలు ఎవరూ తీసుకోకుండా వుండడం లేదు అయినా రోజూ పేపర్లలో స్త్రీలని కష్టాలు పెడుతున్నారని చూస్తున్నాం. దీనికి సమాధానం?

★ కుళ్ళు కంపు త్వరగా వ్యాపించుతుంది – అలాగే కట్నం తీసుకునే వాళ్ళే ఎక్కువగా కన్పిస్తారు. ఎంతో మంది తీసుకోకుండా వుంటున్నా. కట్నం ప్రభుత్వం, సంస్కర్తలు ఏం చేసినా పోయేది కాదు. ఎవరికి వారు – తీసుకోవలసిన చర్య, చేసుకోవలసిన నిర్ణయం అని నా అభిప్రాయం.

పి. కె. ఆర్. – జె. నగర్ (బరోడా)

అక్కయ్యా మీ జవాబులు నాకు చాలా ఆనందాన్ని యిస్తుంటాయి సిగ్గు, నీతి, మానము లేనిది సినిమా అని నిర్వచిస్తాను

★ అది మీ ప్రేక్షకులు పైకి చెప్పే నిర్వచనం సినిమా వ్యాపార కళ దీంట్లో లక్షలాది మంది జీవిస్తున్నారు కోట్ల రూపాయలు తిరుగుతున్నాయి ఇది నీతి మారినది, సిగ్గు లేనిది, మానము లేనిది ఎలా అవుతుంది? ఈ రోజు సినిమా లెలా వున్నా – అవి అలా వుండడానికి కారణం – మీరు – ప్రేక్షకులు

వెంకట్ – ఉరవకొండ

నేటి విద్యా విధానాన్ని సంస్కరించవలసిన అవసరం వుందంటారా?

★ ఎంతేనా వుంది మరీ దండగమారి డిగ్రీలుగా తయారైంది చేసే డాక్టరేట్లకీ ఓ అర్థం పర్థం కనిపించదు – రోజులు దొర్లించడం మినహా చదువు అయిందనిపించేసరికి – సంపాదించుకోందుకో దారి చూపని చదువెందుకు? విజ్ఞాన సముపార్జనకా? – సిలబస్సులు అందుకూ దోహదకారిగా లేవు భక్తి లేని పూజగా తయారైంది చదువు

గంగ, యమున, బ్రహ్మపుత్ర – మొదలైన నదులను స్త్రీత్వాలుగా పోలుస్తారెందుకు కవులు.

★ నది స్త్రీ లింగం – వ్యాకరణ రీత్యా. వంక దొరికితే చాలు ఒక్క నదులనేం కర్మ, లైటు స్తంభాలని కూడా స్త్రీలతో పోల్చకలరు కవులు!

ఎం. వి. ఎస్. పి. – కాకినాడ


ఈ రోజుల్లో తాము చెడిపోతున్నామని బాధ పడే వారి కంటే ఇతరులు బాగుపడిపోతున్నారని బాధపడే వాళ్ళు ఎక్కువయ్యారు, ఎందుకంటారు?

★ కాల మహిమ జనాభా ఎక్కువ అవుతున్న కొద్దీ – అదో – ఇదో చేసే వారి సంఖ్యా పెరక్క తప్పదు కద!

ఎం. వి. – వరంగల్

ఈ సమాజంలో వర కట్నం పీడిస్తూనే ఉంటుంది దీన్ని రూపు మాపడం మన సాధ్యం కాదని అంటారు

★ పట్టుదల వుంటే సాధ్యం కానిదంటూ వుండదు వరకట్నం వ్యక్తిగతం నుంచి సామాజిక సమస్యగా రూపాంతరం చెందేసింది అందుకే నలుగురూ నాలుగు రకాలుకా వాదించి – అసలు పని జరక్కుండా – చేస్తున్నారనిపిస్తోంది □



సీరియల్

ఓ కొమ్మ కథ

అన్నపూర్ణ

28

(గత సంచిక తరువాయి)

భీమసేనరావు మొత్తానికి తను అన్నమాట నిలబెట్టుకున్నాడు లలితాబాయితో అమృతకు ఎలాంటి పేచీ లేకుండా చేయటం ఒకటి, రెండవది 'చారెడేసి కళ్ళు' తీయబోతున్న నిర్మాత మామిళ్ళ మంగారావుకు అమృతను చూపించి 'ఈమె తన సినిమా కోసమే పుట్టి మద్రాసు వచ్చిందా ?' అన్న భావన అతడిలో కలిగేట్టు చేశాడు.

... యువతి ఎవరికైనా ఛాన్స్ వస్తే ... సినిమాల్లో నటించగల్గుతున్నందుకు ఎంత తృప్తి, ఆనందం అనుభవించేదో! కానీ, అమృతకు తను సినీఫీల్డులో అడుగు పెట్టినందుకు చాలా విచారంగా ఉంది స్క్రీన్ టెస్ట్ పేరిట స్టూడియోలో జరిగిన తతంగం ఆమెను కలవర పరచిన మాట నిజం గ్రీన్ రూమ్‌లో మేకప్ మెన్ వెధవ చూపులు చూస్తూ రంగు పులిమే నెపంతో తన బుగ్గలు వాచిపోయేలా కొట్టాడు. అసిస్టెంట్ డైరెక్టర్ సోషల్‌గా తనమీద చేతులు వేసి— ఒక సన్నివేశం వివరించాడు డేన్స్ డైరెక్టర్ 'ఇలా' 'ఇలా' అంటూ కొన్ని భంగిమలు చెప్పాడు దాదాపు అతడు తన శరీర మంతా తడిమాడు అన్నిటెస్ట్‌లూ పూర్తైనాక అమృత సినీ ఫీల్డుకు పనికి వస్తుందని తీర్మా నించారు అంతా. భీమసేనరావుకు, ప్రొడ్యూసర్ మంగారావుకు అమృతనుపెట్టి తాముతీయబోయే 'చారెడేసికళ్ళు' సినిమామీద చచ్చేంత హోప్ ఏర్పడింది !

ఇదో కొత్త అనుభవం పరపురుష స్పర్శ అయినా తనలో ఎలాంటి గగుర్పాటు ఉత్తేజం కలుగలేదు. కాకపోతే అందరి ముందూ అలా చేయాలంటేనే కొంత బెరుకుగా ఉంది. ఏదైతేనేం ప్రస్తుతం తనకు భీమసేనరావు అండ ఉంది, అతడు తనని కూతుర్లా చూసు కుంటానన్నాడు తన అన్న కూతురుగానే బయటి అందరికీ పరిచయం చేస్తున్నాడు

'తను సినిమాల్లో నటించటం— జరిగిన తీరునుబట్టి దైవమే ఇలా నిర్దేశించినట్లు తోస్తోంది. కొంత కాలం వరకు తప్పేట్లులేదు ఈ నరక యాతన' అనుకొంది అమృత

*　　*　　*

ఒకనెల రోజులు గడిచాయి మామూలుగానే 'చారెడేసి కళ్ళు' చిత్రంలో నటిస్తున్న నటీనటులలో అమృత ఒక్కర్తే నూతన నటి అవటం మూలన డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్స్, డ్యాన్స్ డైరెక్టర్— అంతా ఆమె మీదే తమ దృష్టిని కేంద్రీకరించారు.

సన్నివేశ అభినయం గురించీ, డైలాగ్ డెలివరీ గురించీ అసిస్టెంట్ డైరెక్టర్స్ ప్రాక్టీసు చేయిస్తున్నారు డ్యాన్స్ డైరెక్టర్ నృత్య భంగిమలు గురించి వివరించి చెబుతూ ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ఆమెకు నాట్యం నేర్పుతున్నాడు — వీటన్నింటినీ స్వయంగా భీమసేనరావు పర్యవేక్షిస్తున్నాడు అమృతకు ఇవన్నీ ఇష్టం లేకపోయినా యాంత్రికంగా చేస్తోంది. అయినా ఆమెను గురించి అసిస్టెంట్ డైరెక్టర్స్, డ్యాన్స్ మాస్టరు ఆదిగాగలవారు ఎంతో సంతృప్తిని వ్యక్తపరు స్తున్నారు. విశాలనయిన అయిన అమృతను హీరోయిన్‌గా సెలక్ట్ చేసినందుకు భీమ సేనరావును అభినందించని రోజు లేదు, వాళ్ళు

మరో నెలరోజులు గడిచేసరికి పాటల రికార్డింగ్ పూర్తైంది తర్వాత ఒక మంచి రోజున 'చారెడేసికళ్ళ' సినిమా షూటింగ్ శాస్త్రోక్తంగా ప్రారంభమైంది.

మొదటి షాట్ హీరోగారి మీద తీశారు.

ఆ పిక్చర్‌లో హీరోగా నటిస్తున్న వీరేన్ ఉరఫ్ వీరయ్యది అదొకరకమైన మెంటాలిటీ అని అక్కడ ప్రతీతి

షాట్ 'ఓకె.' అనిపించుకొనివచ్చి తాపీగా కూర్చున్నాడు సిగరెట్ కాల్చుకుంటూ వీరేన్ తరువాత షాట్‌కు రంగం సిద్ధం చేస్తున్నారు అసిస్టెంట్ డైరెక్టర్స్, కెమెరామెన్‌లు

హీరో వీరేన్ అంటే మద్రాసు తెలుగు సినీ ఫీల్డుకే హడల్. అతడికి ప్రస్తుతం ఆంధ్ర సినీ ప్రేక్షకులు నీరాజనాలర్పిస్తున్నారంటే అతిశయోక్తి కాదేమో దేశంలో ఎంతోమంది యువతులు హీరో వీరేన్‌ను తమ ప్రక్కన ఊహించుకొని కలలతో తేలిపోతున్నారన్నా అబ్బురం అనిపించదు 'అతడితో ఒక్క పిక్చర్లో నటించినా తను జీవితం ధన్యత చెందినట్లే' అని ఆశపడే జూనియర్ నటీమణులు లెక్కకుమించే ఉన్నారు అలాంటి గ్రేట్ హీరో వీరేన్ కూర్చొని వుంటే, అతడికి ఎదురుగా ఒక

జరిగిన కథ — 10 : రాజారావు అమృత మధులకు అక్రమ సంబంధముందని ప్రచారం చేస్తాడు. ఇల్లు విడిచిపెట్టి వెళ్ళిపోతాడు అమృత తండ్రి. ఇంటికి వచ్చిన రాజారావుకి బుద్ధి చెప్పి పంపిస్తుంది అమృత పిన్ని మేలుకోరి పెళ్లికి అంగీకరిస్తాడు మధు. రాజారావు మోసంతో అమృత శీలాన్ని హరించబోగా డ్రైవర్ సింహాద్రి ఆమెను రక్షిస్తాడు. మధు భార్య పద్మ ఆనంద్ అమృతల పవిత్ర అనుబంధాన్ని అనుమానించి అవమానిస్తుంది. పట్నంలో జరిగిన విశేషాలన్నీ భర్తతో చెపుతుంది అమృత. మధు భార్య తన స్వంత పిన్ని కూతురు అని తెలుసు కొన్న రాజారావు ఆమెను చూసే నెపంతో మధు వాళ్ల ఊరు వెళ్లి అమృతను ఓ ఆట ఆడించా లనుకుంటాడు. రాజారావు, అమృత మాటలు చాటునుంచి విని ఆవేశంతో రాజారావుని చంపాలని కర్రెత్తిన సుందరరామయ్య గుండెపోటుతో మరణిస్తాడు. మనశ్శాంతికై అమృతను కొన్నాళ్ళు ఆనంద్ దగ్గరకు పంపను అంగీకరిస్తాడు మధు. ఆనంద్ దగ్గరకని బయలుదేరిన అమృత అతని దగ్గరకు వెళ్ళకుండా జగన్ వెంట విజయవాడ వెళుతుంది. అమృతను సోషల్ వర్కర్ లలితాబాయి దగ్గరకు తీసుకెళతాడు జగన్ లలితాబాయి సేవాసదనం ఒక వ్యభిచార గృహం అని తెలుసుకొన్న అమృత కృంగిపోతుంటే ఆమె సిని డైరెక్టర్ భీమసేనరావు సహాయంతో లలితాబాయి చెరనుంచి తప్పించుకొంటుంది.

నూతన నటి ఐన అమృత రీవిగా కూర్చొని ఉండటం, లేచి సభ్యతగా నమస్కరించకపోవటం, 'మీలాంటి వారి సరసన నటించే భాగ్యం కలగటం నా అదృష్టంగా భావించుకొంటున్నాను' అని డైలాగ్ వదలకపోవటంతో ఆమె తనని కించ పరిచినట్లుగా ఫీలయ్యాడు అతడు.

వీరేన్ రానటం రావటం కెమేరాముందుకే వెళ్ళాడు. అతడు ఇంటిదగ్గిరే మేకప్అయి వచ్చాడు మరి చారెడేసి కళ్ళలో తనతో నటించబోయేది ఒక నూతన నటి అని మాత్రమే తెలుసు భీమసేనరావు చెప్పాడు ఒకసారి అంతేగాని వ్యక్తిగతంగా చూడలేదు. తన అసిస్టెంట్లకు ఏవో సలహాలు ఇచ్చిరావటంలో కొంచెం లేటైంది భీమసేనరావుకు ఈలోగా అమృత తననేమిటో అగౌరవపరిచేసినట్లు చిన్నబుచ్చుకున్నాడు వీరేన్

"వీరేన్‌గారూ ! నేను లోగడ మీకు చెప్పానే నూతననటి అమృత అని ఈమే" అంటూ పరిచయం చేశాడు భీమసేనరావు వచ్చి

"అలాగా !" అంటూ అమృత వైపు అదోలా చూశాడు వీరేన్.

"నమస్కారమండీ" అంది అమృత ముక్తసరిగా

"గోడ్ !" అని ఊరుకున్నాడు వీరేన్

అంతలో అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చి అమృతను తీసుకువెళ్ళాడు కెమేరా ముందుకు అక్కడ చెప్పవలిసిన డైలాగ్స్, నటించవలసిన విధానం అన్నీ భోధించారు కొద్దిసేపు. తర్వాత డైరెక్టర్ భీమసేనరావు, హీరో వీరేన్ వచ్చారు

టేక్ రెడీ ఐంది

మధ్యతరగతి కుటుంబీకుల ఇంటి సెట్టు



ఒక అమ్మ కథ....

కథలో ఎక్కడో మధ్యన ఉన్న సన్నివేశం అది. వేసిన సెట్‌నుబట్టి దాన్ని చిత్రీకరిస్తున్నారు ఇప్పుడు

చిత్ర కథ ప్రకారం చారెడేసి కళ్ళున్న చంద్రవంకను అంతస్తులు మరిచి ప్రేమించాడు రమేష్ ఆమెమీద అనవసరమైన అపోహలు కల్పిస్తారు కొందరు అవి ఎంతవరకు నిజమో తేల్చుకోవటానికి చంద్రవంక ఇంటికి వస్తాడు రమేష్ కొన్ని విచిత్ర పరిస్థితులు ఏర్పడటం మూలాన 'నీ అనుమానాలు నిజమే' అనేస్తుంది చంద్రవంక దాంతో రెచ్చిపోయిన రమేష్ ఆవేశంకొద్దీ ఆమె చెంపమీద బలంగాకొడతాడు

రమేష్ పాత్రధారి వీరేన్, చంద్రవంక పాత్రలో ఉన్న అమృతను— అంతకు ముందు తనను అవమానించినందుకుగాను నిజంగానే కొట్టాడు దాంతో కళ్ళు బైర్లు కమ్మినయ్ ఆమెను అతడి చర్యకు అక్కడి అందరూ విస్తుబోయారు మొత్తానికి షాట్ ఓ కె అయింది విజయగర్వంతో వెలిగిపోయింది వీరేన్ ముఖం. పైకి మాత్రం,

''సన్నివేశం ఎమోషనల్‌గా ఉండటంకోసం అలా చేశాను'' అంటూ తనని తాను సమర్ధించుకున్నాడు అందరిముందూ.

అమృత చెంపమీద అయిదువేళ్ళు తేలినయ్

''బైదిబై భీమసేనరావుగారూ! ఈపాత్ర నా మాట ప్రకారం శ్రీవల్లికి ఇచ్చినట్లైతే బాగుండేదేమో!'' అని అమృతకు దగ్గరగావచ్చి కొట్టిన ఆమె చెంపమీద చేయివేసి, ''సారీ, చంద్రవంకా! మీనుంచీ మంచి ఎఫెక్ట్ వచ్చి సన్నివేశం రక్తికట్టడం కోసం అలా చేశాను ఏమీ అనుకోకండి. నాకు వేరే పిక్చర్ షూటింగ్ ఉంది. వస్తాను'' అని హడావిడిగావెళ్ళిపోయాడు వీరేన్

''ఒకప్పుడు ఈ సినీఫీల్డులో డైరెక్టరిజం ఉండేది. డైరెక్టర్ ఏం చెబితే అది చేసేవాడు హీరో. ఇప్పుడు అంతా తారుమారైపోయింది. హీరోయిజం వచ్చి— వాళ్ళు చెప్పిన ప్రకారమే నడుచుకోవలసి వస్తోంది డైరెక్టర్స్ ఆ శ్రీవల్లి ఏం పెట్టిందోగాని ఆమె అంటే తెగ మోజు చూపిస్తున్నాడు వీరేన్ పాపం, అనవసరంగా చెంప వాచిపోయేలా కొట్టాడుకద అమృతను'' అంటూ వీరేన్ వెళ్ళిన దిక్కే చూస్తూ వ్యాఖ్యానించటం మినహా మరేం చేయలేక పోయాడు భీమసేవరావు.

''భీమసేనరావుగారూ! మన హీరోయిన్ గార్ని ఇంకనుంచీ అమృత అని పిలవకండి ఇందాక వీరేన్‌గారు ఆమెను చంద్రవంక అని పిలిచారు. గుర్తులేదూ? మనమంతా కూడా ఆమెను ఆ పేరుతోనే పిలవాలి ఇప్పట్నుంచీ లేకపోతే వీరేన్‌గారికి కోపం వచ్చినా రావచ్చును మనమీద'' అంటూ గుర్తు చేశాడు పక్కనే ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్

''నిజమే నిజమే. ఈమె పేరు అమృత కాదు చంద్రవంక'' అంటూ అమృత దగ్గరకు వెళ్ళి జాలిగా చూస్తూ, ''ఇక నుంచీ నీ పేరు చంద్రవంక అమ్మాయ్. ఎవరడిగినా అంతె చెప్పు ముహూర్తం సమయానికి పేపరు వాళ్ళు రావలసింది. రాలేదు వాళ్ళులేటుగావస్తారేమో'' అన్నాడు భీమసేనరావు.

''నిజమే సార్! మనం ఆహ్వానించిన పత్రికా ప్రతినిధులనే 'ముచ్చటగా ముగ్గురు' పిక్చర్ నిర్మాత ముకుందంకూడా ఆహ్వానించాడు. ఫస్ట్ వాళ్ళు షూటింగ్ ప్రారంభోత్సవానికి వెళ్ళి ఉంటారు'' అంటూ తన సందేహం వెలిబుచ్చాడు అసిస్టెంట్ డైరెక్టర్ అకుంఠితరావు.

''ముకుందమే పలుకుబడి గలవాడూ, మనం కామనా? అతడు తీసేదే సినిమా, మనం తీసేది కాదా? ఏమిటయ్యా అకుంఠితరావు, ముకుందం అంటే పత్రికల వాళ్లకు అంత ప్రేమ?'' అన్నాడు నిర్మాత మంగారావు.

''ప్రేమాకాదు దోమాకాదు. ఎరేంజిమెంట్సండీ ఎరేంజిమెంట్స్! ఈ విషయంలో మనకంటే ముకుందంగారే అడ్వాన్స్ అయ్యారు'' అన్నాడు అకురితరావు

ఆలా వాదన జరుగుతూండగానే ''నమస్కారం భీమసేనరావుగారూ! మంగారావు

గమనిక

కలువబాల సంచికలకు ఢిల్లీ మొదలైన ప్రాంతములనుంచి ప్రకటించే ఉచిత బహుమతి పోటీలు, గళ్ళ నుడికట్టు ప్రకటనలు మొదలైనవాటితో మాకు ఎలాంటి బాధ్యత వుండదు పాఠకులతో అందు విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు పాఠకులు వారి స్వంత బాధ్యతపైనే వారికి జవాబులు వ్రాసుకొనగలరు

ఇట్లు
ఆంధ్రపత్రిక

గారూ, మీకూను !'' అంటూ ఓ నలుగురు వచ్చారు అక్కడికి అందులో ఒకరి భుజానికి కేమేరా తగిలించి ఉంది అందరికీ చేతిలో డైరీలు, నోట్‌బుక్‌లు ఉన్నాయ్ వాళ్లు పత్రికా ప్రతినిధులు అనటానికి అవే నిదర్శనం

మంగారావు. భీమసేనరావు లేచి ఎదురు వెళ్లి వాళ్లను సాదరంగా ఆహ్వానించారు. ''రండి రండి మిమ్మల్నిగురించి ఇప్పుడే అనుకుంటున్నాం'' అన్నాడు భీమసేనరావు

''తిట్టుకుంటూనా ?'' ఒకతను జోక్ వేశాడు

''సారీ భీమసేనరావుగారూ, అవతల 'ముచ్చగా ముగ్గురు' పిక్చర్ ముహూర్తం మీ 'చారెడేసికళ్లు' ముహూర్తం ఒకటే ముకుందం గారు మా అందరికీ కార్లుపంపి మరీ స్టూడియోకి తీసుకువెళ్లారు '' అంటూ ఒకతను తమ ఆలస్యానికి సంజాయిషీ ఇచ్చుకున్నాడు

''మించిపోయిందేముంది లెండి కమాన్'' అంటూ అందర్నీ కూర్చోపెట్టి ''మొత్తానికి అనుకున్నసమయానికే స్టార్ట్‌చేశాం వీరేన్‌గారు ఇంతకుముందే వెళ్లారు పోతే, ఈ కొత్త ఫేసే మా పిక్చర్‌లో హీరోయిన్. పేరు చంద్రవంక!'' అంటూ ప్రక్కనే సోఫాలో కూర్చున్న అమృతను పరిచయం చేశాడు భీమసేనరావు

దాంతో పత్రికా ప్రతినిధులందరి కళ్లూ ఆమెవైపు తిరిగాయి

తను స్టూడియోకి రావటం, సినిమాలలో నటించటం— తన జీవితం, ఇందాక షూటింగ్ సమయంలో వీరేన్ ప్రవర్తించిన తీరు అన్నీ ఆలోచిస్తూ అన్యమనస్కంగా ఉండిపోయిన అమృత మర్యాదపూర్వకంగా పత్రికాప్రతినిధులకు అభినందనలు తెలియజెప్పలేకపోయింది.

ఒక నూతన నటి తమ పట్ల అలా నిర్లిప్తతతో వ్యవహరించటం పత్రికా ప్రతినిధులకు నచ్చలేదు

వాళ్లను ఒకర్నొకర్నే విడిగా పరిచయం చేశాడు భీమసేనరావు. అప్పుడు మౌనంగా చేతులు జోడించింది అమృత ఐనా అసంతృప్తే అనిపించింది పత్రికల వారికి. ఏదో తమ ధర్మం అన్నట్లు ఆమెను కొన్ని ప్రశ్నలు అడిగారు

''చంద్రవంకగారూ ! తొలిసారిగా సినిమాల్లో నటిస్తున్న మీకు ఎలాంటి అనుభూతి కలుగుతోంది ?''

''నాకు తెలియదు ''

''మీరేదైనా ఫిల్మ్ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందారా ? ''

''లేదు ''

''మీ స్వగ్రామం, విద్యార్హతలు ?''

''ఆవేమీ చెప్పలేను ''

''మీ వ్యక్తిగత అభిరుచులు ?''

''అభిరుచులంటూ ఏమీ లేవు నాకు ''

''మీరు ఈ సినిమా ఫీల్డులోకి రావటంలో గల ముఖ్యోద్దేశ్యం ?''

''... ఇదంతా మా బాబాయి భీమసేన రావుగారి ప్రోద్బలం.''

''భీమసేనరావుగారు మీకు బాబాయా ?''

తప్పనిసరి పరిస్థితుల్లో భీమసేనరావు కలుగజేసుకున్నాడు

''నిజమేనండీ తన నటన ద్వారా చంద్రవంక ఒక నటిగా గుర్తింపు పొందాలి తప్పితే డైరెక్టర్ భీమసేనరావు బంధువుగా అభివృద్ధిలోకి రావటం నాకు ఇష్టంలేకే ఈమెను అలా పరిచయంచేయలేదు యదార్థానికి చంద్రవంక మా వేలువిడిచిన అన్నగారి కూతురు నిన్న మొన్నటిదాకా పల్లెపట్టున ఉండివచ్చిన మా చంద్ర ఇంకా ఇక్కడి పెద్దతులకు, మర్యాదలకు అలవాటు పడలేదు'' అంటూ పత్రికా ప్రతినిధులకు నమ్మకం కలిగేట్లు అబద్ధం చెప్పాడు.

''అలాగా ! మరి మాకు మీరు ముందే ఈ విషయం చెప్పినట్లైతే బాగుండేది ''

''అసలు చంద్రవంక మా బంధువని ఎవరికీ తెలియకూడదనుకున్నాను. కానీ, ఆమె అవస్థను చూడలేక నిజం బయటపెట్టేశాను'' అన్నాడు భీమసేనరావు

''మా సినిమా పేరు చారెడేసి కళ్ళు, హీరోయిన్ కళ్ళు విశాలంగా ఉండాలి భీమసేన రావుగారు అన్నీ ఆలోచించే చంద్రవంకగార్ని సెలెక్ట్ చేశారు నేనూ ఓ. కె. అనేశాను'' అన్నాడు మంగారావు కలుగజేసుకొని

కూల్‌డ్రింక్స్ తాగి వెళ్ళిపోయారు పత్రికా ప్రతినిధులు.


ఒక రెండు వారాల తర్వాత విఖ్యాత దర్శకుడు భీమసేనరావు కొంతకాలం విరామం తర్వాత మొదటిగా దర్శకత్వం నెరపబోతున్న 'చారెడేసి కళ్ళు' చిత్రంలో ఒక నూతన నటి కథానాయిక పాత్ర పోషిస్తున్నట్లు క్లుప్తంగా పడింది పత్రికలో. ఆమె ఫోటో మాత్రం ఏ పత్రికలోనూ ప్రింటవలేదు.

''నువ్వు అందివచ్చిన చక్కటి అవకాశాన్ని పోగొట్టుకున్నావ్ అమృతా ! ఆనాడు స్టూడియోలో నీ నిర్లిప్త వైఖరి పత్రికల వాళ్ళకి కోపం తెప్పించింది అలా కాకుండా నువ్వు వాళ్ళపట్ల గౌరవం నటించి, ఫ్రీగా మూవ్ అవుతూ, సోషల్‌గా మాట్లాడి ఉంటే నీ ఫొటోలు అన్ని పత్రికలలోనూ పడేది. నీ అందచందాలను, టాలెంట్‌ను ఆకాశానెత్తి వ్రాసేవాళ్ళు కావలసినంత పబ్లిసిటీ వచ్చేది నీకు ఇకముందైనా ఈ సినీ ప్రపంచాన్ని అర్థం చేసుకొని ప్రవర్తించు అమృతా అభివృద్ధిలోకి వస్తావ్'' నటి చంద్రవంక గురించిన పరిచయం క్లుప్తంగా పడిన అన్ని పత్రికలను చూపించి హితవు చెప్పాడు భీమసేనరావు

విని ఊరుకొంది అమృత

29

రోజులు గడుస్తున్నయ్. అన్నీ చేదు అనుభవాలే అమృతకు. కొత్తగా మనసుకు శాంతి లేకుండా పోతోంది ఒక్కోరోజు ఆ రాత్రికి రాత్రే ఎవరికీ చెప్పపెట్టకుండా ఎట్లైనా వెళ్ళిపోదామా ? అనిపిస్తుంది తను ఇలా అర్థంతరంగా వెళ్ళిపోతే పిక్చర్ సగంలోనే ఆగిపోయి భీమసేనరావు పూర్తిగా ఇబ్బందుల్లో పడిపోతాడేమోనని ఒక పక్క వెనుకంజవేస్తోంది. అతణ్ణి చూస్తుంటే అమృతకు ఒక విధమైన జాలి, అభిమానం. ఎందుకంటే ఒకానొక భయంకర నరకంనుంచీ తనకు విముక్తి కలిగించిన వ్యక్తి, తర్వాత తను వాళ్ళ అన్న కూతురు అని చెప్పి అలాగే గౌరవమన్ననలతో



చూసుకుంటున్నాడు కాబట్టి భీమసేనరావును నొప్పేట ముంచి వెళ్లటానికి ఆమె మనసు అంగీకరించలేదు

ఇక కొందరు వ్యక్తుల ప్రవర్తన ఏ మాత్రం నచ్చటం లేదు అమృతకు.

గెస్ట్ హౌస్‌గా వ్యవహరింపబడే మేడలోనే డైరెక్టర్ భీమసేనరావు ఆఫీసు కూడా ఉంది అంతకు ముందు క్రింది భాగం అద్దెకు ఇచ్చి పై వాటానే తాను ఉపయోగించుకొనేవాడు అలాంటిది అమృత రంగప్రవేశంతో అద్దెకు ఉండేవాళ్ళను ఖాళీ చేయించి తన ఆఫీసును క్రిందకు మార్చేశాడు పై వాటా పూర్తిగా ఆమెకే కేటాయించటం జరిగింది, అమృతకు తోడుగా ఉండటం కోసం తెలుగు తమిళం బాగా తెలిసిన మంగతాయారును పనిమనిషిగా కుదిర్చి ఆమె ఇరవైనాలుగ్గంటలూ అక్కడే ఉండిపోయే ఏర్పాటు చేశాడు యదార్థానికి కూడా మంగ తాయారుకు 'నా' అన్న వాళ్ళులేరు కట్టుకున్న మొగుడు వదిలేసి ఎటో వెళ్ళిపోయాడుట సినిమాలంటే వెర్రి వ్యామోహం అమృత ఒక సినిమా నటి అవటం మూలాన ఆమెంటే చచ్చేంత అభిమానం మంగతాయారుకు అందుకే అమృత ఒంటిమీద ఈగ వాలటాన్ని కూడా సహించదు భీమసేనరావు మకాం ఇంటి దగ్గరనే రోజూ రాత్రిపూట షూటింగ్ అయిపోగానే అమృతను కారులో తీసుకువచ్చి గెస్ట్ హౌస్ దగ్గర దింపి, ఆఫీసులో తన పని ఏమైనా ఉంటే చూసుకొని గప్‌చిప్‌గా ఇంటికి వెళ్ళిపోతాడు.

ఆ రోజు షూటింగ్ కార్యక్రమం లేదు భీమసేనరావు ఆఫీసు గదిలో కూర్చొని అమృత చేత కొన్ని డైలాగ్స్ చెప్పిస్తున్నాడు. అదే సమయంలో అక్కడ ఏదో అర్జంటు పని ఉన్నట్లు నిర్మాత మంగారావు వచ్చాడు.

అప్పుడు అతడి కళ్ళు ఎర్రగా ఉన్నాయ్ మనిషి దగ్గర్నుంచీ ఏదో వెగటు వాసన గుభాళిస్తోంది. కొంచెం తూలుతూ వచ్చి "నమస్తే డైరెక్టగారూ" అంటూ ఒక కుర్చీలో కూర్చున్నాడు ముద్ద ముద్దగా వస్తున్నయ్ మాటలు మంగారావుగారి నోటి నుంచి.

"నమస్తే. కబురు నేస్తే నేనే వచ్చే వాణ్ణికదా మన ప్రొడక్షన్ ఆఫీసుకు ? మీరు శ్రమ తీసుకున్నారేం?" అన్నాడు భీమసేనరావు

"అవసరం నాది కాబట్టి నేనే వచ్చాను చాలా రోజులుగా నా మనసులో ఉన్నమాట కొత్త ఫలాన్ని ఎంతకూ మీరు అనుభవించటమే గాని మాకు కొంచెం రుచి చూపించేదిలేదా ?" అడిగాడు మంగారావు అమృతవైపు అదోలా వెర్రిగా చూస్తూ.

"మీరు మాట్లాడేదేమిటో నాకు అంతు బట్టటం లేదు మంగారావుగారూ. ." కొంచెం

ఒక అమ్మ కథ....

గంభీరంగా ధ్వనించింది భీమసేనరావుగారి కంఠం

"అర్థం కాలేదా ? ఇందులో అర్థం కాని దేముందండీ ? నేనేమైనా సంస్కృతంలో మాట్లాడానా ? అచ్చ తెలుగులోనే కద ? మీకు అర్థం కాకపోతే ఇంకోసారి అడుగుతాను మన హీరోయిన్ చంద్రవంక ఈ సినీఫీల్డుకు కొత్త ఆమె నటిస్తున్న మొదటి పిక్చర్ మనది నా దృష్టిలో ఆమె కొత్త ఫలం ఏ కొత్త ఫలాన్నైనా, ఎంత ఖరీదైనా పెట్టి అనుభవించటం మనకు అలవాటు ఇప్పుడు ఆ కొత్త ఫలం మన పిక్చర్లో నటిస్తున్నది కనుక మనది లక్షలు పెట్టుబడి పెడుతున్న నిర్మాతను కాస్త రుచి చూడాలని ఉంది పండును "

"మంగారావుగారూ ! ఆమె నా అన్న కూతురని మీకు చెప్పలేదూ ?"

"అందుకే ఇంతకాలమూ ఓపికపట్టాను చంద్రవంక మీ బంధువైనే మాత్రం ? ఆమెకు నా పిక్చర్లో హీరోయిన్ పాత్ర ఇచ్చానా లేదా? ఏ ఆనందమూ లేకపోతే మనం కొత్త వాళ్ళను పెట్టి రిస్క్ తీసుకొని సినిమా తీయడంలో అర్థమేముంది భీమసేనరావుగారూ ?"

"మీరిలాగే మాట్లాడితే చంద్రవంక షూటింగ్‌కు రాదు. నేనూ పిక్చరను వదులుకొని మీ అడ్వాన్సు తిరిగి ఇచ్చేస్తాను. అసలు మీరు సరైన స్థితిలో ఉన్నట్లు లేదు. ఇంటికి వెళ్లి రెస్ట్ తీసుకోండి" అంటూ గట్టిగా హెచ్చరించి చెప్పాడు భీమసేనరావు

"సరే మీరూ ఆలోచించుకోండి. నేను వస్తాను" తప్పదన్నట్లు లేచి వెళ్ళాడు మంగారావు.

"వ్యక్తిగతంగా మంచివాడే అమృతా, ఈ మంగారావు. బాగా తాగి ఉన్నాడు అందుకే ఒళ్ళుపై తెలియకుండా వాగుతున్నాడు. ఇటువంటివి ఈ సినిమా ఫీల్డులో సహజమే అయినా నేనున్నంతవరకు నీకు ఎలాంటిదిజరగదు వాడేదో తాగి మాట్లాడినందుకు నువ్వేం బాధపడకు" అంటూ సర్ది చెప్పాడు భీమసేనరావు

సరే అన్నట్లు తల తాటించి ఊరుకొంది అమృత. బాధపడి మాత్రం ఏం చేయగలదు ?

తర్వాత మరొక చేదు అనుభవం— అమృత కారణంగానే చాలెరేసికళ్ళు సినిమా షూటింగ్

> ## గమనిక
> 'ఉత్తరాలు' శీర్షికకి రాసేవారు తమ లేఖలని తెలుగులోనే రాయాలి రాసిన వారి పేరు, పూర్తి చిరునామా తెలుగు లిపిలో రాసి ఉండాలి అలా లేని ఉత్తరాలని ప్రచురణకి పరిశీలించడం సాధ్యం కాదని గమనించకోరుతున్నాము –సం

కొన్ని రోజులు వాయిదా పడిన సంఘటనే జరిగింది ఆ ఘనత హీరో వీరేన్‌దే

ఔట్‌డోర్ షూటింగ్ ! మద్రాసుకు సుదూరంగా ఉన్న ఒక కొండప్రాంతం లొకేషన్. యుగళగీత చిత్రీకరణ జరుగుతోంది

అమృతకు అంతా చిత్రంగా తోచటంతో పాటు అయిష్టతగా కూడా ఉంది అయినా దర్శకుడు నిర్దేశించినట్లు నవ్వమన్నప్పుడు. నవ్వుతోంది సిగ్గును అభినయిస్తోంది చలాకీగా అడుగులు వేస్తోంది హీరోకి సన్నిహితంగా నిలబడి అతడి కౌగిట్లోకి వాలిపోతోంది— అంతా యాంత్రికంగా జరిగిపోతోంది మధ్య మధ్యన డ్యాన్స్ డైరెక్టర్ చెప్పినట్లు భంగిమలను ప్రదర్శిస్తూ నర్తిస్తోంది కూడా

వాతావరణం అనుకూలించటం వల్ల ఆ డ్యూయెట్ ఒక్క రోజులోనే పూర్తైపోయింది అదే లొకేషన్‌లో మరునాడు మరికొన్ని దృశ్యాలు చిత్రీకరించవలసి రావటంతో అందరూ ఆ రాత్రికి అక్కడే ఉండిపోవలసి వచ్చింది టెంట్‌లు ఉదయమే బిగించారు. కొంతమంది వంట ప్రయత్నంలో పడ్డారు

చల్లటివేళ అంతా గుంపులుగా కూర్చొని పిచ్చాపాటి బాతాఖానీలా పడ్డారు

ఉన్నట్లుండి హీరో వీరేన్ అమృత చెయ్యి పట్టుకొని "మనం కాసేపు అలా తిరిగివద్దాం పద చంద్రవంకా" అన్నాడు చొరవగా

కాదనకుండానే లేచింది అమృత "పరవాలేదు వెళ్ళు" అన్నట్లు సౌంజ్ఞ చేశాడు భీమసేనరావు కూడా.

కొంతదూరం నడిచివెళ్ళాక "ఇక్కడ బాగుంది కూర్చుందాం" అని ఒక బండరాతి మీద కూర్చున్నాడు వీరేన్ అమృత కూడా అక్కడే కూర్చొంది

"చంద్రా ! నేను ఇంతవరకు ఎన్నో పిక్చర్లలో నటించాను లెక్కలేనన్ని డ్యూయెట్లు! నా పక్కన నటించని హీరోయిన్ లేదు కానీ, వాళ్ళందరి కౌగిళ్ళలో లభించని ఆనందం, ఉత్తేజం ఈరోజు నీతో కలిసి నటించేటప్పుడు కలిగాయి అంటే నమ్ముతావా ?"

"మీరే చెబుతున్నారు — మరి నమ్మక తప్పుతుందా ?"

"మరి నీకు ఎలాంటి అనుభవం కలిగింది చంద్రా ? "

"ప్రత్యేకించి నాకెలాంటి అనుభవమూ కలుగలేదు "

"నేను నమ్మను ఆడదానివి కాబట్టే నువ్వు తొందరగా బయటపడటంలేదు "

"ఆడదాన్నే ఐనా నేనూ నటినే కద ?"

"నీ మాటేమోగాని నాది మాత్రం ఒక దివ్యానుభవం. ఈరోజు నీవు పక్కన లేందే తట్టుకోలేను నీ కాట్ కూడా తెచ్చి నా టెంట్‌లో వేయమని బోయ్‌కి చెబుతాను."

''నాకు ఇష్టంలేదు ''

''ఇష్టంలేదంటే బలవంతం చేయవలసి వస్తుంది ఈ యూనిట్‌లో నాకు అడ్డుచెప్పే వాడే లేడు.''

''సంతోషం .. మీ ఇష్టం వచ్చినట్లే ప్రవర్తించండి.''

''చంద్రా ! నువ్వు ఈ వీరేన్‌కే ఎదురు చెబుతున్నావన్నమాట ! నేను అడగటమే మహా భాగ్యంగా భావించుకొనేవాళ్లనే చూశాను తప్పించి నన్ను కాదన్న ఆడదాన్ని ఇంతవరకు చూడలేదు చంద్రా ! మరోసారి చెబుతున్నాను. నా మాట కాదంటే నటిగా నీ జీవితాన్ని క్షణాలమీద సమాధి చేసెయ్యగలను జాగ్రత్త ! ''


''కృతజ్ఞురాల్ని ఎంతో ఉన్నత భావాలు గల వ్యక్తిగా, విశాల హృదయులుగా చెడు పాలిట యమధర్మరాజుగా, మంచితనానికి మారుపేరుగ —రకరకాల పాత్రల్లో నటించి 'నిజంగానే మీరు అంతటి ఉత్తములు గామోల్సు' అన్న భావం ప్రేక్షకుల్లో కలిగేలా చేస్తున్నారు కానీ మీ నిజతత్యమే వేరుగా ఉంది. ఒక విధంగా మీరు చేస్తున్నది దగా ! అలా కాకుండా మీరు నటించే పాత్రల్లోని మంచి లక్షణాలు ఏ కొద్దిగా మీకు అబ్బినా నిజ జీవితంలో కూడా మీరు ధన్యులై నట్లే. సాటి ఆడదాన్ని, చెల్లెలిలా, తల్లిలా చూడాలని కోట్లాదిప్రేక్షకులకుఉద్బోధించే మీరు కనిపించిన ప్రతి ఆడదాన్నీ వాంఛించటంలో అర్థం లేదండీ. యదార్థానికి నాకు సినిమాల్లో నటించాలనిగానీ, ఒక నటిగా స్థిరపడిపోవాలని గానీ లేదు నేను ఈ 'చారెడేసికళ్ళు' చిత్రంలో నటిగా ప్రవేశించటం ఒక యాదృచ్ఛిక సంఘటన. ఇక్కడి మనుషులు మనస్తత్వాలు చూశాక ఈ ప్రపంచానికి దూరంగా ఎటో వెళ్లిపోవాలనిపిస్తోంది'' అని చరచర ఇవతలకి వచ్చేసింది చంద్రవంక (అమృత).

షాక్ తిన్నట్లు ఫీలైతూ చాలాసేపు అక్కడే కూర్చుండిపోయాడు వీరేన్.

''నీతోపాటే వచ్చిన వీరేవ్‌గారు ఏరి, ఒక్కదానివే వచ్చావ్ ?'' అడిగాడు భీమసేనరావు అనుమానంగా

''ఆయనకు అక్కడే బావుందట. కాసేపు కూర్చొని వస్తామన్నారు. నాకు తల నెప్పిగా ఉంది, చెప్పి వచ్చేశాను'' అని టెంట్‌లోకి వెళ్ళిపోయింది అమృత.

మర్నాడు ఉదయం తనకు తీవ్రంగా జ్వరం తగిలినట్లు చెప్పి షూటింగ్‌లో పాల్గొనలేనన్నాడు నరేన్. ట్రీట్‌మెంట్ కోసం వెంటనే మద్రాసు బయలుదేరుతున్నట్లు కూడా చెప్పాడు అతడిది మాటంటే మాటే అది అక్కడి అందరికీ తెలుసు వీరేన్ లేకుండా ఏ సన్నివేశమూ చిత్రీక రించలేరు. కాబట్టి యూనిట్‌లోని అందరూ కూడా అతడితోపాటే వెనక్కు తిరుగు ప్రయాణ మైయ్యారు




అంతే ఆ తర్వాత చారెడేసికళ్ళు షూటింగ్ కొద్ది రోజులు ఆగిపోయింది హీరో వీరేన్ వేరే చిత్రాల షూటింగ్‌ల్లో బిజీగా ఉండటం వల్ల 'చారెడేసి కళ్ళు' షూటింగ్‌కు రాలేకపోతున్నాడని అతడి సెక్రటరీ చెప్పాడు చాలా మందికి ఇది నమ్మతగ్గ విషయంగా బోధపడలేదు ఇంకా లోతుగా ఆరాదీశాక అసలు రహస్యం బయట పడింది

చంద్రవంక వీరేన్‌ను అగౌరవపరిచి మాట్లాడింది. చారెడేసికళ్ల చిత్రానికి మరో హీరోయిన్ని బుక్‌చేస్తేనేగాని తను షూటింగ్‌లో పాల్గొనేది లేదని అతడు కొందరితో అన్నట్లు తెలిసింది దాంతో ఎంతో డబ్బు ఖర్చుపెట్టి దాదాపు మూడువంతులవరకు చిత్రం పూర్తి చేసిన నిర్మాత మంగారావు, 'చాలారోజుల తర్వాత ప్రప్రథమంగా తను డైరెక్ట్ చేస్తున్న చిత్రం ఇంతటితోనే ఆగిపోతే ఈ సినీఫీల్డులో తన ముఖం చూసేవాడే వుండడు ఇక' అని భయపడిన భీమసేనరావు—ఇద్దరూ నెత్తీనోరూ కొట్టుకొని హీరో వీరేన్ దగ్గరికి వెళ్లారు అతడితో ఏదోవిధంగా కాంప్రమైజ్ అయిపోవాలని.

(ఇంకా వుంది)

రాజకీయాలలో ప్రాంతీయపక్షాల స్థానం ?

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

ఎన్నికలని గురించి అంచనాలు వేసే "నిపుణులు" తమ జోస్యాలు చెప్పటం మొదలు పెట్టారు "ఇండియా టుడే" పత్రికవారు కొన్ని రాష్ట్ర రాజధానులలో చేసిన అభిప్రాయ సేకరణ ఫలితాలని ప్రచురించారు ఈ నగరాలకి మాత్రమే పరిమితమయి ఉన్నప్పటికీ "ఇండియా టుడే" వారు ప్రచురించిన ఫలితాలు శ్రీమతిగాంధికి సంతోషం కలిగించక పోవచ్చు ఆవిడ కాదు, ఈ దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఒక వ్యక్తి నాయకత్వాన్ని స్వీకరించాలనే వారికీ ఇవి సంతోషాన్ని కలిగించ లేవేమో!

"ప్రతిపక్షాల మిశ్రమ ప్రభుత్వం పని చెయ్యగలదా?" అన్న ప్రశ్నకి 42 శాతం (రాష్ట్ర రాజధానులలో) 'చెయ్య గలదు అని సమాధానం చెప్పారుట

"కిచిడీ" ప్రభుత్వం కన్నా ఒకే పార్టీ ప్రభుత్వం మంచిది అన్న అభిప్రాయం ఉంది పయిన చెప్పిన 42 శాతం వారికి ఈ అభిప్రాయం లేదన్నమాట! భారత దేశం చాలా పెద్ద దేశం ఇటువంటి దేశంలో మిశ్రమ ప్రభుత్వాలే ప్రజాభిప్రాయాన్ని ఎక్కువగా ప్రతిబింబించగలవా? గలవనే నమ్మకం దేశం అంతటా ప్రబలుతోందా?

భారత దేశంలోని రాజకీయ పక్షాల సంఖ్య మరీ ఎక్కువగా ఉంటోందా? ఎక్కువగానే ఉంటుంది కాని ఉన్నవన్నీ అఖిల భారత స్థాయికల పక్షాలు కావు కదా? నిజానికి అఖిల భారత స్థాయి కల పార్టీలు రెండే- భారతీయ జనతాపార్టీ, కాంగ్రెసు (ఇందిర) పార్టీ మిగతావన్నీ ప్రాంతీయ పక్షాల కిందనే లెక్క వీటి బలం ప్రాంతాలకి కొన్నిటికి పరిమితం అయి ఉంటుంది లోక్‌దళాన్నే తీసుకోండి దీని పలుకుబడి ఉత్తరాదిన మూడు నాలుగు రాష్ట్రాలకి మించి లేదు కదా! జనతా కూడా అంతే భారత మార్క్సిస్టు పార్టీకి కొన్ని ప్రాంతాలలో బలం బాగా ఉంటే భారత కమ్యూనిస్టు పార్టీకి ఆ మాత్రం కూడా లేవు తక్కిన పార్టీల సంగతి సరేసరి!

అయితే-కొన్ని ప్రాంతీయ పక్షాల నాయకుల అహంకారాలు చాలా బడా సైజువి వాళ్ళు తాము జాతీయ నాయకులందరిని నమ్మేస్తున్నారు రానున్న ఎన్నికలలో ఈ అహంకారాలకి బాగా బొప్పి కట్టగలదని నా అనుమానం ప్రాంతీయ పక్షాల స్థానం ఏమిటో వీటిలో తేలిపోతుంది

అసలయిన ప్రజాస్వామ్యంలో – ఇవి ప్రజల ప్రజాస్వామ్యాలుగా పిలువబడే బూటకపు ప్రజాస్వామ్యాలు కావు– ముఖ్యంగా మూడురకాల అభిప్రాయాలు జనంలో బాగా ప్రాముఖ్యం కలిగి ఉంటాయి సంపద పంపకం కన్నా సంపద ఉత్పత్తి ముఖ్యం అన్నది ఒక రకం ఇలాంటి అభిప్రాయం కలవాళ్ళు "కుడివయిపువాళ్ళు" (రైటిస్టులు) అంటూ ఉంటారు పంపకం జరిగితేనే ఉత్పత్తి కూడా జరుగుతుందని నమ్మేవాళ్ళుంటారు తురకం వాళ్ళు "ఎడమవయిపు వాళ్ళు'(లెఫ్టిస్టులు)గా పిలువబడుతూ ఉంటారు ఇక మూడవరకం వాళ్ళే ఇటు ఉత్పత్తి, అటు పంపకమూ రెండూ ముఖ్యమే అంటారు వీళ్ళ మధ్య (సెంట్రిస్టులు) రకంవాళ్ళు

భారత దేశంలో శ్రీమతిగాంధి పార్టీ ఒక రైటిస్టు పార్టీ అవక తప్పదు కాంగ్రెస్ (ఐ) వాళ్ళు సోషలిజమ్, గరీబీ హటావులని గురించి ఎంత మాట్లాడినా ఉన్న మాట ఇదే అబ్దుల్ రెహమాన్ అంతూలే, గుండురావు, జగన్నాథ్ మిశ్రాలు సోషలిస్టులా? వీళ్ళంతా లక్షాధికారులుకారూ? వీళ్ళ గరీబీ హటావు–సోషలిజమ్ అంటూ మాట్లాడితే సాహసం కాక మరేమిటి?'

కమ్యూనిస్టు పార్టీలు ఎడమవయిపు ఉండాలి– పంపకమేముఖ్యం అనే వాళ్ళతో బాటు– కాని భారతదేశంలోని కమ్యూనిస్టు పార్టీల సంగతి నేను చెప్పలేను


జనతా, భారతీయ జనతా పార్టీలు మధ్య రకంవి జనతాలో చంద్రశేఖర్ లాంటి నాయకులు ఉండటంచేత ఆ రాజకీయ పక్షం మీద జనంలో విశ్వాసం తగ్గుతోంది ఆయన కుడి ఎడమ వయిపులు రెండింటిలోనూ ఉన్నట్లు మాట్లాడుతూఉంటారు జనతా పార్టీలో ఉండేవాళ్ళు ఎందరో శ్రీమతి గాంధి పార్టీలో చేరగలరు వాళ్ళకీ, ఆమెకీ పడటంలేదు కనుకనే బయట ఉన్నారు అ లే, మనూభాయిషా, ఎస్ ఎన్ సిన్‌హా లాంటి రాజకీయవాదులు పార్టీ ఫిరాయించటానికి కారణం ఏమిటి? మరి కొందరు పెద్ద మనుషులు సయితం వారిని అనుసరించినా నేను ఆశ్చర్యపడను శ్రీమతిగాంధి, చంద్రశేఖర్‌ల మాటలు ఒక విధంగా ఉంటాయి వాళ్ళ ఎత్తులూ, జిత్తులూ కూడా అంతే ఎందుకోగాని విడిపోయారు

మిగతా పార్టీల పరిమాణాలు చిన్నవి, లోక్‌దళ్ ఒక అఖిల భారత స్థాయి పార్టీ కాదు అది ఒక రైతుల రాజకీయ పక్షం దేశంలోని వాళ్ళంతా రైతులు కాదు కదా? ప్రస్తుతం భారత దేశంయొక్క జాతీయ ఆదాయంలో వ్యవసాయం మీద ఆదాయం మూడవ వంతుకన్నా కొంచెమే ఎక్కువగా ఉంటోంది 1947లో అది సగం దాకా ఉండేది! 2000 నాటికి జాతీయ ఆదాయంలో వ్యవసాయం వంతు 25 శాతం ఉంటుందని అంచనా జపాన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఈ అంకె 6 శాతం మాత్రమే! జపాన్‌లో రైతుల పార్టీ ఏదీ లేదు- అన్ని పార్టీలలోనూ వాళ్ళ ప్రతినిధులు ఉండనే ఉంటారాయెను! (హాలాండ్‌లో ఇంతే) భా జ పా కాని, కాంగ్రెసు (ఇందిర) కాని ఒక అఖిల భారత స్థాయి జాతీయ పక్షం అయినట్లుగా ఒక వర్గానికి ఎక్కువగా ప్రాతినిధ్యం వహించే లోక్‌దళ్ ఒక అఖిల భారత స్థాయి జాతీయ పక్షం కాలేదు

ఒక అఖిల భారత రాజకీయ పక్షం ఒక ప్రాంతీయ పక్షంతో చేతులు కలపటంలో తప్పేమీ లేదు అన్ని ప్రాంతాలూ కలిస్తేనే కదా ఒక దేశం! అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని డెమోక్రెటిక్ పార్టీ నీగ్రోలూ, యూదులూ, కార్మిక సంఘాలూ- వాళ్ళ నాయకులూ ఎక్కువగా ఉంటారు రిపబ్లికన్ పార్టీలో పెద్ద వ్యాపారులూ, పెద్ద రైతులూ- వాళ్ళ నాయకులు అధికంగా ఉంటారు ఇంగ్లాండులో పెద్ద భూస్వాములూ కన్సర్వేటివ్ పార్టీలో ఉంటారు పెద్ద వ్యాపారాలు చేసే వాళ్ళు కూడా అంతే కాని లిబరల్ పార్టీలోనూ వీళ్ళు కనపడుతూ ఉంటారు ఆ దేశంలో రైతులకి వేరే పార్టీ లేదు, వ్యాపారులకి వేరే పార్టీ లేదు ఒక వేళ ఉన్నా ఎవరూ వాళ్ళకి వోటు చెయ్యరు

ప్రాంతీయ రాజకీయ పక్షాలు ఉండటంలో తప్పు లేదు అయితే, ఆ పార్టీలకి తమ స్థానం ఏమిటో తెలియాలి □

దొరకదు మెతుకు పండదు బతుకు



పాతబడుతున్న కాలంతో పాటూ
బతుకులు శిధిలమౌతున్నాయి
అవినీతి అందలం మీదకెక్కి
నీతికి బహుమతి ప్రకటిస్తోంది
కాలకూటం కక్కే ధూర్త శక్తులు
జాలి మా సహజ గుణం అంటున్నాయి
లంచం నైచ్యం స్వార్థం
పంచల్లో పెరిగిన శక్తులు
వంచననొక శిల్పంగా
పెంచి పోషిస్తున్నాయి.

ఒకవైపు చెరచబడే శీలవతులు
మరణించే పసికూనలు
ఆకలి బాధల అరుపులు
జాతిని పీడని కరువులు

మరొకవైపు అధినేతల వాగ్దానం ఫీట్లు
బ్యూరోక్రసీ బాబుల తూట్లు
చూస్తూ భరించుదామా,
పోనీ, అని సహించుదామా!
ఎలుగెత్తి అరవలేమా ?
అన్యాయం అని చెప్పలేమా ?

చీకటి కోణాల్ని చీల్చే చండ కిరణం
వర్తమాన సామాజిక జీవన దర్పణం
సామాన్యుడి సమస్యల పతాకం
సదాశయాల స్ఫూర్తికి సంకేతం!

వారం వారం

ప్రతి ఒక్కరి కోసం ప్రత్యేక ఆకర్షణ
సమగ్ర రాజకీయ వారపత్రిక



VAARAM VAARAM
Telugu Political Weekly
3-6 66/4 First floor
Skylane theatere Lane
Basheerbagh
HYDFRABAD 500 029

మూడు మంచి పనులు-
వ్యాస సాహితీ సంహిత

అక్టోబర్ మొదటి, రెండవ వారాలలో హైదరాబాదులో మూడు మంచి పనులు జరిగాయి వ్యాస వాల్మీకులని అందరూ అనడమేగాని ప్రజాసామాన్యానికి రామాయణం సన్నిహితమైనంతగా సంస్కృత భారతం కాదు, యువ భారతి వారు తమ 21వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 5, 6, 7 తేదీలలో వ్యాస సాహితీ సంహిత పేర ప్రముఖులతో ప్రసంగాలు ఏర్పాటు చేసి, జంట నగరాల జిజ్ఞాసువులకు గొప్ప సాహిత్యపు విందు పెట్టారు మొదటి రోజున "వ్యాసుని మహా భారతం- మహా కావ్యం" అనే విషయమై డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ప్రసంగించారు వ్యాసము మహా భారత మహా సముద్రం వంటిదని, ఆయన అప్పటి సామాజిక స్పృహతో నే మహాభారతం మొదలైనవి రచించారని, భారతంలోని ప్రతి పర్వమూ, ముఖ్యంగా శంత్యాను శాసనిక పర్వాలు నేటి రాజకీయ నాయకులకు ఉపాదేయాలని డాక్టర్ అవధాని అన్నారు రెండవ నాటి సమావేశంలో గుంటూరు హిందూ కళాశాల సంస్కృత విభాగం అధ్యక్షులు డాక్టర్ ప్రసాదరాయ కలపతి దేవీ భాగవతం పై ప్రసంగించారు విశ్వామిత్రునిద్వారా దివి నుంచి భువికి వచ్చిన గాయత్రీ మంత్రం దేవీ భాగవంతంలో వుందని, దేవీ భాగవతం వ్యాసుని విశిష్ట రచన అని, జాతి పురోగతికి అవసరమైన సర్వ శక్తులను దేవీ భాగవతంలో చూడ వచ్చునని ఆయన అన్నారు మూడవనాటి సమావేశంలో శ్రీ సత్య సాయిబాబా విశ్వ విద్యాలయం భారతీయ సంస్కృతి శాఖాచార్యులు డాక్టర్ రత్నాకరబాల రాజు "బ్రహ్మ సూత్రాలు- వ్యాసుని స్తోత్ర సాహిత్యం" అనే విషయమై ప్రసంగించారు అష్టాదశ పురాణాలను, తక్కిన ఉప పురాణాలను, భారతేతిహాసాన్ని, బ్రహ్మ సూత్రాలన రచించినవాడు ఒక్కడేనని, శ్రీ అరవింద యోగి వంటి మహా రచయితను దర్శించిం తరువాత అవన్నీ వ్యాస కర్తృకమనడంలో తమకు విశ్వాసం కలిగిందని అన్నారు వ్యాసుడు ద్వాపర యుగాంతంలోను, కలియుగ ప్రారంభం తర్వాతను ఉన్నాడని, మన పంచాంగం ప్రకారం కలి శతాబ్దాలు, 5084 గనుక, అదే ప్రామాణికమని అన్నారు బ్రహ్మ సూత్రాలలోని మొదటి మూడు సూత్రాలు అథాతో బ్రహ్మ జిజ్ఞాసా, జన్మద్యస్యయతః, శాస్త్రయోనిత్వాత్, తత్తు సమన్వయాత్ అనే వాటిని ఆయన వివరిస్తూ తక్కిన సూత్రాలన్నీ ఈ చతుస్సూత్రీ వ్యాఖ్యాప్రాయమన్నారు సాధన చతుష్టయంగల వారంతా బ్రహ్మ జిజ్ఞాసకు అర్హులని ఆయన అన్నారు వ్యాస కృతులలో విష్ణు సహస్ర నామ, లలితా సహస్ర నామాద్యనేక మధుర గంభీర స్తోత్రాలున్నవన్నారు ఈ మూడు రోజులలోను శ్రీమతి ముక్తేవి భారతి రచించిన చిలకమర్తి కవితా వైభవం, శ్రీ ఎట్నూరి శివారెడ్డి రచించిన తిక్కన రస భారతి ఆవిష్కరణ జరిగింది

హైదరాబాదు నోట్‌బుక్

హైదరాబాదులో అక్టోబర్ 6వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో జరిగిన యువ భారతి "వ్యాస సాహితీ సంహిత"లో డా. ప్రసాదరాయ కులపతి "దేవీ భాగవతం"పై ప్రసంగిస్తున్న దృశ్యం. మధ్య ఉన్న వారు అధ్యక్షుడు డా. పి. జి. లాలే.



కవి పురపు ట్రస్ట్ :

రెండవ మంచిపని శ్రీ కవిపురపు కామేశ్వరరావు, డాక్టర్ కవిపురపు శ్రీరాం తమ తలిదండ్రులు శ్రీ వేంకటకృష్ణారావు, శ్రీమతి భ్రమరాంబ పేర బీద బ్రాహ్మణ విద్యార్థుల సహాయానికి 25 వేల రూపాయలతో నిధిని ఏర్పాటు చేయడం ఈ నిధి ప్రారంభోత్సవం అక్టోబర్ 9న శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో మాతృశ్రీ సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం వి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది రాష్ట్ర సమాచార, సాంస్కృతి శాఖ కమీషనర్ శ్రీ పి వి ఆర్ కె ప్రసాద్ ప్రారంభోత్సవం జరుపుతూ ఆయా కులాల వారు తమ కులానికి సహాయం చేసుకోడం తప్పు కాదన్నారు డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ఆశీర్వదించారు రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అధ్యక్షులు శ్రీ కె వి వి సుబ్రహ్మణ్యం (ఐ పి ఎస్) ఈ నిధి తొలి విద్యార్థి వేతనాన్ని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి శ్రీ కె నరసరాజుకు అందజేశారు శ్రీ కామేశ్వరరావు, డాక్టర్ శ్రీరాం నిధి ఆశయాలు వివరించి ధన్యవాదాలు తెలిపారు

సంగీత నృత్య కళాశాల :

మూడవ మంచి పని త్యాగ రాజ గాన సంగీత నృత్య కళాశాల ప్రారంభోత్సవం సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ నూకల చిన సత్యనారాయణ విజయ దశమినాడు అక్టోబర్ 4న ప్రారంభోత్సవం జరిపారు సంగీత విద్యా వ్యాప్తికి గురుకుల పద్ధతి అవసరమన్నారు అధ్యక్షత వహించిన శ్రీ జె వి సోమయాజులు ప్రసంగిస్తూ శాస్త్రీయ సంగీతం పట్ల బాల్యం నుంచే అభిరుచి కలిగించాలన్నారు సభా కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్ పర బ్రహ్మమూర్తి, అధ్యక్షులు శ్రీ వి వి శాస్త్రి సంగీత కళాశాల లక్ష్యాలు వివరించారు సభ 40 మంది కళాకారులను సన్మానించింది చివరిని ప్రముఖ నర్తకుడు శ్రీ కళాకృష్ణ నవ జనార్దనం ప్రదర్శించి ప్రేక్షకులను ఆనందింపజేశారు

ఉపశ్రుతి :

వోట్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని పథకాలు ఆరంభించాయో చూచారా?- అనడిగారు నన్నొకరు వోట్ల కోసం ఇలా డబ్బు వెదజల్లితే ఖజానా కుండలు వోడవుతాయేమో చూడండి- అని ఛలోక్తి విసిరారు మిత్రులు శ్రీ ఎన్ సి శేషాచార్యులు

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna, Phones P B X 61247 61248 & 75667

VIMAL WORSTED SUITING 4849





స్విస్ బేంక్ నంబర్
ఎకౌంట్ గురించి
వినే ఉంటారు మీరు.
నమ్మికకు
మరో పేరు అది.
అలాంటిదే విమల్
4849 సూటింగ్

ఉత్కృష్టమైన సజీవ దారాలలో అత్యంత
ఆధునమైన సాంకేతిక పరిజ్ఞానంతో
తయారుచేయబడిన విశిష్టమైన
సూటింగ్ — విమల్ 4849.
మీ విమల్ రిటైలర్ దగ్గర ఈ సూటింగ్‌ను
చూడండి. పలువిధాల పరిశీలించండి.
ఈ సూటింగ్‌లోని విశిష్టత
అర్థమవుతుంది మీకు.

వర్‌స్టెడ్
సూటింగ్స్
ప్రగతి పథంలో మరో ముందడుగు